



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 26 మార్చి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 151

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం శుద్ధ పౌర్ణమి ఉ.11.37, ఉత్తరా ఉ.10.05 వర్జ్యం రా.7.17 నుంచి 9.03 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.20 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.43 వరకు

## రైతుల గోడు పట్టని ప్రభుత్వం



3 లో

- ఆత్మహత్యలను ఆపలేరా
- మాజీ మంత్రి హరీష్ రావు మండిపాటు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు.

## ముస్లింల భద్రతకు నాదీ బాధ్యత



2 లో

- నేనున్నంతకాలం ముస్లింలకు అన్యాయం జరగదు
- రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కేంద్ర సాయం అవసరం
- ఎన్నడూ లేని విధంగా జగన్ హయాంలో ముస్లింలపై దాడులు
- ముస్లింలకు పథకాలు రద్దు చేశాడు..ఆర్థిక సాయం నిలిపేశాడు

# హ్యాట్రిక్‌పై ఎన్డీఏ గురి

- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న కమలనాథులు
- టికెట్ల కేటాయింపులో అనూహ్య నిర్ణయాలు
- విపక్షాల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సంచలనాలు
- సిట్టింగ్ ఎంపీలకు టిక్కెట్ నిరాకరించిన బిజెపి అధిష్టానం

గతంలో కన్నా భిన్నంగా భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి మళ్ళీ రావడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నది. అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది. లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృాఎత్వంలో ఎన్ డీఏ హ్యాట్రిక్ విజయానికి బీజేపీ నేతలు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ కారణంగానే అభ్యర్థుల ఎంపికలో బీజేపీ నేతలు విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో హిందుత్వ ముద్ర వేసుకుని మాటలతోనే కాలం గడపేసిన సిట్టింగ్ ఎంపీలకు బీజేపీ టిక్కెట్ ఇవ్వకపోవడం హాట్ టాపిక్ అయ్యింది.



7 లో

## 'సిద్ధం' యాత్రకు శ్రీకారం

- ఎన్నికలకు సన్నద్ధం చేసేలా సీఎం జగన్ దిశా నిర్దేశం
- క్లీన్ స్వీప్ లక్ష్యంగా అడుగులు
- 27న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రచార భేరి



7 లో

ఎదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు, మరోసారి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుని అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 27న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి ప్రచార భేరి మోగించనున్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించి ఎన్నికల సంగ్రామానికి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.

## పేద విద్యార్థులకు పస్తులేనా?



6 లో

- హాస్టల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- గత పది నెలలుగా చెల్లించని బకాయిలు
- నిర్వాహణ ఎలా సాధ్యమో పాలకులే చెప్పాలి
- ఆర్థిక శాఖామంత్రి భట్టితో బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య చర్చలు
- త్వరలో విడుదల చేస్తామని మంత్రి హామీ

## కూర్చొని మాట్లాడుకుందాం



6 లో

- చర్చలకు జపాన్ ప్రతిపాదన
- జపాన్ - ఉత్తర కొరియాల మధ్య త్వరలో చర్చలు జరిగే అవకాశం
- ప్రకటించిన నియంత కిమ్ జోంగ్ ఉన్ సోదరి యో జోంగ్

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల ఆరో జాబితా విడుదల



6 లో

- ఈ జాబితాలో ఐదుగురు ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్టానం
- తమిళనాడు, రాజస్థాన్‌లకు చెందిన ఎంపీ అభ్యర్థుల పేర్ల ప్రకటన
- ఇప్పటివరకు ఆరు జాబితాలలో కలిపి మొత్తం 190 ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# కర్రు కాల్చి వాత పెట్టాలి

- ఇంటికే రూ.4 వేల పింఛన్
- బడుగు, బలహీనవర్గాలే పార్టీకి బలం
- కుప్పంలో లక్ష మెజార్టీయే మన టార్గెట్
- వైసీపీ అభ్యర్థికి ఈసారి డిపాజిట్లు కూడా రాకూడదు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- కన్యకా పరమేశ్వరి ఆలయంలో చంద్రబాబు ప్రత్యేక పూజలు



2 లో

వైసీపీ ఓటు వేయాలని అడిగిన వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగుదేశం స్థాపించినప్పటి నుంచి కుప్పంలో తిరుగులేని విజయం సాధిస్తున్నామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. బడుగు, బలహీనవర్గాలే పార్టీకి బలమని తెలిపారు. కుప్పంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నికల పర్యటనకు ముందు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చానని చెప్పారు. కుప్పంలో హింస, దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని, పుంగనూరు నుంచి వచ్చిన వ్యక్తి దోచుకున్న డబ్బు మొత్తాన్ని కక్కిస్తానని అన్నారు.

# రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

- తెలంగాణ కాంగ్రెస్ తుది జాబితాపై కసరత్తు
- గెలుపు గుర్రాల కోసం వేట
- ప్రతి సీటు ప్రతిష్ఠాత్మకమే అంటున్న ముఖ్యమంత్రి
- ప్రత్యర్థుల బలాలు, బలహీనతలు బేరీజు వేస్తూ కొనసాగుతున్న కసరత్తు
- ఇప్పటికే 9 స్థానాలకు ఎంపిక పూర్తి
- బుధవారం నాటి భేటీలో మరో ఎనిమిది స్థానాలపై తుది ప్రకటన

ఈనెల 27వ తేదీన తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా ఖరారు కానున్నది. ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోతుగా కసరత్తు చేస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. హైకమాండ్ ఇప్పటికే దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో మెజార్టీ స్థానాలను తెలంగాణ రాష్ట్రంలో గెలుచుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృాఎష్టి సారించారు. పార్టీ నేతలకు, శ్రేణులకు టార్గెట్లు సైతం విధిస్తున్నారు.



3 లో

## అంతా ఇంతే!




కీలుబొమ్మ కాలేక 'ఐపిఎస్' చదవనంటున్నాడండీ

# మంగళగిరిని అభివృద్ధి చేస్తాం

- రాబోయే 20 ఏళ్లకు సరిపడా మౌలిక సదుపాయాలు
- చిన్నతరహా పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పిస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

నేను, ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ డబుల్ ఇంజన్ మాదిరిగా పనిచేసి మంగళగిరి నియోజకవర్గాన్ని వేగవంతంగా అభివృాఎద్ధి చేస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి ఫైన్ వుడ్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత లోకేష్ సోమవారం సమావేశమయ్యారు.



2 లో

## రాష్ట్ర వ్యాప్త పర్యటనకు కేసీఆర్ సన్నద్ధం

- అభ్యర్థుల తరఫున ఇక విస్తృత ప్రచారం
- ఎంపీ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా మాజీ ముఖ్యమంత్రి

భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు సిద్ధమవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే సుడిగాలి పర్యటనలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదిలా ఉండగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే మొత్తం 17 స్థానాలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్ అభ్యర్థి ప్రకటనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది.



6 లో



## జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం సమాజంలో చీలిక

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం గత ఎన్నికల్లో కులాలను రెచ్చగొట్టారు. ఈసారి కులం, మతం, ప్రాంతం పేరుతో సమాజాన్ని నిట్టనిలువునా చీల్చే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి ఫైన్ వుడ్ అపార్ట్ మెంట్ నివాసితులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు నేను అపార్ట్ మెంట్ వాసులతో సమావేశమవుతుంటే పెత్తందార్ల ముద్ర వేస్తున్నారు, అపార్ట్ మెంట్లలో నివసించే వారు పెత్తందారులా అని ప్రశ్నించారు. భారతదేశం మొత్తమ్మీద జగన్ లాంటి దొంగ, 420 మరొకరు లేరు, ఆయన ఎన్నికల కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్ లో కేసుల లిస్టే ఎక్కువగా ఉంది. ఎన్నికల్లో లబ్ధి కోసం సొంత బాబాయిని లేపేసి ఆ నెపాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంగళగిరి ప్రాంతంలో రూ.1800 కోట్లతో ఎయిమ్స్ నిర్మిస్తే కనీసం వాటర్ కనెక్షన్ ఇవ్వలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్. కేంద్ర ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వలేక నిధులు మురగబెట్టిన అసమర్థుడు. దేశంలోనే పేరెన్నికగన్న వ్యాక్సిన్ కంపెనీ భారత్ బయోటెక్ కు కూడా కులరంగు పులిమారు. దీంతో ఆ సంస్థ ఒరిస్సా వెళ్లి రూ.1200 కోట్లు పెట్టుబడి పెట్టింది. జె-ట్యాక్స్ విధానాల కారణంగా అనేక పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయి. జగన్ రూ.12లక్షల కోట్ల అప్పుచేసి బటన్ నొక్కడంతో ఆ భారం ధరల పెంపు, పన్నుల రూపంలో తిరిగి ప్రజలపైనే పడుతోంది. చంద్రబాబు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన వద్ద నుంచే అమరావతి పనులు ప్రారంభిస్తాం. దేశంలోనే మోడల్ సిటీగా అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.

# కర్రు కాల్చి వాత పెట్టాలి


● ఇంటికే రూ.4వేల పింఛన్ ● బడుగు, బలహీనవర్గాలే పార్టీకి బలం ● కుప్పంలో లక్ష మెజార్టీయే మన టార్గెట్ ● వైసీపీ అభ్యర్థికి ఈసారి డిపాజిట్లు కూడా రాకూడదు ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ● కన్యకా పరమేశ్వరి ఆలయంలో చంద్రబాబు ప్రత్యేక పూజలు

కుప్పం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ ఓటు వేయాలని అడిగిన వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగుదేశం స్థాపించినప్పటి నుంచి కుప్పంలో తిరుగులేని విజయం సాధిస్తున్నామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. బడుగు, బలహీనవర్గాలే పార్టీకి బలమని తెలిపారు. కుప్పంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నికల పర్యటనకు ముందు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చానని చెప్పారు. కుప్పంలో హింస, దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని, పుంగనూరు నుంచి వచ్చిన వ్యక్తి దోచుకున్న డబ్బు మొత్తాన్ని కక్కిస్తానని అన్నారు. ఇప్పటిదాకా మీరు నాపై ఏడుసార్లు అభిమానం చూపించారు. కుప్పంలో వైసీపీ అభ్యర్థికి ఈసారి డిపాజిట్లు కూడా రాకూడదు. నియోజకవర్గ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం అడ్డుపడింది. కుప్పానికి హంద్రీనీవా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తెదేపా కూటమి ప్రభుత్వానిది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక పోలీసులతో వారిని నియంత్రిస్తాం. ఎన్నికలు సజావుగా జరగనివ్వాలని రౌడీలను హెచ్చరిస్తున్నా. టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా, జైలు నుంచి బయటికి రాగానే పార్టీ జెండా మోయడం ఆపలేదు. వైసీపీ నాయకులు యథేచ్ఛగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు. కేజీయఫ్ తరహాలో శాంతిపురంలో గ్రానైట్ తవ్వేశారు. ఈసారి కుప్పంలో టీడీపీకి లక్ష మెజార్టీ లక్ష్యం. పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నా నని చంద్రబాబు నాయుడు పిలువునిచ్చారు. వచ్చే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు నాదే. వై నాట్ 175 అని జగన్ అంటున్నారు. వై నాట్ పులివెందుల అని నేను పిలువునిస్తున్నా. రాష్ట్ర విభజన తర్వాత ఒంటిమిట్టను నేనే అభివృద్ధి చేశా. ఆ తర్వాత దాని చుట్టుపక్కల భూముల రేట్లు పెరిగాయి. రికార్డులు మార్చేసి పేదవాళ్ల భూములు లాక్కుంటున్నారు. వైసీపీ నేతల వేధింపుల వల్లే సుబ్బారావు కుటుంబం చనిపోయింది. ఆయన కుమార్తెకు భరోసా ఇచ్చా. భూమి అప్పగిస్తామని చెప్పా. భూముల కోసం ఎన్ఆర్ఐను వేధించారు. మన భూమి, స్థలాలను కాపాడుకునేందుకు ఇన్ని బాధలు పడాలా? నంద్యాలలో అబ్దుల్ సలాం ఎంతో మనోవేదనతో చనిపోయాడు. అరాచకాలకు అడ్డుకట్టవేయాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు అన్నారు.

మా మూడు పార్టీల అజెండా ఒక్కటే : రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే టీడీపీ, బీజేపీ , జనసేన పార్టీల అజెండా అని చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సాయం అవసరం. ఈసారి 160 అసెంబ్లీ, 24 లోక్‌సభ స్థానాలు గెలవాలి. మేం అధికారంలోకి వచ్చాక రూ.4వేల పింఛను ఇంటివద్దకే తెచ్చి ఇస్తాం. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను కాపాడింది మన పార్టీయే. వక్ఫ్ బోర్డు ఆస్తులు రక్షించాం. ప్రతి నియోజకవర్గానికి ప్రణాళిక తయారు చేసి అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు అన్నారు.

కుప్పంలో లక్ష మెజార్టీయే మన టార్గెట్: దేశం గర్వించేలా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తానని చెప్పారు. కుప్పం పర్యటనలో భాగంగా మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. డబ్బుకు కక్కుర్తి పడి విదేశాల నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితికి వచ్చారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందా?అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో అక్రమార్కులు రావడానికే భయపడ్డారని చెప్పారు. చీకటి వ్యాపారాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. దేశంలో ఆడబిడ్డల గురించి మాట్లాడిన తొలి పార్టీ టీడీపీ. వారికి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. తల్లిదండ్రులు ఆస్తి ఇవ్వకపోతే పోరాడి కోర్టుకు వెళ్లి తెచ్చుకునే హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల్లో చైతన్యం తీసుకొచ్చాం. 2 కోట్ల మంది ఆడబిడ్డలకు హామీ ఇస్తున్నా. మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తా. జగన్ మాదిరిగా రూ.10 ఇచ్చి రూ.100 లాగడం కాదు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచుతాం. అవసరమైతే ఆడబిడ్డల కోసం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామని చెప్పారు. కుప్పంలో లక్ష మెజార్టీ సాధించేందుకు టీడీపీ కార్యకర్తలు కృషి చేయాలని, అదే అందరి లక్ష్యం కావాలని చంద్రబాబు నాయుడు పిలువునిచ్చారు. 75 శాతం ఓట్లు పడేలా పనిచేయాలని చెప్పారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో చంద్రబాబు పూజలు : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సోమవారం కుప్పంలో పర్యటించారు ఇందులో భాగంగా ఆయన కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు చేశారు. అంతకుముందు అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. టీడీపీ అధినేత కుప్పం పర్యటనలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆయన బస చేసే వాహనాన్ని శ్రేణులు చుట్టుముట్టాయి. పరిసరాల్లో అంతగా పోలీసులు కనిపించకపోవడంతో చంద్రబాబు వాహనం నుంచి దిగి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం వద్దకు వెళ్లేందుకు ఇబ్బంది పడ్డారు. అతి సాధారణ భద్రత కల్పించడంపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.







## ఆ బస్సును సీబీఐకి ఎందుకు అప్పగించలేదు?



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : కాకినాడ జిల్లాలో సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్సు కంపెనీకి చెందిన బస్సును పోలీసులు సీబీఐకి ఎందుకు అప్పగించలేదని టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రశ్నించారు. బస్సును పోలీసులు తనిఖీ చేసి ఆ కంపెనీ వాళ్లకే ఎందుకు అప్పజెప్పారని నిలదీశారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టాభి మాట్లాడారు. అనుమానాస్పదంగా సంధ్య ఆక్వా బస్సు : సీబీఐ అధికారులు తనిఖీలు చేస్తున్నారని సంధ్య ఆక్వా కంపెనీ ప్రతినిధులకు ముందే తెలుసు. అందుకే హార్డ్‌డిస్క్‌లు, రికార్డులన్నీ బస్సులో ఉంచారు. పోలీసులు వాటిని సీబీఐకి అప్పగించాల్సింది పోయి కంపెనీవాళ్లకే ఇస్తారా? ఇలా ఎందుకు చేశారో తెలియాలి. సీబీఐకి ఆధారాలు లభించకుండా చేయడంలో ఆంతర్యమేంటి?పైనుంచి వస్తున్న ఆదేశాల ప్రకారమే అంతా జరుగుతోంది. దర్యాప్తు సంస్థకు అడ్డుతగలాలని పోలీసులకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఆదేశాలు వచ్చాయా? బస్సులో దొరికిన డాక్యుమెంట్లను తిరిగి కంపెనీకి ఎందుకు ఇచ్చినట్లు? బస్సు, అందులోని వస్తువులను పోలీసులు సీబీఐకి అప్పగించలేదంటే ఏమనాలి? పెద్ద వ్యవహారం బయటపడ్డాకా ఇంత ఉదాసీనతా? అని ఆయన నిలదీశారు.

## బీసీలకు అన్యాయం జరిగితే పోలీసులు పట్టించుకోరా?



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల కోడ్ వచ్చినా పోలీస్ వ్యవస్థ భయం లేకుండా ఇంకా ఎందుకు అధికార పార్టీకి కొమ్ముకాస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రశ్నించారు. డీజీపీని విధుల నుంచి తప్పించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాస్తున్నామన్నారు. ఒంటిమిట్ట సుబ్బారావు కుటుంబానికి జరిగిన అన్యాయం వెనుక పాత్రధారుల పై 24గంటల్లో పోలీసు చర్యలు తీసుకోవాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం జరిగితే పోలీసులు పట్టించుకోరా ? అని నిలదీశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌అంటే ప్రభుత్వానికి భయం కాబట్టే అడుగడుగునా తనిఖీ చేస్తున్నారని బుద్దా వెంకన్న తెలిపారు. మంగళగిరిలో లోకేష్‌ని ఓడించటానికి రూ.500 కోట్లు దాచారని ఆరోపించారు. పోలీసు ఎస్కార్ట్ తో నల్ల డబ్బును సాక్షి వాహనాల్లో రాష్ట్ర మంతటా పంపిణీ చేస్తున్నారని బుద్దా వెంకన్న తెలిపారు. ఓటుకు రూ.30 వేలైనా మంగళగిరిలో పంచేందుకు సిద్ధమయ్యారన్నారు. ప్రజల నుంచి జగన్ కాజేసిన డబ్బుని ఇప్పుడు పంచుతున్నాడన్నారు. ప్రజలు జగన్ ఇచ్చే డబ్బు తీసుకుని ఓటు మాత్రం సైకిల్‌కి వేయాలని పిలువునిచ్చారు.

## టీడీపీ ప్రభుత్వంలో ఎన్నికల కోడ్‌ను ఎప్పుడు ఉల్లంఘించలేదు



వెలగపూడి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల తరుణంలో రాష్ట్రంలో అప్రజాస్వామ్యక విధానాలను పోలీసులు, వైసీపీ అధికారులు వ్యవహరిస్తున్నారని శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎంఎ షరీఫ్ ఆరోపించారు. గత 40 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వంలో ఎన్నికల కోడ్‌ను ఎప్పుడు ఉల్లంఘించలేదని, వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎన్నికల కోడ్ అనేది ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే వర్తిస్తుందన్నట్లు ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారని, ప్రతిపక్ష నాయకుల్ని ఇబ్బందులకు గురిచేయాలనే అక్కసుతోనే ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని వాపోయారు. నారా లోకేష్ కాన్వయ్‌ని టార్గెట్ చేసి రెండురోజుల్లో నాలుగు సార్లు తనిఖీ చేయడం దుర్మార్గం అన్నారు. లోకేష్‌ను పత్రికల్లో అప్రతిష్టపాలు చేయాలనే ఇలా ప్రవర్తిస్తున్నారని, ప్రతిపక్ష నాయకులనే టార్గెట్ చేసి కార్లను తనిఖీలు చేయడం వైసీపీ అరాచకపాలనకు నిదర్శనం అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్ రెడ్డి ఆదేశానుసారంగా పోలీసులు విధులను నిర్వర్తిస్తున్నారని, గత ఐదేళ్లుగా పోలీసులు పక్షపాతంతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

## ఎన్నికల కోడ్ వైసీపీ నాయకులకు వర్తించదా?



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కాన్వయ్ ని మూడురోజుల్లో పోలీసులు కుట్ర పూరితంగానే నాలుగు సార్లు తనిఖీ చేశారని మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ ఆరోపించారు. కేవలం టీడీపీ నాయకులు కార్లను మాత్రమే తనిఖీ చేయడం దుర్మార్గం అన్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడు అయోధ్యరామిరెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కారును ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు ముఖ్యమంత్రికి, వైసీపీ లీడర్లకు వర్తించదా? జగన్ రెడ్డి ఆదేశం మేరకే లోకేష్ కాన్వయ్, టీడీపీ నాయకులు కాన్వాయ్‌లు తనిఖీలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా మంగళగిరిలో వైసీపీ ఫ్లెక్సీలు తీయకపోవడం దుర్మార్గం అన్నారు. కేవలం ప్రతిపక్ష నాయకుల ఫ్లెక్సీలు, కాన్వయ్‌లను టార్గెట్ చేసి భద్రతా వైఫల్యాలను ప్రమాదంలో పెడుతున్నారన్నారు.

# డబుల్ ఇంజన్‌లా మంగళగిరిని అభివృద్ధి చేస్తాం

● రాబోయే 20ఏళ్లకు సరిపడా మౌలిక సదుపాయాలు ● చిన్నతరహా పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పిస్తాం ● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

మంగళగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : నేను, ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ డబుల్ ఇంజన్ మాదిరిగా పనిచేసి మంగళగిరి నియోజకవర్గాన్ని వేగవంతంగా అభివృద్ధి చేస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి ఫైన్ వుడ్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత లోకేష్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాబోయే 20 ఏళ్లలో మంగళగిరి ప్రజలకు అవసరమైన రోడ్లు, తాగునీరు, అండర్ గ్రౌండ్, డ్రైనేజి, రైతుబజార్లు, శ్మశానవాటికలు తదితర మౌలిక సదుపాయల కల్పనకు అవసరమైన మాస్టర్ ప్లాన్ తమవద్ద ఉంది, గెలిపిస్తే అభివృద్ధి దిశగా మంగళగిరిని పరుగులు తీయిస్తామని చెప్పారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో రెండు కుటుంబాలు 25 ఏళ్ల పాటు పాలన సాగించారు. మురుగుడు హనుమంతరావు, కాండ్రు కమల, ఆళ్ల రామకృష్ణారెడ్డి హయాంలో ఏమైనా అభివృద్ధి జరిగిందా? టీడీపీ పాలనలో కేసులు వేసి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిని ఆళ్ల రామకృష్ణారెడ్డి అడ్డుకున్నారు. ఎమ్మెల్యేగా కనీసం ఒక్క డ్రెయిన్ అయినా కట్టారా? తాడేపల్లి వాసులకు తాగునీటి కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభిస్తే జగన్ వచ్చిన తర్వాత నిలిపివేశారు. ఎయిమ్స్ కనీసం నీటి సౌకర్యం కూడా కల్పించలేని దుస్థితిలో ఉన్నారు.

ప్రభుత్వానికి సమాంతరంగా సంక్షేమం పథకాలు : 2019 ఎన్నికల్లో 5,350 ఓట్ల తేడాతో నేను ఓడిపోయాను. అయినప్పటికీ కసితో పనిచేస్తున్నా. మంగళగిరి నియోజకవర్గంలో 29 సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వానికి సమాంతరంగా మంగళగిరిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నా. వాటర్ ట్యాంకర్లు, ఆరోగ్య సంజీవని, పెళ్లి కానుక, చనిపోతే మట్టి ఖర్చులకు రూ.10వేల సాయం, వీవర్స్ శాల, తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు వంటివి చేపట్టాం. ప్రతిపక్షంలో ఉండగానే ఇన్ని కార్యక్రమాలు చేపట్టాం. రేపు అధికారంలోకి వస్తే ఎన్ని కార్యక్రమాలు చేపడతామో ప్రజలు ఆలోచించాలి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి తాగు సురక్షితమైన తాగునీరు అందిస్తాం. మంగళగిరిని బ్లాక్ డెవలప్ మెంట్ విధానంలో అభివృద్ధి చేస్తాం. రోడ్లు, డ్రైయిన్లు, పార్క్ లు, ఆసుపత్రి సదుపాయాలు కల్పిస్తాం. గత ఎన్నికల్లో ఓటమితో అనేక అవమానాలు ఎదుర్కొన్నా. శాసనసభ సాక్షిగా నా తండ్రి, తల్లిని అవమానించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని 53,500 ఓట్ల భారీ మెజార్టీతో నన్ను గెలిపించండి. ఎన్ని అవాంతరాలు సృష్టించినా ఓర్పుతో ఉండి ఓటుహక్కు వినియోగించుకోండి. ప్రతిఒక్కరూ రోజూ పదిమందికి ఫోన్ చేసి చైతన్యవంతులను చేయండి.

జగన్ ముందు సద్దాం హుస్సేన్ దిగదుడుపే : టిడిపి ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదు. అమరావతి అభివృద్ధి నిలిచిపోయింది. విట్, ఎస్ఆర్, అమృత వంటి యూనివర్సిటీలను చంద్రబాబు తీసుకువస్తే జగన్ రెడ్డి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేదు. అమరావతి కన్వెన్షన్, బీఆర్ఎస్ మెడికల్ అండ్ హెల్త్ సెంటర్, ఇండో-యూకే హెల్త్ కేర్ సెంటర్, హెచ్ సీఎల్(జీవో 424) వంటి సంస్థలు అమరావతి రాకుండా రద్దు చేశారు. హైదరాబాద్ ఐ ఇన్ స్టిట్యూట్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి రాకుండా అడ్డుకున్నారు. వీటిల్లో సగం వచ్చినా ఈ ప్రాంతం అభివృద్ధి చెందేది. చంద్రబాబుకు పేరువస్తుందనే దుగ్ధతో ఇవన్నీ చేశారు. ఇన్ని దుర్మార్గాలు చేసిన వ్యక్తిని ఇప్పటివరకు నేను చూడలేదు. జగన్ కంటే సద్దాం హుస్సేన్ చాలా బెటర్. విధ్వంస పాలనను ఎవరూ ఆమోదించరు. కులాల కురుక్షేత్రం నుంచి ప్రజలు బయటకు రావాలి. జరగబోయే ఎన్నికలు అధికార మార్పిడి వర్గాల కోసం కాదు. తరాల భవిష్యత్ కోసం. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని నన్ను,లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

యువనేత ఎదుట తాడేపల్లి వాసుల విన్నపాలు : తాడేపల్లి ఫైన్ వుడ్ అపార్ట్ మెంట్ వాసులు తమ సమస్యలను లోకేష్ కు తెలియజేస్తూ కనదుర్గ వారధిపై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయింది. కాజ్ వే నిర్మించి సమస్య పరిష్కరించాలి. కృష్ణానది పక్కనే ఉన్నా తాగునీటికి ఇబ్బంది పడాల్సి ఉంది. ఎగువభాగాన చెక్ డ్యామ్ లు నిర్మించి సమస్య పరిష్కరించాలి. హైదరాబాద్ కంటే తాడేపల్లిలో పన్నులు అధికంగా ఉన్నాయి. పన్నులభారం తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి. డ్రైనేజీ వ్యవస్థ సౌకర్యంతో పాటు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. విజయవాడకు కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిని ఐటీ హబ్ గా మార్చాలని కోరారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ రాబోయే అయిదేళ్లలో అన్ని సమస్యలు ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తా. మంగళగిరిలో సుమారు 30వేలమంది స్వర్ణకారులు ఉన్నారు. గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. చేనేతలకు అధునాతన మగ్గాలను ఏర్పాటుచేసి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. చంద్రబాబుతో దెబ్బలాడి మంగళగిరి అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని యువనేత లోకేష్ పేర్కొన్నారు.






## అధికారులు వైసీపీకి కొమ్ము కాస్తున్నారు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా కొందరు అధికారులకు వైసీపీ వాసన పోవడం లేదని టీడీపీ నేత నిమ్మకాయల చినరాజప్ప విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం పక్కాగా పని చేస్తున్నప్పటికీ... క్షేత్ర స్థాయిలో పని చేసే కొందరు ప్రభుత్వ ఉద్యోగులు వైసీపీకి కొమ్ము కాస్తున్నారని చెప్పారు. ఇటీవల కొందరు అధికారులపై ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలే దీనికి నిదర్శనమని తెలిపారు.విశాఖను వైసీపీ నేతలు డ్రగ్స్, గంజాయి హబ్ గా మార్చేశారని చినరాజప్ప దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత డ్రగ్స్ మాఫియా గుట్టు బయటపడిందని అన్నారు. డ్రగ్స్ వ్యవహారాన్ని కూడా తమపైకి నెట్టేసే ప్రయత్నాలను వైసీపీ నేతలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. పెద్దాపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## చంద్రబాబు ఎవరినైనా గుంజుకోవాలంటే డబ్బు వెదజల్లుతాడు

● చంద్రబాబు మానిప్యులేషన్ల గురించి అందరికీ తెలుసన్న విజయసాయి ● సీటు కావాలంటే వంద కోట్లు చెల్లించాలని ఆరోపణ ● స్థాయిని బట్టి ధర నిర్ణయిస్తాడని వ్యాఖ్యలు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఈసారి ఎన్నికల్లో నెల్లూరు లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఆయనకు ఇదే ప్రథమం. ఆయన నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తే. నెల్లూరు ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తుండడంతో, తన పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల స్థితిగతులపై దృష్టి సారించారు. ఇటీవల కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో ఆయనను ఉద్దేశించి విజయసాయిరెడ్డి ఓ ట్వీట్ చేశారు. చంద్రబాబు మానిప్యులేషన్స్ గురించి తెలియనిది ఎవరికి? సీటు కావాలంటే వంద కోట్లు చెల్లించాలి. ఎవరినైనా గుంజుకోవాలంటే డబ్బు వెదజల్లుతాడు. అది ఏడు కోట్లా, ఇరవై కోట్లా అనేది స్థాయిని బట్టి ధర నిర్ణయిస్తాడు. బుకాయింపులు వద్దు. చంద్రబాబు హాట్ డీల్స్ ఎలా ఉంటాయో పసివాడిని అడిగినా చెబుతారు పొంటేరూ అంటూ తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, విజయసాయి మీడియాతో మాట్లాడుతూ, నెల్లూరు లోక్ సభ స్థానంలో టీడీపీకి అభ్యర్థి దొరక్క తమ పార్టీ నుంచి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. నెల్లూరు బరి నుంచి టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు.

# సజ్జలను తొలగించండి

## ఈసీకి అచ్చెన్నాయుడు ఫిర్యాదు


● సజ్జల కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ సీఈవోకు లేఖ రాసిన అచ్చెన్నాయుడు ● ప్రెస్ మీట్లు పెట్టి విపక్షాలపై ఆరోపణలు చేస్తున్నారని వెల్లడి ● ప్రభుత్వ సలహాదారు పదవిలో ఉంటూ వైసీపీ కార్యకర్తలా మాట్లాడుతున్నారని ఆగ్రహం



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పదవిలో ఉంటూ రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్ళుగా ప్రభుత్వ సలహాదారుడిలా కాకుండా వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ప్రెస్‌మీట్‌లు పెట్టి విపక్షాలపై ఆరోణలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే వెంటనే ఆయన్ని ఆ పదవి నుంచి తొలగించాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

ఏపీలో మరో హత్యకు తెగబడిన వైసీపీ మూకలు : ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైసీపీ రోజు రోజుకూ రెచ్చి పోతోంది. అడ్డు అదుపు లేకుండా అడ్డు వచ్చిన వారిని హత్యలు చేయడానికి కూడా వెనుకాడటం లేదు. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని పలు కుట్రలకు తెరదీసింది. ఇందులో భాగంగానే హిందూపురం జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో గల కూటాలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అమర్నాథ్ రెడ్డిని వేట కొడవళ్లతో వైసీపీ మూకలు నరికి చంపాయి. ఈ హత్యను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు ఖండించారు. వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోతున్నారన్న అక్కసుతో వైసీపీ రాక్షస మూకలు నరరూప రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఏపీలో శాంతి భద్రతలు క్షీణించాయని మండిపడ్డారు. కూటాలపల్లిలో టీడీపీ కార్యకర్త అమర్నాథ్ రెడ్డిని వేట కొడవళ్లతో నరికి చంపటం దుర్మార్గమని అన్నారు. టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు అమర్నాథ్ రెడ్డి ప్రాణాలు తీయడం దారుణమని చెప్పారు. జగన్ సొంత బాబాయి(వివేకా)ని గొడ్డలితో కిరాతకంగా నరికి చంపారని, వారిని ఆదర్శంగా తీసుకునే వైసీపీ మూకలు ఈ హత్యలకు తెగబడుతున్నాయని ధ్వజమెత్తారు.

## వైసీపీలో చేరిన 2 వేల టీడీపీ కుటుంబాలు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కడప జిల్లా వేంపల్లిలో టీడీపీ నుంచి వైసీపీలోకి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు చేరారు. వైసీపీ నేత సతీశ్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 2 వేల కుటుంబాలు చేరాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి పాల్గొన్నారు. వీరందరికీ అవినాశ్ రెడ్డి పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ... ఈరోజు నుంచి ప్రతిరోజు వైసీపీలోకి భారీగా చేరికలు ఉంటాయని చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి చేరికలు ఉంటాయని తెలిపారు. పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ కుటుంబం స్వాగతం పలుకుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని అవినాశ్ రెడ్డి పిలువునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్తకు తాము అండగా ఉంటామని చెప్పారు. ఈ నెల 27న ఇడుపులపాయలో ప్రారంభమయ్యే 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

# మహిళలపై దాడి హేయమైన చర్య ఈటల రాజేందర్



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: చెంగిచెర్లలో హోళీ జరుపుకుంటున్న మహిళలపై ఒక వర్గం దాడి విషయంలో ప్రభుత్వ పెద్దల అదేశాలతో పోలీసులు వివక్ష చూపిస్తున్నారని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఈటల రాజేందర్ విమర్శించారు. హోళీ సంబరాల్లో భాగంగా ఉప్పల్ దగ్గర్లోని చెంగిచెర్లలో హోళీ జరుపుకుంటున్న మహిళల పైన కొంతమంది గుండాలు దాడి చేసి కొట్టారు. వారిని కిషన్ రెడ్డి, ఈటెల రాజేందర్ లు పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెంగిచర్ల మహిళలపై ఒకవర్గం యువకులు చేసిన దాడిని తీవ్రంగా ఖడిస్తున్నాం. దాడి చేసిన వారిపై పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ చేద్దామని వెలితే పోలీసులు పట్టించుకోకుండా వివక్షగా వ్యవహరించారు. అంతేకాక సంఘటన జరిగి 24 గంటలు అవుతున్న ఎంక్వయిరీ చేస్తున్నామని చెప్తున్నారు.

వాళ్లు కొడుతున్న వీడియోలు ఉన్నప్పటికీ సెల్ ఫోన్లలో తిరిగుతున్నా అదే ఎవిడెన్స్ గా తీసుకొని అరెస్ట్ చేయవలసిన పోలీసులు ఇక్కడున్న ప్రభుత్వం, పెద్దల ఆదేశాల మేరకు ఈ ప్రజల మీద దాడులు జరుగుతున్న కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, హిందూ ధర్మాన్ని కాపాడిన అనేక సంస్థలు లేకపోయి ఉంటే ఇంకొంత మంది మీద దాడి జరిగే ఆస్కారం ఉంది. స్లాటర్ హౌస్ల మీద, ఇల్లీగల్ దంతాల మీద తప్పకుండా ఉక్కు పాదం మోపే ప్రయత్నం చేస్తాం... ఎట్టి పరిస్థితుల్లో రాబోయే కాలంలో ఈ గూండాయిజం కానీ, మాఫియా కానీ, ఇక్కడ చెల్లుబాట అయ్యే ప్రసక్తి లేదు. ఈ ప్రాంత ప్రజానీకానికి సంపూర్ణంగా భారతీయ జనతా పార్టీగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# రేపు ఢిల్లీకి రేవంత్ రెడ్డి

- తెలంగాణ కాంగ్రెస్ తుది జాబితాపై కసరత్తు
- గెలుపు గుర్రాల కోసం వేట
- ప్రతి సీటు ప్రతిష్ఠాత్మకమే అంటున్న ముఖ్యమంత్రి
- ప్రత్యర్థుల బలాలు, బలహీనతలు బేరీజు వేస్తూ కొనసాగుతున్న కసరత్తు
- ఇప్పటికే 9 స్థానాలకు ఎంపిక పూర్తి
- బుధవారం నాటి భేటీలో మరో ఎనిమిది స్థానాలపై తుది ప్రకటన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఈనెల 27వ తేదీన తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా ఖరారు కానున్నది. ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోతుగా కసరత్తు చేస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. హైకమాండ్ ఇప్పటికే దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో మెజార్టీ స్థానాలను తెలంగాణ రాష్ట్రంలో గెలుచుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. పార్టీ నేతలకు, శ్రేణులకు టార్గెట్లు సైతం విధిస్తున్నారు .అధికార పార్టీ కావడంతో ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాలకు సానుకూల ఫలితాలు లభిస్తున్నట్టే కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో 9 స్థానాలకు ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేశారు .తొమ్మిది మంది కూడా ఖచ్చితంగా గెలుస్తారు అనే ధీమాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టికెట్లను ప్రకటించిన సందర్భంలోనే పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రెండు జాబితాలు పూర్తయిన నేపథ్యంలో తుది జాబితా కసరత్తు ఈనెల 27వ తేదీన జరగనున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే రోజు ఢిల్లీలో జరగనున్న కేంద్ర స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. తాను ప్రతిపాదించిన ఎనిమిది స్థానాల అభ్యర్థుల జాబితా కూడా మరోసారి రేవంత్ రెడ్డి ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ,సీతక్క ,జూపల్లి కృష్ణారావు లతో కూడా చర్చించారు .గెలుపు సాధించే క్రమంలో అందరి అభిప్రాయాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలువ ఇవ్వడం విశేషం. అభ్యర్థుల ఎంపికలో పూర్తి స్వేచ్ఛను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధిష్టాన వర్గం ఇప్పటికే ఇచ్చింది. అయినప్పటికీ అందరినీ కలుపుకోవాలని దిశగా రేవంత్ రెడ్డి సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఆ దిశగానే సత్తా చాటాలని కూడా నిర్ణయానికి వచ్చారు. మహబూబాబాద్ లో గెలుపు గుర్రం గా భావించి మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ కు టికెట్ ను కేటాయించడం జరిగింది. అయితే పెద్దపల్లి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిని ప్రదర్శించారు. అక్కడ గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణకు టికెట్ కేటాయించడంలో చాణక్యరీతిని ప్రదర్శించారు. ఆర్థిక ,అంగ బలం ఉన్న గడ్డం వంశీకృష్ణ అయితేనే అక్కడ సరైన అభ్యర్థి అని ఆయన భావించారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ లో సీనియర్ పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవికి కేటాయించడం జరిగింది. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడు డాక్టర్ వంశీ చందు రెడ్డికి టికెట్ ఖరారు అయింది. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నుంచి వచ్చిన రంజిత్ రెడ్డికి చేవెళ్ల టికెట్ కేటాయించారు. సునీత మహేందర్ రెడ్డి కి మల్కాజిగిరి సీటును ,ఎమ్మెల్యే దానం నాగేందర్ కు సికింద్రాబాద్ స్థానాన్ని కేటాయించడం జరిగింది. అదేవిధంగా సీనియర్ నేత సురేష్ షేట్కర్ కు జహీరాబాద్ టికెట్ ను కేటాయించారు. ఈ పరిణామాల నేపథ్యంలో మరో ఎనిమిది సీట్లకు సంబంధించి తీవ్ర స్థాయిలోనే కసరత్తు కొనసాగుతున్నది. గట్టి అభ్యర్థులు లభించిన పక్షంలో ఇతర పార్టీల నుంచి అయినా ఆకర్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు ప్రారంభించారు .మరో రెండు రోజుల్లో దీనికి సంబంధించి పూర్తి స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితులు ఇలా ఉండగానే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయబోయే ఎంపీ అభ్యర్థుల మరో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదుగురు ఎంపీ అభ్యర్థులతో సోమవారం ఆరో జాబితాను రిలీజ్ చేసింది. ఆరవ లిస్టో రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఆరో జాబితాలో తెలంగాణకు సంబంధించి అభ్యర్థుల ప్రకటన జరగలేదు.ఇప్పటి వరకు మొత్తం ఆరు జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్.. 190 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇక, తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు గానూ 9 సెగ్మెంట్లకు అభ్యర్థులను ఖరారు చేసింది. మరో 8 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ నెల 27వ తేదీన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ భేటీలో తెలంగాణకు సంబంధించి పెండింగ్లో ఉన్న 8 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగీత వర్గాలు పేర్కొంటున్నాయి.



# సీఎం హోలీ సంబురాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :పరిపాలనలో ఎప్పుడూ బిజీగా ఉండే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోలీ పండుగ వేడుకలను మాత్రం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పార్టీ నేతలు, ప్రభుత్వ అధికారులతో కాకుండా తన మనవడితో హోలీ పండుగను జరుపుకున్నారు. హోలీ పండగ సందర్భంగా రేవంత్ రెడ్డి తన మనవడు రేయాన్స్ రెడ్డితో పాటు సతీమణి గీతారెడ్డితో కలిసి రంగులు జల్లుకున్నారు. మనవడిని ఒడిలో కూర్చొబెట్టుకొని రంగులు చల్లుతూ, పసివాడి ముఖంలో నవ్వులు చూసి మురిసిపోయారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దేశ వ్యాప్తంగా హోలీ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. హైదరాబాద్ లో కూడా ప్రతీ చోట హోలీ వేడుకల్లో యువత, పిల్లలు, పెద్దలు ఎంతో హ్యాపీగా జరుపుకున్నారు. రంగులు వూసుకొని రోడ్లపై హ్యాపీ హోలీ అంటూ విషెస్ చెప్పుకున్నారు. అందరితో పాటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు సైతం తమ మనవడితో హోలీ జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఏకైక కుమార్తె నైమిషా రెడ్డి. ఆమె కుమారుడే రేయన్స్ రెడ్డి. రేవంత్ రెడ్డి మనవడికి అతని తల్లిదండ్రులు పెట్టిన పేరు రేయాన్స్ అని పెట్టారు. తాత పేరు (రేవంత్ రెడ్డి)లోని మొదటి అక్షరం వచ్చే విధంగా రేయన్స్ అని పెట్టారు. అయితే బాబు తల్లిదండ్రులు రేయన్స్ అని పేరు పెట్టుకుంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన మనవడ్ని రుదద్రేవ్ అని ముద్దుగా పిలుచుకుంటారు.

ఈవిషయాన్ని గతంలో కూడా ఒకసారి ఆయనే స్వయంగా చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి తొలిసారిగా కొడంగల్ లో ప్రచారం చేపట్టిన సమయంలో కూడా మనవడ్ని ఎత్తుకొని తన కాన్వాయ్ పై ప్రజల మధ్యకు వెళ్లారు. బాబు పుట్టిన సమయంలో కూడా ఉయ్యాలలో ఉన్న ఫోటోని చూపిస్తూ తనకు మనవడు పుట్టాడని అభిమానులతో తన సంతోషాన్ని షేర్ చేసుకున్నారు సీఎం.రేవంత్ రెడ్డి కూతురు నైమీషారెడ్డికి ఏప్రిల్ 9న జన్మించాడు రేయన్స్. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి అప్పట్లోనే తన అధికారిక ట్విట్టర్ అకౌంట్లో పంచుకున్నారు. ఈ సందర్భంగా మనవడితో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి మనవడు రేయన్స్ ముఖ కవళికలు, నవ్వుతుంటే పోలికలు కూడా అచ్చు తాత రేవంత్ రెడ్డి స్టైల్లోనే ఉండటంతో ఆయన అభిమానులు, ఫాలోవర్స్ తెగ సంబరపడిపోతున్నారు. మనవడితో హోలీ అడుతున్న ముఖ్యమంత్రి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ శుభాకాంక్షలు చెబుతున్నారు. సత్యనారాయణరెడ్డితో 2015లో నైమీషా పెళ్లి జరిగింది. ఏకైక కూతురు కావడంతో నైమీషా పెళ్లిని రేవంత్ రెడ్డి గ్రాండ్గా నిర్వహించారు. తన మనవడితో హోలీ జరుపుకున్న ఫోటోలను సీఎం స్వయంగా తన ట్విట్టర్ అకౌంట్ లో షేర్ చేశారు.

# అగ్ని ప్రమాదాలపై ఆరా

### ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అడవుల్లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలపై అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి మొదలైనప్పటి నుంచి వరుసగా జరుగుతున్న ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖను ఆదేశించారు. ఈ మధ్యకాలంలో అమ్రాబాద్, కవ్వాల్, తాడ్వాయి, ఇల్లందు తదితర ప్రాంతాల్లో అటవీ ప్రమాదాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందని మంత్రి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అటవీ ప్రమాదాల వల్ల వన్య ప్రాణులతో పాటు విలువైన అటవీ సంపదకు ఎక్కువగా నష్టం జరిగే అవకాశం ఉన్నందున అటవీశాఖ తో పాటు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. **అగ్ని ప్రమాదాల వల్ల:** పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని పేర్కొన్నారు. అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని మంత్రి పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల గుండా ప్రయాణం చేసేవారు కూడా అప్రమత్తంగా ఉండాలని వేసవిలో అడవుల్లో వంట చేయడం, సిగరెట్, బీడీ పీక లాంటివి పడేయడం చేయవద్దని మంత్రి కోరారు. మానవ నిర్లక్ష్యం వల్లే అటవీ అగ్ని ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నందువల్ల తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అదే సమయంలో అటవీ శాఖ వద్ద ఉన్న అటవీ అగ్ని ప్రమాద నివారణ యంత్రాలపై మంత్రి అధికారులతో ఆరా తీశారు. ప్రస్తుతం అటవీ అగ్ని ప్రమాదాల నివారణ కోసం ఉన్నటువంటి ఎక్విప్మెంట్ ఎలా ఉంది, వీలైనంతగా ప్రమాదాలను అరికట్టడానికి మరింతగా ఏం చేయాలన్న ప్రతిపాదనలపై మంత్రి ఫోన్ ద్వారా అధికారులతో చర్చించారు.

**పిసిసిఎఫ్ ఆర్.ఎం.:** డోబ్రియాల్తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి అగ్ని ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాదాల రిపోర్టు అందగానే క్విక్ రెస్పాన్స్ టీమ్ లను అప్రమత్తం చేసి, వీలైనంత త్వరగా ప్రమాద ప్రాంతాలకు చేరి అగ్గిని నివారించే చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం స్థానికుల సహకారం కూడా కోరాలని మంత్రి సూచించారు.

# రైతుల గోడు పట్టని ప్రభుత్వం

- ఆత్మహత్యలను ఆపలేరా
- మాజీ మంత్రి హరీష్ రావు మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు. సోమవారం నాడు తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను దేవరుప్పల మండలం లక్ష్మి భాయి తండాకు వెళ్లానని,అక్కడ ఉన్న రైతుల కళ్లలో కన్నీళ్లను ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. ఓ రైతు నాలుగు బోర్లు, మరో రైతు ఆరు బోర్లు వేసినా పడలేదని రైతులు ఆవేదనగా చెప్పారని అన్నారు. రైతుల పరిస్థితి అలా ఉంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉంటే దృష్టి మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం చిల్లర ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. సీఎం రేవంత్కు.. వివిధ పార్టీల్లోని నేతలను తన పార్టీలో చేర్చుకోవడంపై ఉన్న దృష్టి.. రైతు సమస్యల పరిష్కారం మీద లేదని చెప్పారు.

మరోవైపు రైతులు అప్పులు కట్టాలని బ్యాంక్ అధికారులు లీగల్ నోటీసులు ఇస్తున్నాయని చెప్పారు. బకాయిలు కడతారా లేదా..? అని బ్యాకు అధికారులు రైతులను బెదిరిస్తున్నారని అన్నారు. గత ఏడాది డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి హామీ ఏమైంది..? అని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని విరుచుకుపడ్డారు. రైతులకు ఇచ్చినా నాలుగు హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఏ మొహం పెట్టుకుని లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓట్లు అడుగుతారని నిలదీశారు. సీఎం రేవంత్ ప్రతిపక్ష నేతల ఇళ్లకు వెళ్లి బతిమాలి కండువాలు కప్పుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు పంట పొలాలకు వెళ్లాలని కేసీఆర్ ఆదేశించారని చెప్పారు. ఏ గ్రామంలో ఎంత నష్టం జరిగిందో వివరాలు కేంద్ర కార్యాలయానికి పంపించాలనీ కోరారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు చేరికల మీద దృష్టి పెడుతున్నాయన్నారు. రైతుల కన్నీళ్ల చారికలపై దృష్టి పెట్టాలని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రకృతి విపత్తుల సహాయానికి ఎన్నికల కోడ్ అడ్డురాదని చెప్పారు. రూ. రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. రైతులు ఎవరూ బ్యాంక్ అప్పులు కట్టొద్దని సూచించారు.

రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. రైతు రుణమాఫీ జరిగే వరకు పోరాడుతామన్నారు. రేవంత్ ప్రభుత్వం స్పందించకుంటే రైతులతో కలిసి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. వడ్లకు రూ.500బోనస్ ఇచ్చేదాకా ప్రభుత్వం వెంట పడతామని వార్నింగ్ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు విచ్చల విడిగా రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ధరణిలో లోపాలు ఉంటే ఇప్పటి వరకు ఎందుకు సరి చేయలేదని ప్రశ్నించారు. పట్టాలు కావాల్సిన రైతులకు పట్టా చేయకుండా రెవెన్యూ అధికారుల ద్వారా వేధిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఉసురు పోసుకోవద్దని పల్లా రాజేశ్వర్ రెడ్డి చెప్పారు.

# దేశం కోసం ధర్మం కోసం బిజెపి

### మూడోసారి మోడీ ప్రధాని

- ఎన్డీఏకు 400 సీట్లకు పైగా వస్తాయి
- మేధావులు, జర్నలిస్టులు మోడీకి మద్దతు
- దేశంలో మచ్చలేని నాయకుడు మోడీ రాష్ట్రంలో మచ్చలేని నాయకుడు ఈటల
- అన్ని వర్గాల అభివృద్ధియే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
- సీనియర్ జర్నలిస్టు బిజెపి రాష్ట్ర కోఆర్డినేటర్ కప్పర ప్రసాద్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని సీనియర్ జర్నలిస్టు బిజెపి మీడియా సెల్ కోఆర్డినేటర్ కప్పర ప్రసాద్ రావు స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా మేధావులు జర్నలిస్టులు ఆలోచన పరంలతో సమావేశంలో భాగంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లోని పలు ప్రాంతాల్లో కప్పర ప్రసాదరావు పర్యటించి మీడియా ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేస్తూ వారి మద్దతు కోరుతున్నారు.

పలువురు మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం ఇస్తూనే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ ఈ రెండు పర్యాయాల మోడీ పాలన భారతదేశ అభివృద్ధి కోసం ఎన్డీఏ చేస్తున్న కృషి భవిష్యత్తు మోడీ పాలన ఎలా ఉంటుందన్న విషయాలను స్పష్టంగా వివరిస్తున్నారు. పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం చెబుతూనే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులతోపాటు జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం తరవున రావాల్సిన పథకాలను భవిష్యత్తులో తప్పకుండా అందే విధంగా భారతీయ జనతా పార్టీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. నిరంతరం నీతి నిజాయితీ ధర్మానికి కట్టుబడి పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ సుదీర్ఘంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ పరిపాలన అధ్యక్షత ప్రజలకు అందిస్తూ భారతదేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసే విధంగా చేస్తున్న కృషిని ఆయన సవివరంగా వివరించారు. దేశంలో మోడీ మచ్చలేని నాయకుడైతే తెలంగాణ రాష్ట్రంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అని కొనియాడారు. ఈటెల రాజేందర్ ను గెలిపించడంలో మేధావులు జర్నలిస్టులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు ఈ సమావేశానికి సమన్వయకర్తగా సీనియర్ జర్నలిస్టు బిక్షపతి వ్యవహరించారు.

# హోలీ వేడుకల్లో బండి సంజయ్



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: హోలీ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెం టు సభ్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. సోమ వారం కూకట్ పల్లి వచ్చిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేతలతో జరిగిన హోలీ వేడుకల్లో ఆయన పాల్గొన్నా రు. బండి సంజయ్ కుమార్ కూకట్ పల్లి వస్తున్న సందర్భం గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి లతోపాటు పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ కు స్వాగతం పలికారు. హోలీ సందర్భంగా బండి సంజయ్ కుమార్ కు రంగు పూయగా ఆయన కూడా బిజెపి నాయకులకు రంగు వూసి ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ హోలీ పండుగ సర్వసంగమాల నిలవింపుకు ఇంద్రధనస్సు ఏ విధంగా ఉంటుందో ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో కష్ట సుఖాలు తీపి గుర్తులు అదే విధంగా ఉంటాయన్న విధంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన మనస్ఫూర్తిగా హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారానికి ముహూర్తం ఖిరారు



- మార్చి 30న ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్న పవన్
- పిఠాపురం నుంచే రాష్ట్ర వ్యాప్త పర్యటనలు
- వారాహి వాహనానికి ప్రత్యేక పూజలు చేయించనున్న జనసేనాని

ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు జరగనుండగా, ప్రధాన పార్టీలన్నీ ప్రచార అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ కుప్పం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టగా, టీడీపీ మిత్ర పక్షం జనసేన కూడా సన్నద్ధమవుతోంది. జనసేనాని పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 30 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. పవన్ తాను పోటీ చేస్తున్న పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇవాళ జనసేన ముఖ్య నాయకులతో సమావేశమైన పవన్ కల్యాణ్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పవన్ కల్యాణ్ మూడు విడతల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రతి విడతలో జనసేన పోటీ చేసే నియోజకవర్గాలకు వెళ్లేలా షెడ్యూల్ రూపొందించాలని పవన్ తన పార్టీ నేతలకు సూచించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ పొత్తు కారణంగా 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేసేందుకు పరిమితమైన సంగతి తెలిసిందే. పిఠాపురం వెళ్లిన తొలి రోజున పవన్ శక్తిపీఠమైన పురూహూతిక అమ్మవారి దర్శనం చేసుకుంటారు. అక్కడే తన వారాహి వాహనానికి ప్రత్యేక పూజలు చేయిస్తారు. అనంతరం దత్తపీఠాన్ని సందర్శించనున్నారు. తొలుత పిఠాపురం నియోజకవర్గంలో మూడ్రోజుల పాటు పార్టీ సమావేశాలు నిర్వహిస్తారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, బీజేపీ నేతలతోనూ పవన్ సమావేశం కానున్నారు. పవన్ పిఠాపురం పర్యటన షెడ్యూల్ లో ఇక్కడి బంగారు పాప దర్గా, క్రైస్తవ పెద్దలతో సమావేశం, సర్వమత ప్రార్థనలు కూడా ఉన్నాయి.

## ఇప్పుడు చట్టాన్ని ఆపితే గందరగోళమే..

### ఈసీల నియామకంపై స్టేకు సుప్రీం నిరాకరణ

డిల్లీ: లోక్సభ ఎన్నికల ముందు ఈసీల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టు లో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది.

చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి, అనిశ్చితికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే దీనిపై ఇప్పుడు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది.

ఈ సందర్భంగా ఇటీవల ఈసీలుగా బాధ్యతలు చేపట్టిన మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు.

# హోలీ సంబరాల్లో మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హోలీ సంబరాల్లో సందడి చేశారు. కొల్లాపూర్ పట్టణంలో కలర్ ఫుల్ హోలీని మంత్రి గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు.

బైక్ పై పట్టణమంతా తిరుగుతూ అందరిలో జోష్ ను నింపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, చిన్నారులు, పట్టణ వాసులకు రంగులు వూసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
26 మార్చి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

అవినీతికి వ్యతిరేకంగా పుష్కర కాలం క్రితం అన్నా హాజరే నాయకత్వనా ఢిల్లీ లో రగిలిన నిరసనోద్యమంలో అప్పట్లో కీలక పాత్ర పోషించిన ఢిల్లీ సీఎం,ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్ వ్యవస్థాపకుడు కేజ్రీవాల్ వంటి నాయకుడు చివరకు అలాంటి ఆరోపణల్లోనే చిక్కుకొని అరెస్ట్ కావడం ఒక వైచిత్రి. ఇక అప్పటి యూపీఏ ప్రభుత్వం 2 జీ స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో రూ 1.76 లక్షల కోట్లు అవినీతికి పాల్పడిందని అవినీతి వ్యతిరేక ఉద్యమ నాయకులు ఆరోపించారు. ఇక ఆ ప్రతిష్టాత్మక ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించింది కూడా ఈనాటి అరవింద్ కేజ్రీవాలే. ఇది ఇలా వుంటే మొదలు ఐఆర్ఎస్ కొలువుకు రాజీనామా చేసి ఉద్య మం లోకి వచ్చిన కేజ్రీవాల్ ను ఆదినుంచీ కూడా వివాదాలు చుట్టూ ముడుతూనే వున్నాయి. అవినీతి వ్యతిరేకోద్యమం చల్లారి దాన్లోని ప్రముఖులు తెరమరుగవుతున్న రోజుల్లో కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్ స్థాపించడం ఆయన సహచరులకు ఏ మాత్రం మింగుడుపడలేదు. ఎందుకంటే ఉద్యమాన్ని స్వలాభానికి వాడుకొని ఈ ఉన్నత స్థాయికి వచ్చాడని ఇప్పటికి ఆయన వెంట తిరిగిన అనేకులు విరుచుకుపడుతూ వుంటారు. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ ( ఆప్ ) వ్యవస్థాపకుడు అరవింద్ కేజ్రీవాల్ వంటి నీతి నిజాయితీ మెండుగా గల, అవినీతి మచ్చ అంటని నిష్కలంకుడు ఢిల్లీ రాష్ట్రానికి సీఎం గా వస్తే అవినీతి అనే మహమ్మారిని కుక్కటి వేళ్ళతో సహా పేకలిస్తాడు, పాలన అనేది జనరంజకంగా ఉంటుంది అని మనసా, వాచ,కర్మణ హృదయపూర్వకంగా

## కేజ్రీవాల్ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు!

భావించి ఢిల్లీ రాష్ట్ర ఓటర్లు ఆయనకు పట్టం కడితే, తీరా ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత వారి ఆశలను అడియాశలను చేస్తూ నేను కూడా అవినీతికి అతీతుడను కాదని నిరూపించుకోవడం ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రం అంతుబట్టని అత్యంత బాధాకరమైన విషయం. తొలుత ఆయన వ్యక్తిత్వాన్ని ఇష్టపడి ఆయనతో చేతులు కలిపిన కేంద్ర మాజీ న్యాయమూర్తి శాంతి భూషణ్,ఆయన కుమారుడు సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తదితరులు సైతం కొద్ది కాలంలోనే కేజ్రీవాల్ పై ఆరోపణలు చేస్తూ వైదొలిగారు అంటే పరిస్థితి ఎంత దయనీయంగా తయారు అయ్యిందో మనం ఇట్టే ఉహించుకోవోచ్చు. ఒక ఢిల్లీ రాష్ట్ర ప్రజలే కాదు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు కూడా అరవింద్ కేజ్రీవాల్ ఒక మంచి ఆదర్శ, స్ఫూర్తిదాయక పాలన ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు అందించి తీరుతారు అని భావించారు తప్ప ఇలా మద్యం కుంభకోణం కేసులో ఈడీ వారి కస్టడీ లోకి ఆయన వెళతారని కలలో కూడా ఎవ్వరూ ఉహించివుండరు. ఇక ఈడీ (ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ) అధికారులు అయనపై చేసిన ప్రదాన ఆరోపణ విషయానికి వస్తే ఆయన సర్కారు ఢిల్లీ మద్యం విధానంలో మార్పులు చేయడం ద్వారా కొన్ని వర్గాలకు లాభం చేకూర్చి వంద కోట్ల రూపాయలు ముడుపులు తీసుకుందని వారి అభియోగం. ఇక ఈ ఆరోపణలో నిజ నిజాలు ఎలా వున్న ఇప్పటికే ఈ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ పీకలదాకా కూరుకుపోయాడు అనేది మనందరు కూడా ఉహిస్తున్న విషయమే.ఒక విధంగా ఈ మద్యం కేసులో ఆయన చుట్టూ ఒక ఉచ్చు చాలా బలంగా బిగుసుకుంటుందనేది కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ఎవ్వరూ కాదనలేని పచ్చి నిజం కూడా.

ఏదిఏమైనా ఒక మంచి ఉన్నత స్థాయిలో వున్న ప్రభుత్వ ఉద్యోగిగా, ఒక భాద్యతాయుతమైనా హెూదాలో పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ వంటి ఉన్నత వ్యక్తిత్వం, ఒక మహెూన్నత ఆశయాలు వున్న వ్యక్తి కూడా చివరకు రాజకీయ రంగంలోకి వచ్చి ఢిల్లీ రాష్ట్రానికి ఏకంగా సీఎం అయ్యేసరికి నేను కూడా అవినీతికి ఏమి అతీతుడను కాదని అవినీతి బురదను ఆయన పీకలదాకా అంటించుకోవడం అనేది దేశ వ్యాప్తంగా వున్న మానవతావాదులకు, ప్రజాస్వామ్యాన్ని ఇష్టపడేవారికి, ఆయన అంటే ఎనలేని అభిమానం చూపేవారికి, ఆయనతో పాటు అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఒకప్పుడు నడిచిన ఆయన సహచరులకు, ముఖ్యంగా యావత్తు ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ఏ మాత్రం మింగుడు పడని, జీర్ణించుకోలేని విషయం. ఏమైనా ప్రస్తుత రాజకీయరంగం నూటికి 70% శాతం పూర్తిగా బ్రష్టు పట్టిపోయింది అనేదానికి ప్రబల, ప్రత్యక్ష నిదర్శనం ఈ అరవింద్ కేజ్రీవాల్ ఉదంతం. ఇప్పటికయినా యావత్తు మన దేశ ప్రజలు అవినీతి రంగును నిలువునా పులుముకుంటూ ఈ దేశ సంపదను, ఆస్తులను, ప్రజల కాయ కష్టాన్ని తమ అబ్బ సొత్తుగా భావించి వందల, వేల కోట్లు దోచుకుంటున్న కొంతమంది నీతిమాలిన, దగాకోరు నాయకులపై ఒక కన్ను వేసి ఉంచి అతి త్వరలో రాబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అలాంటి అవినీతి మకిలి అంటిన నాయకులకు వజ్రాయుధం వంటి మన విలువైన, అమూల్యమైన ఓటు ద్వారా ఈ యావత్తు దేశ ప్రజలం అయిన మనమందరం వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన గురుతర బాధ్యత మనందరి భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఈ సందర్భంగా రాబోయే ఎలక్షన్స్ కు సంబందించి మనమంతా ఒక అతి ముఖ్యమైన భగీరథ శపథం ఒకటి చేద్దాం, అదేమంటే అవినీతే పరమావదిగా బావించే నాయకుల ఆటలకు చరమగీతం పాడదాం! దేశాన్ని ఉద్ధరించే, నీతి, నిజాయితీ మెండుగా గల ఉన్నతవిద్యావంతులైన నాయకులకు మనమంతా జై కొడదాం! మన భారతదేశ ప్రజాస్వామ్యం మరో పది కాలాల పాటు అత్యంత దిగ్విజయంగా వర్ధిల్లాలి! హమారా భారత్ మహాన్! జయ జయహెూ భారత్!

# అసమానతల భారతదేశంలో ఆవిరైన ఆనందం



■ రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేక దిశలో వేగంగా పయనం ■ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ విడుదల చేసిన నివేదికలో సుస్పష్టం ■ ప్రపంచంలోనే అత్యంత పేదలు (22.89 కోట్లు) ఉన్న దేశం ■ నూతన ఆర్థిక సంస్కరణలు అమలుతో పెరిగిన అసమానతలు ■ కార్పొరేట్లకు రాయితీలు, రుణమాఫీలు, కారు చౌకగా ప్రభుత్వ ఆస్తులిచ్చేస్తున్న ప్రభుత్వాలు

జి వెంకటేశ్వరరావు
9966135289

భారత భారత రాజ్యాంగంలో భాగమైన ప్రవేశిక లో భారతదేశాన్ని సౌమ్యవాద దేశంగా ప్రకటించుకున్నాము ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 39 సి సంపద కేంద్రీకరణ కాకుండా చూడాలని సూచించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 వ సంవత్సరంలో అడుగుపెట్టిన ఈ తరుణంలో సంపద కేంద్రీకరణ పై ప్రపంచ అసమానతల ల్యాబ్ మరియు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలోని అంశాలు రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేక దిశలో దేశం ఎంత వేగంగా పయనిస్తుందో తెలియజేస్తుంది. దిగువ 50 శాతం మంది తలసరి ఆదాయం మొదటి 10 శాతం మంది తలస ఆదాయం కన్నా 20 రెట్లు తక్కువగా ఉంది. మొత్తం జాతీయాదాయంలో మొదటి 10% దగ్గర 57% మొదటి ఒక శాతం మంది దగ్గర 22 శాతం సంపద పోగుబడింది. ప్రపంచంలోనే అత్యంత అసమానతల దేశంగా పేదలు(22.89 కోట్లు)ఎక్కువగా ఉన్న దేశంగా భారతదేశం మారిపోయింది. ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు మారుస్తాం అని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు పెరిగిన సంపద దేశ ప్రజలకు పంపిణీ చేయడంలో శ్రద్ధ వహించడం లేదు.మొదటి 10 శాతం మంది వద్ద మూడింట రెండు వంతుల సంపద చేరితే అది దేశ అభివృద్ధి అవుతుందా? సంపద ను సృష్టిస్తున్న అధిక శాతం మంది ప్రజల వద్దకు ఈ సంపద చేరకుండ దేశ అభివృద్ధి సాధ్యమా? దేశమంటే మట్టి కాదు దేశ దేశమంటే మనుషులు అని గురజాడ అంటే నేటి ఈ పాలకులు దేశమంటే ఆ పది శాతం మందే అంటారా? వారి కోసమేనా సంస్కరణలన్నీ?

బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో( 1858–1947)మొదటి 10% మంది వద్ద దాదాపుగా 50% సంపద కేంద్రీకరించబడింది. స్వాతంత్రానంతరం సామ్యవాద స్ఫూర్తితో అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు ఈ సంపద కేంద్రీకరణను 35 శాతానికి తగ్గించాయి.కానీ 1990 నుండి ప్రారంభించిన నూతన ఆర్థిక సంస్కరణలు ఈ 34 సంవత్సరా ల అమలులో అసమానతలు తీవ్రంగా పెంచాయి. ఈ సంస్కరణల వలన లబ్ధి పొందింది మొదటి ఒక శాతం బిలియనీర్లు మాత్రమే. దిగువ ,మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చాలా మందకొండిగా ఉంది అని నివేదికలు తెలియజేస్తున్నాయి దిగువ 50 శాతం మంది వద్ద 6% సంపద ఉంటే మొదటి 10% దగ్గర 65% ,మొదటి ఒక శాతం దగ్గర 33% సంపద పోగుబడింది అంటే ఈ సంస్కరణలు సంపన్నులకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో అర్థం చేసుకోవచ్చు. 2023లో విడుదల చేసిన ఆక్స్ఫామ్ నివేదిక కూడా మొదటి 30 శాతం మంది వద్ద 90 శాతం సంపద చేరింది అని తెలియజేస్తుంది. ఇదే కాలంలో బిలియనీర్ల సంఖ్య 2020లో 102 నుండి 2022 నాటికి 166 కి చేరింది. మొదటి వందమంది ధనవంతుల మొత్తం సంపద 54.12 లక్షల కోట్లు ,మొదటి పదిమంది ధనవంతుల 27.52 లక్షల కోట్లకు చేరింది.వీరి సంపద 2021 నుండి 32.8% పెరిగింది.

ఈ సంపద కేంద్రీకరణను తగ్గించడం కోసం పన్నుల విధానంలో మార్పులు చేయవలసిన అవసరం ఉంది.కానీ ప్రస్తుత పాలకుల పన్నుల విధానం అసమానతలు తగ్గించకపోగా మరింత పెంచేలా ఉన్నాయి. సంపన్నులపై పన్నులు వేయడం ద్వారా వచ్చిన ఆదాయం విద్య ,వైద్యం, ఉపాధి వంటి ప్రజా అవసరాలపై ఖర్చు చేయడం ద్వారా ప్రజల ఆదాయాన్ని పెంచవచ్చు. కానీ పాలకులు ఒకవైపు పేదలపై పన్నులు ఎక్కువగా వేయడం, ప్రజా అవసరాలపై ఖర్చును తగ్గించడం, మరోవైపు కార్పొరేట్లకు రాయితీలు, రుణమాఫీలు చేయడం, ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడం వంటి విధానాలు ద్వారా కార్పొరేట్ల వైపు నిలబడుతున్నారు. ఈ విధానాలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపకపోగా కారు చీకట్లను అలముకునేలా చేశాయి. ప్రజలు వాడుకునే నిత్యవసరాలపై పన్నులు పెంచడం అనేది అసమానతలకు దారితీస్తుంది. పెట్రోల్ డీజిల్ మరియు వంట గ్యాస్ పై ఎక్సైజ్ డ్యూటీని పెంచడం ద్వారా 2014 –15లో 99 వేల కోట్ల నుండి 2021 నాటికి 3.73 లక్షల కోట్ల రూపాయలను(277% పెరుగుదల) ప్రజల నుండి వసూలు చేశారు.పెట్రోలు 79 %, డీజిల్ 101 %, వంట గ్యాస్ 300% ధరలు పెంచడం అనేది ఒక ఉదాహరణ మాత్రమే. పేదలు వారి సంపాదనలో అధిక భాగం పన్నులకు చెల్లించవలసి వస్తుంటే వారి జీవన ప్రమాణాలు ఏరకంగా మెరుగవుతాయి?దిగువ 50% మంద మొదటి 10 శాతం మంది కంటే ఆరు రేట్లు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారు.ఆహార, ఆహారేతర ఉత్పత్తులపై పన్నులలో 64.3% పన్నులు దిగువ 50 శాతం మంది ప్రజలు నుండే వసూలు చేస్తున్నారు. మొత్తం జీఎస్టి లో మూడింట రెండు మంతుల పన్నును దిగువ 50 శాతం మంది నుండి ,మొదటి 10% శాతం మంది నుండి 3% నుండి 4% పన్నులు మాత్రమే రాబెట్టేలా పన్ను విధానాన్ని రూపొందించారు. పేదరిక స్థాయిని తగ్గించి చూపడం ద్వారా పేదలు తగ్గినట్లు చెబుతున్న లెక్కలలో బూటకాన్ని పోషకఆహారంపై, విద్యా, వైద్యం పై వినియోగ స్థాయిలు బట్టబయలు చేస్తున్నాయి. పోషకాహార లోపంతో కూడిన వ్యాధులతో ప్రతి సంవత్సరం 1.7 మిలియన్ల ప్రజలు చనిపోతున్నారంటేనే దేశంలోని పేదల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు భారతదేశంలోని బిలియనీర్లపై మూడు శాతం పన్నులు ద్వారా దేశం మొత్తం జాతీయ ఆరోగ్య పథకానికి మూడు సంవత్సరాలకు అవసరమైన (37,800 కోట్ల) నిధులను సేకరించవచ్చు. మొదటి 10 శాతం మందిపై కేవలం 5 శాతం పన్ను ద్వారా ఐదు సంవత్సరాల పాటు దేశం లోని గిరిజనులందరి ఆరోగ్యాన్ని అందించవచ్చు. దేశంలోని బిలియనీర్లపై కేవలం రెండు శాతం పన్ను ద్వారా మూడు సంవత్సరాల పాటు ఒక్కరు కూడా పోషకాహార లోపం లేకుండా చేయవచ్చు. మొదటి 100మంది పై 2 % పన్ను ద్వారా జీడీపీలో ఆరోగ్య రంగంపై 3% నిధులను ఖర్చు పెట్టవచ్చు. మొదటి పదిమందిపై కేవలం 5% పన్నుల ద్వారా దేశంలో బడిబయట పిల్లలందరినీ పాఠశాలలో చేర్చి విద్య అందించవచ్చు. మొదటి 10 మందిపై కేవలం 1 శాతం పన్ను ద్వారా 13 సంవత్సరాల పాటు ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ చేసి నాణ్యమైన విద్య అందించవచ్చు.కానీ దీనికి విరుద్ధంగా కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతానికి తగ్గించారు, 14.5 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలను నిరర్థక ఆస్తుల పేరుతో రద్దు చేశారు.

దేశ సంపదను సంపద సృష్టించే వారికి చేర్చకుండా ప్రజల జీవన ప్రమాణాలను, ఆనందాన్ని ఎలా పెంచగలం? దేశంలో వెలుగులను ఎలా నింపగలరు? అందుకే దేశ ప్రజలు పెరిగిన సంపదలో మా వాటా ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు? ఈ అసమానతలు దేశంలో ఆనందం ఆవిరి అయిపోయింది.అందువలన గ్యాలప్ వర్ల్డ్ పోల్ సంస్థ వారు విడుదల చేసిన ఆనందదాయక దేశాల జాబితా–2024లో భారతదేశం 149 దేశాలలో 126వ స్థానంలో ఉంది. మన పొరుగునే ఉన్న పాకిస్తాన్, నేపాల్ కన్నా దిగువన ఉన్నాము. సంపదలో మా వాటా మాకే అని ఈ అసమానతలకు కారణమైన నూతన ఆర్థిక సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలపై ప్రజలు పోరాడుతున్నారు.

# పాలనలో దూసుకెళ్తున్న రేవంత్

■ ఒకవైపు పరిపాలన మరోవైపు పార్టీ కార్యక్రమాల్లో బిజీ ■ జాతీయ కార్యక్రమాల తో పాటు రాష్ట్ర రాజకీయాల్లో ముద్ర ■ పార్లమెంట్ అభ్యర్థుల నిర్ణయంలో తనదైన ముద్ర ■ రేవంత్ నిర్ణయంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న బిఆర్ఎస్ ■ రేవంత్ సిట్టింగ్ (మల్కాజ్ గిరి) స్థానంపై స్పెషల్ ఫోకస్ ■ ఆచితూచి సర్వే చేసి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని ప్రకటించిన రేవంత్ ■ చక్రం తిప్పి చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తీసుకొని టికెట్ కేటాయింపు ■ తనదైన శైలిలో పాలనలో ముద్ర పార్టీలో కీలకమైన నిర్ణయాలు



విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 9391618181

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో దూసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీలో సైతం తనదైన ముద్ర వేసుకుంటున్నారు. ఒకవైపు పరిపాలన కొనసాగిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలను తన వైపు తిప్పుకుని ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కార్యక్రమాల్లో సైతం చురుగ్గా పాల్గొంటూ జోడో యాత్ర,, ఇతర కాంగ్రెస్ సభల్లో తనదైన శైలిలో వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా టిఆర్ఎస్ లో ఉన్న బలమైన నేతలను కాంగ్రెస్ వైపు తిప్పుకొని వికారాబాద్ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించారు. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఎవరు ఊహించని విధంగా మాజీ మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను కాంగ్రెస్‌లో చేర్చుకొని సికింద్రాబాద్ పార్లమెంట్ టికెట్ ఖరారు చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించారు. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారీగా జనం రావడంతో దీన్ని జిల్లాలకు విస్తరించారు. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. అంతేనా ప్రగతి భవన్‌కు జ్యోతిరావ్‌పూలే భవన్‌గా నామకరణం చేశారు. అక్కడే భట్టివిక్రమార్కకు అధికారిక నివాస భవనాలు కేటాయించారు. అక్కడి నుంచి మొదలైన సంచలన నిర్ణయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా ఆ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో. ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. ఈ హామీలను అధికారం లోకి వచ్చిన వందరోజుల్లోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపైనే దృష్టి పెట్టింది రేవంత్ సర్కారు. ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచింది. మొదటిది మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. మహిళలంతా ఆటోలు ఇతర రవాణా సర్వీసులు ఎక్కడం మానేశారు. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఆరోగ్య శ్రీ పరిధిని పదిలక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుం టున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్ధిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అప్లికేషన్లు తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్ధిదారుల ఎంపిక మొదలు పెట్టారు. రూల్స్ ఫ్రేమ్ చేసి మరో గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చారు.

ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. దీని కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉంది. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా చేపట్టింది రేవంత్ సర్కారు. టీఎస్ పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డి ని నియమించింది. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ 2024 నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది.

కేంద్రం తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన కారణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టింది. కేంద్రం నుంచి రావాల్సి నిధులు ఇతర ఆర్థిక వనరులపై అవగాహన వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతామని పేర్కొంది. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే అధికార ప్రతిక్షాల మధ్య హాట్‌హాట్ డిస్కషన్స్ జరిగాయి. భవిష్యత్‌లో అసెంబ్లీ ఎలా ఉండబోతోందో అనే సినిమాకు ముందే ట్రైలర్ ఇచ్చేశాయి. అధికారంలోకి వచ్చిన మొదటిలోనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు రిలీజ్ చేసింది. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. దీనిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తీవ్ర స్థాయి–లో చర్చలు నడిచాయి. మేడిగడ్డ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వార్ నడిచింది. అక్కడ పిల్లర్లు కుంగాయని చెప్పుకొచ్చిన ప్రభుత్వం ఎమ్మెల్యేలతో ప్రాజెక్టును సందర్శించింది. జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసింది. అనంతరం కొన్ని రోజుల తర్వాత నిజనిర్ధారణ పేరుతో బీఆర్ఎస్ నేతలు కూడా మీడియాను ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లారు. కృష్ణానదిపై ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగింతపై కూడా తెలంగాణలో దుమారం రేగింది. ఈ విషయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా దీనిపై చర్చ నడిచింది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఈ పరిస్థితులు తలెత్తాయిన ఆరోపించిన బీఆర్ఎస్ నల్గొండలో భారీ బహిరంగ సభను నిర్వహించి... ఇంతలో అప్పగింత నిర్ణయంపై ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సభా తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణ పూరిత వాతావరణ లేకుండా స్నేహపూరకంగానే నడుచుకుంటోంది రేవంత్ సర్కారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు రేవంత్. ప్రధాని వచ్చిన ప్రతిసారి ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలుకుతున్నారు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రధానిని పెద్దన్నతో పోల్చారు. దీనిపై విమర్శలు వస్తే తన స్టైల్‌లో తిప్పికొట్టారు. ప్రధానమంత్రిని రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుతామని... వాటిని ఇవ్వకుంటే నిలదీయడానికి వెనక్కి తగ్గబోమన్నారు. వందరోజుల పాలన పూర్తి చేసుకొని సెంచరీ కొట్టిన రేవంత్... ప్రస్తుతానికి సిక్సలు భారీగానే ఉన్నాయి. అదే టైంలో డిఫెన్స్‌లో పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మొత్తానికి . అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన తీరు, ఆసుపత్రిలో ఉన్నప్పుడు కేసీఆర్‌కు పరామర్శించడం, మోడీతో సఖ్యత, గవర్నర్‌కు ఇచ్చిన గౌరవం, అసెంబ్లీలో ప్రతిపక్షాల పట్ల అనుసరించిన తీరు, పార్టీలో అందర్నీ కలుపుకొని వచ్చిన విధానం అన్నింటినీ చూసిన రాజకీయ పరిశీలకులు రేవంత్‌కు 80 శాతం మార్కులు వేయొచ్చని చెబుతున్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండెమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. ఆ పార్టీతో కలిసి నడిచేందుకు సిద్దమవుతున్నారు. పరిపాలన అధ్యక్షతలో ముందుకు సాగుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 14 సీట్లు గెలిపించుకునే ధీమాతో ముందుకు సాగుతున్నారు. మొత్తానికి రేవంత్ రెడ్డి ఇటు పాలనలో అటు పార్టీలో సమాంతర వ్యూహాన్ని అమలు చేయడం తో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నూతన ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

## నమ్మినవారికి ఓటేయండి, నమ్మకపోతే ముఖం చాటేయండి!

ఎన్నికల కాలం! తెల్లారకముందే వినపడుతున్న మైకుల శబ్దాల్లో తమ నాయకుల గొప్పతనాన్ని, ప్రతి నాయకులపై దూషణను వింటూనే నిద్ర లేస్తున్నాం! ప్రజల సమస్యల పరిష్కారాల వాగ్దానాలు వినపడుతున్నట్టు లేదు. ఒక కుటుంబ సభ్యులే రాజకీయ మనుగడ కోసం తలా ఒక పార్టీలో తరిస్తూ వారి గురించి మనకు తెలియనట్లు వివరిస్తున్నప్పుడు పొద్దుటే ఇడ్లీ తినాలా, అట్టుతినాలా అన్నట్లు ఏదో అయోమయం. ఈ వర్తమానంలో ఒక పార్టీ తరపున మాటలు, పాటలు పాడి, అరచి చించుకుంటున్న గొంతుక నిన్నేదో వేరేపార్టీ నాయకుణ్ణి పొగిడినట్లు గుర్తొస్తోంది. బట్టలు ఊడదీయడాలు, ఊరేగించడాలు, దుష్టచతుష్టయాలు, బంగాళా ఖాతాలు, పాతాళలోకాలు, క్లాస్ వార్‌లు, కోల్డ్‌వార్‌లు, ఇది ఎన్నికల కాలం, ప్రజల చైతన్యానికి ఒక పరీక్షా కాలం. కానీ రాజకీయనాయకులకు ఇది ఎన్నో కలల కాలం! కన్న కల వర్తమానంలో నెరవేరని నాయకుడి భవిష్యత్తు కార్యాచారణ కార్యకర్తలకు సంబంధం లేనివిధంగా నాలిక మూడు మడతల్లోంచి మూడు శబ్దాలతో, మూడు కొత్త వాగ్దానాలు రావచ్చు. మూడు నాలుగు పార్టీల కూటమితో ముచ్చటగా పొత్తులు కుదురుకోవచ్చు. మూడు పార్టీల జెండాలను మీటింగుల్లో అటూ ఇటూ ఊపుకుంటూ భుజాన మోస్తూ, కలగాపులగమైన రంగుల, హంగుల నినాదాలతో మనల్ని కన్ఫూజ్ చేయవచ్చు. రాష్ట్ర ప్రజల బాగుకోసం రవంత రంగు మారిందని బుకాయించవచ్చు. ముం దు పదవి అనుభవించిన కాలంలో ప్రజలకిచ్చిన వాగ్దానాల మ్యానిఫెస్టో అంటూ ఒకటున్నదని గుర్తులేకపోతే మళ్ళీ "ఆకాశం దించాలా, నెలవంకా తుంచాలా, శిగలో ఉంచాలా? అని ప్రేమికులను అడిగినట్లుగా అడిగి తమ పార్టీల పటిష్టతను, సమైక్యతను, ప్రజాస్వామ్య విలువలను గురించి ధనస్వామ్యంలో ఉద్భవించిన రంగుల కలువల పరిమళం మన ముక్కుపుటాలకు చేరినప్పుడు, కడుపునిండిపోయిన ఫీలింగ్‌తో భోజనం అవసరం కూడా లేకపోవచ్చు. ప్రతి పదినిముషాలకొకసారి టి.వీ.ల్లో వస్తున్న రాజకీయ ప్రకటనల్లో మునిగి మీ ఉనికి మీరు మరచిపోచ్చు. ఇదిలా ఉంటే ఈ పాత్రలన్నీ బయోపిక్‌ల రూపంలో సినిమాల్లో జొరబడి ఎవరికో నచ్చిన, నచ్చని కథ సినిమాగా రావడం, దాన్ని గురించి కోర్టులు, మనం కూడా కన్ఫ్యూజన్‌లో పడడం జరుగుతోంది. ప్రతిపక్షంలో అపరిచితుడైన నాయకుడు ప్రభుత్వంలోకి వస్తే ఏమీ తెలియని అమాయకుడైన 'రామం' గా మారవచ్చు. గుడిలో విబూధి నామాలు, బరిలో రాజకీయ పాఠాలు, చర్చిలో ప్రార్థనలు, మసీదుల్లో నమాజ్‌లు, రైతు ఉద్యమాల్లో తలపాగాలు, ఇవన్నీ తమ వ్యక్తిగత నటనా చాతుర్యాలని, అధికారపు ఆంకాంక్షలని ప్రజలు గుర్తించలేరనే వారి భావనలో బలం ఉండవచ్చు. వీటన్నిటితో పనిలేకుండా పాటల డిజె స్పీకర్ల గర్జింపులు, పాదయాత్రలతో పలకరింపులు, ఇవన్నీ మీ గుమ్మం గడప తొక్కి ఓటుకోసం మీ క్షేమాలు విచారిస్తున్నప్పుడు పొంగిపోకుండా, మీ మనసులో ఉన్న నాయకులకోసం కుంగిపోకుండా, రాష్ట్ర సంక్షేమం విషయం కన్ఫ్యూజన్‌లేకుండా గుర్తుచేయండి.

– జోస్యుల వేణుగోపాల్, 9440436806

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




## కీ చైన్‌తో పేమెంట్స్.. ఫెడరల్ బ్యాంక్ నుంచి ఫ్లాష్ పే

ప్రైవేటు రంగానికి చెందిన ఫెడరల్ బ్యాంక్ ( ) ఫ్లాష్ పే ( ) పేరుతో రూపే స్మార్ట్ కీ చైన్ను తీసుకొచ్చింది. ఈ స్మార్ట్ కీ చైన్తో కాంటాక్ట్ లెస్ చెల్లింపులు చేయొచ్చు. ప్రస్తుతం క్రెడిట్/ డెబిట్ కార్డుల్లో ఉన్న ట్యాప్ అండ్ పే ఫీచర్ తరహాలోనే ఇదీ పని చేస్తుంది. అంటే ఈ చిన్న కీ చైన్ మీవెంట ఉంటే సులువుగా పేమెంట్స్ చేయొచ్చు.రూ.5 వేల వరకు పిన్ ఎంటర్ చేయ కుండానే కాంటాక్ట్ లెస్ పేమెంట్లు చేయొచ్చు. ఆపై మొత్తానికి పిన్ ఎంట ర్ చేయాల్సి ఉంటుంది. పీఓఎస్ మెషిన్ల వద్ద ఒక రోజు గరిష్ఠంగా రూ.లక్ష వరకు చెల్లింపు చేయొచ్చు. ఫ్లాష్ పే రూపే స్మార్ట్ కీ చైన్ ఉంటే బయటకు వెళ్లినప్పుడు క్రెడిట్, డెబిట్ కార్డు పట్టుకెళ్లాల్సిన అవసరం ఉం డదని బ్యాంక్ పేర్కొంది. ఎన్పీసీఐతో కలిసి దీన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది.

ఫెడరల్ బ్యాంక్ కస్టమర్లకు దీన్ని జారీ చేస్తారు. సేవింగ్స్/ కరెంట్ ఖాతా ఉన్నవారు నెట్ బ్యాంకింగ్లోకి వెళ్లి ఈ స్మార్ట్ కీ చైన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.



## స్థిరంగా బంగారం ధరలు

హైదరాబాద్... రూ. రెండు రోజులు స్థిరంగా ఉన్న బంగారం ధరలు.. నేడు కూడా స్థిరంగానే ఉన్నాయి. బంగారం కొనుగోలు చేసేవారికి ఇది కాస్త ఊరటనిచ్చే విషయమే. సోమవారం (మార్చి 25) ఉదయం 10 గంటలకు నమోదైన వివరాల ప్రకారం బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి.హైదరాబాద్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.61,250 వద్ద కొనసాగుతుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.66,820గా ఉంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.50,110గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోనూ బంగారం ధరలు ఇలాగే ఉన్నాయి.

చెన్నైలో మాత్రం బంగారం ధర పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర పై రూ.200 పెరిగి రూ.62,050కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర పై రూ.220 పెరగడంతో రూ.67,690కి చేరింది. 18 క్యారెట్ల బంగారంపై 10 గ్రాములకు రూ.170 పెరిగి ధర రూ.50,830గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.61,250 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,820గా ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ.50,110గా ఉంది.ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.61,400 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,970గా ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ.50,240గా ఉంది.

కోల్ కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.61,250 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,820గా ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ.50,110గా ఉంది.కేరళ, బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.61,250 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,820గా ఉంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ.50,110గా ఉంది.బంగారం స్వల్పంగా తగ్గితే.. వెండి ధర పెరిగింది. కిలో వెండిపై (మార్చి23) రూ.300 పెరిగింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర రూ.80,800 కు చేరింది.

## వేంపల్లిలో సోలార్ డ్రైయర్స్ వినియోగం




ఆంధ్రప్రదేశ్లోని ప్రశాంత మైన ప్రకృతి ఒడిలో ఉన్న ఆహ్లాదకరమైన ఒక చిన్న గ్రామం, వేంపల్లిలో శ్రీమతి మల్లేశ్వరమ్మ ఒక స్వయం సహాయక బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. ఒకప్పుడు మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల సవాలును ఎదుర్కొన్న శ్రీమతి మల్లేశ్వరమ్మ యొక్క స్వయం సహాయక సంఘం నిమ్మ, టమాటా సాగులో అవిశ్రాంతంగా కృఎషి చేసినప్పటికీ చిక్కుల్లో పడింది. వారు కష్టపడి సాగు చేసినప్పటికీ, ఒడిదుడుకుల మార్కెట్లలో వారి పంట దిగుబడికి సరసమైన ధరను పొందడంలో విఫలమయ్యారు. సెంటర్ ఫర్ సస్టెయినబుల్ ఎనర్జీ సౌజన్యంతో సోలార్ డ్రైయర్ల రూపంలో ఆశాజ్యోతి వెలుగులోకి వచ్చే వరకు వారి శ్రమ ఫలించలేదని అనిపించింది.

## హీరో విడా స్కూటీపై క్రేజీ ఆఫర్



ఆటో మొబైల్ మార్కెట్లో ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. ఈ తరుణంలో కంపెనీలు కొనుగోలుదారులకు భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. బైక్లు, కార్లపై ఊహించని ఆఫర్లు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫేమ్ 2 సబ్సిడీ మార్చి 31వ తేదీతో ముడియనుంది. ఈ క్రమంలో మోటార్ కంపెనీలు సేల్స్ రాబట్టుకునేందుకు ఆఫర్ల జాతర నడిపిస్తున్నాయి. తాజాగా హీరో విడా కంపెనీ తన స్కూటీపై అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. ఏకంగా ఐదేళ్ల వ్యాలిడిటీ ఇస్తూ సూపర్ ప్యాకెజ్ ఇస్తోంది. హీరో విడా వీ1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటీ ఉన్న వాహనదారులు కంపెనీ ప్రకటించిన అడ్వాంటేజ్ ప్యాకేజీకి అర్హులని పేర్కొంది. ఈ అడ్వాంటేజ్ ప్యాకేజీలో రూ. 27,000 విలువైన ప్రయోజనాలు కల్పిస్తోంది. ఇందులో సర్వీస్, స్కూటీ మెయింటేనెన్స్ వంటివి వాహనదారులకు అందుబాటులో ఉంటాయి. అయితే ఈ ప్యాకేజీకి లిమిట్ ను కూడా కంపెనీ ప్రకటించింది. ఏప్రిల్ 31, 2024 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉండనుంది.హీరో విడా స్కూటర్లలో ఉండే రెండు బ్యాటరీలపై కంపెనీ 5 సంవత్సరాల పాటు ఎక్స్ టెండెడ్ వారంటీని ప్రకటించింది. ఇందులో దేశవ్యాప్తంగా దాదావు 2000 ఫాస్టెస్ట్ ఛార్జింగ్ పాయింట్లను ఫ్రీ యాక్సెస్ కింద ఈ ప్యాకేజీలో చేర్చింది. అంతేకాదు, ఈ విడా వర్క్ షాప్ లో ఫ్రీ సర్వీస్, ఫ్రీ వర్క్ అందిస్తుంది. అంతేకాదు, వారంలో 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చేసింది. ముఖ్యంగా ఈ ప్యాకేజీలో వాహన భద్రత, సౌలభ్యం వంటివి అందిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలను మై విడా అనే మొబైల్ యాప్ లో అందుబాటులో ఉంచింది.ఎలక్ట్రిక్ వాహనాలపై హీరో మోటోకార్ప్ ఎమర్జింగ్ మొబిలిటీ బిజినెస్ యూనిట్ (ఈఎంబీయూ) చీఫ్ బిజినెస్ ఆఫీసర్ స్వదేశ్ శ్రీవాస్తవ కీలక వివరణ ఇచ్చారు. పెట్రోల్ తో నడిచే వాహనాలను ఉపయోగించిన వారు ఒక్కసారిగా ఎలక్ట్రిక్ వాహనాలకు మారితే వాటి మెయింటెనెన్స్, పనితీరులో సమస్యలు ఎదుర్కనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే హీరో విడా వాడే వినియోగదారులకు ఈ ప్యాకేజీలు ఇస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలో కేంద్రీకృఎతమైన కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడమే తమ ఉద్దేశ్యం అని తెలిపారు.హీరో మోటో కార్ప్ విడుదల చేసిన హీరో విడా అసలు ధర రూ. 1.15 లక్షల నుంచి రూ. 1.45 లక్షల వరకు అందుబాటులో ఉంది. దీనిని వీ1 ప్లస్, వీ1 ప్రో కింద కొనుగోలు చేయవచ్చు. హీరో విడా 11 ప్లస్ మోడల్ లో 3.44 బ్యాటరీ ప్యాక్ ఆప్షన్ ఉంది. ఇది పూర్తిగా ఛార్జ్ చేస్తే దాదావు 100 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఇక హీరో విడా వీ1 ప్రో వెర్షన్ ను పూర్తిగా ఛార్జ్ చేస్తే ఏకంగా 110 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఇందులో ఎల్ఈడీ లైటింగ్, స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ ఫీచర్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

## ఎయిర్‌టెల్ టారిఫ్‌ల పెంపు




పార్లమెంట్ ఎన్నికల తర్వాత తమ టారిఫ్లను సవరించేందుకు టెలికాం కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ఈవిషయంలో అగ్రగామి సంస్థలైన ఎయిర్టెల్, జియో తమదైన వ్యూహాలను ఇప్పటికే సిద్ధం చేసుకుంటున్నాయి. తమ ప్లాన్ ధరలను పెంచడం ద్వారా ఒక యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవాలని ఎయిర్టెల్ () భావిస్తోం ది. ప్యాకేజీ ధరలు పెంచకుండా డేటా వినియోగాన్ని మరింత పెంచి తద్వారా అధిక ధరలు కల ప్యాకేజీల వైపు వినియోగదారులను మళ్లించా లన్నది జియో ఆలోచనగా ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

జియోతో పోలిస్తే ఎయిర్టెల్ ప్లాన్లు ఇప్పటికే కాస్త ఎక్కువగా ఉన్నాయి. ముందునుంచీ ఆ కంపెనీ తన ఆర్పును () క్రమంగా పెంచుకుంటూ వస్తోంది. జియో సగటు ఆదాయం మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తోంది. దీనివల్ల డేటా వినియోగం పెరుగుతుందని, తద్వారా లాభం పొందొచ్చని జియో భావిస్తోంది. జియో సినిమా ప్రసారాలు ఉచితంగానే యూజర్లకు రిలయన్స్ అందిస్తోంది. అయితే, వీక్షణ అనుభూతిని మెరుగుపరుచుకోవడం కోసం యూజర్లు అధిక డేటా వెచ్చిస్తారని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నట్లు ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ తన కథనంలో పేర్కొంది. దీనివల్ల టారిఫ్ ధరలను పెంచకుండానే అధిక ఆర్పును సాధించొచ్చన్నది జియో వ్యూహంగా కనిపిస్తోందని అనలిస్టులు చెబుతున్నారు.

ఎయిర్టెల్ మాత్రం తన ఆర్పును పెంచుకోవడానికి ప్లాన్ ధరల్లో మార్పును ఎంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎన్నికలు పూర్తవగానే ధరల పెంపు నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. జులై–అక్టోబర్ మధ్య 15 శాతం వరకు టారిఫ్లను పెంచొచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం ఎయిర్టెల్ ఆర్పు రూ.208గా ఉంది. ఇక జియో ఆర్పు రూ.182 కాగా.. వొడాఫోన్ ఐడియా రూ.145గా ఉంది. మార్కెట్ వాటా పరంగా జియో అగ్రగామిగా ఉంది. ఎయిర్టెల్ రెండో స్థానంలో ఉంది. 18 శాతం వాటాతో వొడాఫోన్ ఐడియా మూడో స్థానంలో కొనసాగుతోంది.

## టయోటా గ్రేటర్ బెంగళూరు బిడాడీ హాఫ్ మారథాన్ 2024 విజయం




బెంగళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ బిడాది ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఫౌండేషన్తో కలిసి, ఈ రోజు టయోటా గ్రేటర్ బెంగళూరు బిడాడీ హాఫ్ మారథాన్ 2024 యొక్క విజయవంతమైన ముగింపుని ప్రకటించింది, ఇది ఈ రకమైన మొదటి ఫ్లాగ్షిప్ ఈవెంట్గా గుర్తించబడింది. ఈ ఈవెంట్ బిడాడిలో జరిగింది మరియు సుందరమైన జాలీవుడ్ స్టూడియో అడ్వెంచర్స్ నుండి ఫ్లాగ్ ఆఫ్ చేయబడింది మరియు స్థానిక సంఘాలు, ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులు మరియు పరిశ్రమలతో సహా సమాజంలోని వివిధ వర్గాల నుండి అద్భుతమైన ప్రతిస్పందనను చూసింది. 16 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల వారికి 21 కిమీ, 10 కిమీ మరియు 5 కిమీలు మరియు 8 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్య పిల్లలకు 3 కిమీల ప్రత్యేక కేటగిరీలో పరుగు వర్గీకరించబడింది. 'రన్ ఫర్ సేఫ్టీ సస్టైనబిలిటీ' కింద థీమ్, మారథాన్ ఆరోగ్య స్పృఎహను పెంపొందించడం, బాధ్యతాయుతమైన రహదారి వినియోగం ప్రాంతం యొక్క సామాజిక నిర్మాణంపై శాశ్వత సానుకూల ప్రభావాన్ని చూపడం లక్ష్యంగా పెట్టుకుంది.

విభిన్న నేపథ్యాల నుండి సుమారు 3000 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా – ఎస్సెల్వ కుమార్, ఐఎఎస్, వాణి జ్య పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కర్ణాటక ప్రభుత్వం అవినాష్ మీనన్ రాజేంద్రన్, ఐఎఎస్ డిప్యూటీ రామనగర జిల్లా కమీషనర్ జిల్లా మేజిస్ట్రేట్, మరియు శ్రీమతి గీతాంజలి కిర్లోస్కర్, కిర్లోస్కర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్. . గౌరవ అతిథిగా చేరిన శ్రీ కార్తీక్ రెడ్డి, ఐపిఎస్, రామనగర జిల్లా పోలీసు సూపరింటెండెంట్, శ్రీమతి అంజు బాబీ జార్జ్, మాజీ ఇండియన్ ఒలింపియన్ మరియు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కె శ్రీనివాస్, డైరెక్టర్ కర్మాగారాలు, బాయిలర్లు, పారిశ్రామిక భద్రత ఆరోగ్యం, కర్ణాటక ప్రభుత్వం,బిఐఎ నుండి సీనియర్ అధికారులు మరియు టయోటా కిర్లోస్కర్ మోటార్ నుండి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

టికెఎం సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్ మరియు చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ శ్రీ సుదీప్ మాటంలాడుతూ దాల్వి: టొయోటా కిర్లోస్కర్ మోటార్లో, మొట్టమొదటి టయోటా గ్రేటర్ బెంగళూరు బిడాడీ హాఫ్ మారథాన్ 2024 యొక్క అద్భుతమైన విజయాన్ని జరువుకోవడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ ఈవెంట్ భద్రత, స్థిరత్వం మరియు సమాజ అభివృఎద్ధికి మా నిబద్ధతను సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది. ఈ ఈవెంట్ను భారీ విజయవంతానికి సహకరిం చిన భాగస్వాములు, విజేతలు మరియు మద్దతు దారులందరికీ మా హృఎదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఫౌండేషన్తో కలిసి, మేము ఫిట్నెస్ మరియు ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంఘంలో భద్రత మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి ఐక్యతా భావాన్ని పెంపొందించే వేదికను సృఎష్టించాము. ఈ పరివర్తన ప్రయాణంలో ఫౌండేషన్ యొక్క ప్రశంసనీయమైన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడంలో మేము గర్విస్తున్నాము మరియు ఈ ప్రాంతంలో సానుకూల మార్పు కోసం మా ప్రయత్నాలను కొనసాగించడానికి ఎదురుచూస్తున్నామన్నారు.

## సన్‌రైజర్స్‌కు అధికారిక వైద్య భాగస్వామిగా కేర్ హాస్పిటల్స్

CARE HOSPITALS

హైదరాబాద్ :భారతదేశంలోని ప్రముఖ మల్టీ–స్పెషాలిటీ హెల్త్కేర్ గ్రూపుల్లో ఒకటైన కేర్ హాస్పిటల్స్, రాబోయే టి – 20 క్రికెట్ లీగ్ 2024 సీజన్కు అధికారిక వైద్య భాగస్వామిగా సన్రైజర్స్ హైదరాబాద్ తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం క్రీడలు మరియు ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, క్రీడాకారుల శ్రేయస్సు పట్ల నిబద్ధతను నొక్కిచెప్పడం మరియు టోర్నమెంట్ అంతటా వైద్య మద్దతు యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించడం చేస్తుంది.

అధికారిక వైద్య భాగస్వామిగా, కేర్ హాస్పిటల్స్ క్రీడాకారులు, అధికారులు మరియు సిబ్బందికి సమగ్ర వైద్య సేవలు, గాయం నిర్వహణ మరియు ఆరోగ్య సంరక్షణ నైపుణ్యాన్ని అందిస్తాయి. శ్రేష్ఠత పట్ల భాగస్వామ్య అంకిత భావంతో, ఈ భాగస్వామ్యం జట్టు యొక్క మొత్త ం ఆరోగ్యం మరియు పనితీరును మెరుగు పరచడానికి నిర్దేశించబడింది, ప్రొఫెషనల్ క్రికెట్ యొక్క పోటీ ప్రకృఎతి దృఎశ్యంలో అగ్రశ్రేణి వైద్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేస్తుంది.కేర్ హాస్పిటల్స్ గ్రూప్ సీఈఓ , జస్దీప్ సింగ్, ఈ భాగస్వామ్యం గురిం చి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, సన్రైజర్స్ హైదరాబాద్ అధికారిక వైద్య భాగస్వామిగా భాగ స్వామ్యం చేసుకున్నం దుకు మేము సంతోషిస్తున్నాము. ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించ డానికి కేర్ హాస్పిటల్స్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది, ఈ భాగస్వామ్యం క్రీడా రంగానికి మా నైపుణ్యాన్ని విస్తరించడానికి అనుమతిస్తుంది. ఆటగాళ్ల శ్రేయస్సును నిర్ధారించడం, వారికి సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సహాయాన్ని అందించడం మా లక్ష్యం, తద్వారా వారు అత్యుత్తమ ప్రదర్శన చేయగలరు అని అన్నారు.

సన్రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కె షణ్ముగం మాట్లాడుతూ, ఈ సీజన్లో మా అధికారిక మెడికల్ పార్టనర్గా కేర్ హాస్పిటల్స్ని స్వాగతి స్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా ఆటగాళ్లు, అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యం మరియు శ్రేయస్సు చాలా ముఖ్య మైనవి. కేర్ హాస్పిటల్స్ నైపుణ్యం మా బందానికి సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సహాయాన్ని అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ భాగస్వామ్యం మైదానంలో రాణించేందుకు మా ఆటగాళ్లు అత్యుత్తమ శారీరక స్థితిలో ఉన్నారని నిర్ధారించుకోవడానికి మా నిబద్ధతను సూచిస్తుంది...అని అన్నారు. కేర్ హాస్పిటల్స్ మరియు సన్రైజర్స్ హైదరాబాద్ మధ్య ఈ భాగస్వామ్యం, క్రికెట్ పట్ల అభిరుచి మరియు శక్తితో కూడిన వైద్య విజ్ఞానం యొక్క ఖచ్చితత్వాన్ని మిళితం చేస్తూ, శ్రేష్ఠత యొక్క భాగస్వామ్య దృఎష్టిని ఉదహరిస్తుంది. అత్యంత ప్రసిద్ధి చెందిన టి–20 క్రికెట్ లీగ్ మ్యాచ్ సీజన్ ప్రారంభమవుతున్నందున, అభిమానులు జట్టుకు అసమానమైన వైద్య సంరక్షణను ఆశించవచ్చు, క్రీడాకారుల ఆరోగ్యం మరియు భద్రతపై దృఎష్టి సారించి పోటీ స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది.

## బాదంపప్పు పండుగ



ఉత్సాహభరితంగా, రంగులతో జరువుకునే ఆనందకరమైన పండుగ, హోలీ. ఈ పండుగ సందర్భంగా, బహుమతులు ఇచ్చివుచ్చుకోవడం మరియు ప్రియమైన వారితో రుచికరకరమైన భోజనం చేయడం సంప్రదాయం. అయినప్పటికీ, పండుగల వేళ, అనారోగ్యకరమైన స్నాక్స్ మరియు ఆహారాలలో అతిగా తినకుండా జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం, అందువల్ల, హోలీని వేడుక చేసుకునేటప్పుడు మైండ్ఫుల్నెస్ని ఆచరించడం అత్యవసరం. ఈ సమయంలో మీ ఆహారంలో కొన్ని బాదంపప్పులను చేర్చుకోవడం రుచిని మెరుగుపరచడంతోపాటు కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

విటమిన్ , మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లావిన్ మరియు జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాల మూలం బాదం, గుండె ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం, బరువును నిర్వహించడం మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం వంటి ఆరోగ్య ప్రయోజనాలను అందించే సామర్థ్యానికి ఇది ప్రసిద్ధి చెందింది. ఈ పవర్హౌస్ గింజలను హోలీ వేడుకల్లో చేర్చడం ఉత్తమమైన మార్గం. బహుమతిగా ఇచ్చినా, సాంప్రదాయ వంటకాల లో చేర్చబడినా లేదా స్నాక్స్గా ఆనందించినా, బాదం శ్రేయస్సును సూచిస్తుంది. అంతేకాకుం డా, బాదంపప్పును బహుమతిగా ఇవ్వడం ఆరో గ్యం మరియు సంతోషం కోసం శుభాకాంక్షలను తెలియజేస్తుంది.

బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ హోలీ వేడుకపై మాట్లాడుతూ , అందరిలాగే, నాకు ఇష్టమైన వారి తో హోలీ జరువుకోవడాన్ని నేను ఎంతో ఇష్టపడ తాను. ఇంట్లో హోలీ పార్టీలను నిర్వహించడం నాకు చాలా ఇష్టం. ఒక సంప్రదా యంగా, నేను ఎల్లప్పుడూ నా కుటుంబం కోసం ఆల్మండ్ బ్రిట్లే తయారుచేస్తాను, ఇది రుచి పోషణ యొక్క సంతోషకరమైన కలయిక. ఈ డెజర్ట్ పండుగ మా ఆనందాన్ని మెరుగుపర చ డమే కాకుండా తీపి విందులకు మెరుగైన ప్రత్యామ్నాయాన్ని అందించడం ద్వారా ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తుంది... అని అన్నారు

ఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్కేర్ రీజినల్ హెడ్– డైటీటిక్స్ రితికా సమద్దర్ మాట్లాడుతూ, హోలీ వేడుకల సమయంలో, స్నాక్స్ ను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవడం మన ఆరోగ్యంపై గణనీ యంగా ప్రభావం చూపుతుంది. అనారోగ్యక రమైన స్నాక్సు బదులుగా బాదం వంటి పోషకమైన ఎంపికలను ఎంచుకోవడం పండుగ స్ఫూర్తిని పెంచడమే కాకుండా మన శ్రేయస్సును కూడా పెంచుతుంది. మంచి కొవ్వులు మరియు మాంసకృఎత్తులతో నిండిన బాదం పప్పులు, బరువు తగ్గించే భోజన ప్రణాళికకు ఆదర్శవంతమైన జోడింపు గా ఉంటాయి. అంతేకాకుండా, మన రోజువారీ ఆహారంలో బాదంపప్పును చేర్చుకోవడం వల్ల హృఎదయ సంబంధ వ్యాధుల ప్రమాద కారకం అయిన డైస్లిపిడెమియాను తగ్గించవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది మన హోలీ సంబరాలలో బాదంపప్పును చేర్చడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది అని అన్నారు

హోలీ సమయంలో చర్మ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే దాని గురించి స్కిన్ ఎక్స్పర్ట్ మరియు కాస్మోటాలజిస్ట్ డాక్టర్ గీతికా మిట్టల్ గుప్తా మాట్లాడుతూ, హోలీ పండుగ సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే దాని ప్రకాశవంతమైన రంగులు చర్మానికి హాని కలిగిస్తాయి. పండుగలో ఉపయోగించే సింథటిక్ రంగులు తరచుగా కఠినమైన రసాయనాలను కలిగి ఉంటాయి. నా సలహా ఏమిటంటే, సెలబ్రేషన్ల తర్వాత చర్మాన్ని తేలికపాటి, హైడ్రేటింగ్ క్లీన్సర్ తో సున్నితంగా శుభ్రపరచడం, చర్మాన్ని పూర్తిగా మాయిశ్చరైజ్ చేయాలని మరియు పుష్కలంగా నీరు త్రాగాలని నేను సిఫార్సు చేస్తున్నాను. ఇంకా, నేను కొన్ని బాదంపప్పులను ఆహారంలో చేర్చుకోవాలని సూచిస్తున్నాను... అని అన్నారు

షీలా కృఎష్ణస్వామి, న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ మాట్లాడుతూ, పండుగలు మరియు ప్రత్యేక సందర్భాలలో బాదం ఒక అర్థవంతమైన మరియు శుభప్రదమైన బహుమతిగా ఉపయోగపడుతుంది. బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది, ఎందుకంటే అవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి... అని అన్నారు

ఫిట్నెస్ ఎక్స్పర్ట్ మరియు సెలబ్రిటీ మాస్టర్ ఇన్స్ట్రక్టర్, యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ, హృఎదయ ఆరోగ్యాన్ని మరియు మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి బాదం తోడ్పడుతుంది. హోలీ వేడుకల్లో బాదంపప్పును చేర్చడం చాలా సులభం – రుచిలో రాజీ పడకుండా పోషకమైన బూస్ట్ కోసం వాటిని సొంతంగా ఆస్వాదించవచ్చు లేదా స్వీట్లు, సలాడ్లు లేదా పెరుగు డిప్స్ వంటి వంటకాలకు జోడించవచ్చు. బాదంపప్పులతో మీ శరీరాన్ని పోషించుకుంటూ హోలీ పండుగ స్ఫూర్తిని స్వీకరించండి... అని అన్నారు

బాదంపప్పుల మంచితనంతో హోలీ యొక్క రంగుల స్ఫూర్తిని ఆలింగనం చేసుకోండి, ప్రేమను పంచుకోండి మరియు ప్రతి క్షణాన్ని మీ పక్కనే ఉన్న బాదంపప్పులతో ఆస్వాదించండి!

### అధిక వడ్డీ రేట్లుతో పెట్టుబడికి
## ఇదే సరైన సమయం !



భారతదేశంలో వడ్డీ రేట్లు ప్రస్తుత స్థాయిల నుండి రాబోయే కొద్ది నెలల్లో తగ్గుతాయని పలువురు మార్కెట్ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కస్టమర్లకు ప్రస్తుత 7% వడ్డీ రేటు , యాన్యుటీ ప్రోడక్టో తమ పెట్టుబడిని లాక్–ఇన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. కాబట్టి ఇప్పుడు యాన్యుటీ ప్రోడక్టో ఇన్వెస్ట్ చేయడం కస్టమర్లకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుంది? జీవిత బీమా కంపెనీలు మాత్రమే అందించే పెన్షన్ లేదా యాన్యుటీ ఉత్పత్తులు గ్యారెంటీగా క్రమ పద్ధతిలో జీవితకాల ఆదాయాన్ని అందిస్తాయి. కొనుగోలు సమయంలో వడ్డీ రేటు లాక్–ఇన్ చేయబడుతుంది. పదవీ విరమణ పొందినవారు వడ్డీ రేటు ఒడిదుడుకుల వల్ల ప్రభావితం కాని స్థిరమైన ఆదాయాన్ని ఇష్టపడతారు, వార్షిక లేదా పెన్షన్ ఉత్పత్తులు ఉత్తమ ఎంపిక, ఇవి ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటానికి సాధారణ ఆదాయాన్ని అందిస్తాయి ముమ్ముందు వడ్డీ రేటు తగ్గుతుందని భావిస్తున్నందున, యాన్యుటీ ఉత్పత్తిని కొనుగోలు చేసే కస్టమర్లు ప్రస్తుత వడ్డీ రేటుతో తమ పెట్టుబడిని లాక్–ఇన్ చేయవచ్చు. శ్రీ ప్రజాపతి యొక్క ఉదాహరణ తీసుకుందాం. అయన తొలుత మొదట 8% వడ్డీకి తన పొదుపు రూ. 1 కోటి డిపాజిట్ చేశారు. అది అతనికి నెలవారీ, రూ. 67,000 ఇస్తుంది. ఇది అతని సౌకర్యవంతమైన జీవనశైలికి మద్దతు ఇచ్చింది. అయితే, అతను కొన్ని సంవత్సరాల తర్వాత తన డిపాజిట్లను వునరుద్ధరించడానికి ప్రయత్నించినప్పుడు వడ్డీ రేటు 6%కి పడిపోయింది, అతని నెలవారీ ఆదాయం రూ. 50,000, అతని జీవన ప్రమాణాన్ని సైతం ప్రభావితం చేసింది . అయితే శ్రీ ప్రజాపతి తన డబ్బును యాన్యుటీ ఉత్పత్తిలో పెట్టుబడి పెడితే, ఏం జరుగుతుందో చూద్దాం. కనీసం 7% వడ్డీ రేటును ఊహిస్తే, అతను జీవితాంతం నెలకు సుమారుగా రూ. 58,000 అందుకుంటారు. వడ్డీ రేట్లలో ఎలాంటి ఒడిదుడుకులు ఉన్నప్పటికీ అతని ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఐసిఐసిఐ ప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీ యాన్యుటీ ఉత్పత్తులలో ప్రత్యేకంగా నిలుస్తుంది, ఇది క్రమబద్ధమైన పెట్టుబడులు చేయడం ద్వారా రిటైర్మెంట్ ఫండ్ను నిర్మించడంలో వినియోగదారులకు సహాయపడుతుంది. ఇది పదవీ విరమణ తర్వాత ఖచ్చితంగా , స్థిరమైన ఆదాయాన్ని నిర్ధారిస్తుంది, వడ్డీ రేట్లు తగ్గుతాయని అంచనా వేయబడిన తరుణంలో మార్కెట్లో ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, ఈ ప్లాన్ యొక్క వేరియంట్ ఒక ప్రత్యేకమైన ఫీచర్ను అందిస్తుంది, ఇది చెల్లించిన అన్ని ప్రీమియంలకు 100% వాపసును అందిస్తుంది, ఇది జీవిత బీమా పరిశ్రమ యొక్క మొదటి ఉత్పత్తిగా నిలిచింది.


## ఆఫీస్ స్థలాల లీజుకు కంపెనీల ఒప్పందాలు



దేశవ్యాప్తంగా ఆఫీస్ స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. కొవిడ్ భయాలు తొలగి క్రమంగా దాదావు చాలా కంపెనీలు వర్క్ఫ్రంహోం కల్చర్కు స్వస్తి పలుకుతాన్నాయి. ఉద్యోగులను కార్యాలయాల నుంచే పనిచేయాలని కోరుతున్నాయి. దాంతో దేశీయ, అంతర్జాతీయ కార్పొరేట్ సంస్థలు కొత్తగా కార్యాలయాలను ఏర్పాటు చేస్తుండటంతో ఆఫీస్ స్థలాలు హాట్కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. ఈ జనవరి–మార్చి మధ్యకాలంలో ఆరు మెట్రో నగరాల్లో ఆఫీస్ స్థలాల లీజులో 35 శాతం వృఎద్ధి నమోదైందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కొల్లియర్స్ ఇండియా తాజాగా వెల్లడించింది. దేశవ్యాప్తంగా టాప్–6 నగరాలైన బెంగళూరు, ఢిల్లీ–ఎన్సీఆర్, ముంబై, చెన్నై, హైదరాబాద్, పుణెలో సమీప భవిష్యత్తులో 13.6 మిలియన్ల చదరవు అడుగుల విస్తీర్ణం కలిగిన ఆఫీస్ స్థలాన్ని లీజుకు తీసుకునే అవకాశాలున్నాయని పేర్కొంది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఇది 10.1 మిలియన్ చదరవు అడుగులుగా ఉండడం గమనార్హం.

హైదరాబాద్తోపాటు ముంబై, బెంగళూరు, ఢిల్లీ–ఎన్సీఆర్లలో ఆఫీస్ స్థలాల లీజు పెరగగా, చెన్నైలో తగ్గుముఖం పట్టింది. హైదరాబాద్లో అత్యధికంగా 2.9 మిలియన్ చదరవు అడుగుల స్థలం లీజుకు తీసుకున్నారని నివేదిక వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే రెండు రెట్లు పెరిగినట్లు వెల్లడించింది. వచ్చే త్రైమాసికానికిగాను ఇప్పటికే కార్పొరేట్ సంస్థలు తమ లీజుకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకున్నాయని తెలిపింది. ముంబైలో ఆఫీస్ స్థలం డిమాండ్ 90 శాతం ఎగబాకి 1 మిలియన్ చదరవు అడుగుల నుంచి 1.9 మిలియన్ చదరవు అడుగులకు చేరుకోనుంది. బెంగళూరులో కార్యాలయాల స్థలం 25 శాతం పెరిగి 4 మిలియన్ చదరవు అడుగులకు చేరుకోనుంది. గతేడాది ఇది 3.2 మిలియన్ చదరవు అడుగులుగా నమోదైంది. ఢిల్లీ–ఎన్సీఆర్లో 2.5 మిలియన్ చదరవు అడుగుల స్థలం లీజుకు తీసుకునే అవకాశం ఉంది. క్రితం ఏడాది కంటే ఇది 14 శాతం అధికం. చెన్నైలో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 6 శాతం తగ్గి 1.6 మిలియన్ చదరవు అడుగుల నుంచి 1.5 మిలియన్ చదరవు అడుగులకు తగ్గింది.

## నిస్సాన్ గ్లోబల్ సేల్స్ లక్ష్యం 10 లక్షల వాహనాలు



డిల్లీ: జపాన్కు చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ మోటార్ తన భవిష్యత్ ప్రణాళికలను వెల్లడించింది. 2027 మార్చితో ముగిసే ఆర్థిక సంవత్సరం నాటికి 30 కొత్త మోడళ్లను విడుదల చేయనున్నట్లు తెలిపింది. లాభదాయకతను మెరుగు పరిచేందుకు ఖర్చులను తగ్గించు కుంటామని తెలిపింది. నిర్దేశిత లక్ష్యంలోగా తమ విక్రయాలను ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల యూనిట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిస్సాన్ పేర్కొంది. దశాబ్దం చివరి నాటికి గ్లోబల్ అమ్మకాల్లో 60% వరకు విద్యుత్, హైబ్రిడ్ వాహనాలను కలిగి ఉండాలని ఈ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే మూడేళ్లలో నిస్సాన్కు సంబంధించిన 30 కొత్త మోడళ్లలో 16 మోడళ్ల వాహనాలు విద్యుత్వే ఉంటాయని సంస్థ పేర్కొంది.

## చిన్న నగరాల్లో ప్రీమియం కార్లకు డిమాండ్



జైపూర్: దేశంలోని మెట్రో నగరాలతో పాటు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో పెర్ఫార్మెన్స్ ఆధారంగా నడిచే ప్రీమియం కార్లకు పెరిగిన ఆదరణను సొమ్ము చేసుకోవాలని ఫోక్స్వగన్ భావిస్తోంది. ఈ ఏడాది ఈ విభాగంలో అమ్మకాలు 15 శాతం పెరుగుతాయని అంచనా వేస్తోంది. గత ఏడాది కంపెనీ దేశీయ మార్కెట్లో 44,000 కార్లు విక్రయించింది. భారత మార్కెట్లో కంపెనీ విక్రయిస్తున్న కార్లలో ప్రీమియం పెర్ఫార్మెన్స్ విభాగానికి చెందిన ఎస్యూవీ టైగన్, సెడాన్ కారు వర్టస్ 1.5 పెట్రోల్ ఇంజన్ జీటీ ట్రిమ్ కార్లున్నాయి. అయితే ఇదే జీటీ విభాగంలో అందుబాటు ధరల్లో కార్లు తీసుకురావాలన్న కస్టమర్ల కోరికను పరిగణనలోకి తీసుకుని ఈ రెండింటిలోనూ ఒక లీటర్ పెట్రోల్ ఇంజన్తో జీటీ లైన్ వెర్షన్లు అందుబాటులోకి తెచ్చినట్టు ఫోక్స్వగన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. తమ మొత్తం కార్ల విక్రయాల్లో 20 నుంచి 25 శాతం జీటీ వెర్షన్లేనని గుప్తా చెప్పారు.

# మళ్లీ బిజేపీలోకి గాలి



కర్ణాటక మాజీ మంత్రి, మైనింగ్ రారాజుగా పేరు తెచ్చుకున్న గాలి జనార్దన్ రెడ్డి మళ్లీ బీజేపీలో చేరారు. లోక్సభ ఎన్నికల ముందు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన అక్రమ మైనింగ్ కేసులో నిందితుడిగా ఉన్నారు. రాజకీయాలపై ఉన్న ఆసక్తితో గతేడాది అసెంబ్లీ ఎన్నికల ముందు కల్యాణరాజ్య ప్రగతి పక్ష ( ) పార్టీని స్థాపించారు. అంతకు ముందు దాదావు రెండు దశాబ్దాల పాటు బీజేపీతోనే సన్నిహితంగా ఉన్న ఆయన ఇలా ప్రత్యేకంగా పార్టీ పెట్టడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది.

మళ్లీ ఇప్పుడు లోక్సభ ఎన్నికల ముందు బీజేపీ కండువా కప్పుకున్నారు. ఆయన పార్టీని బీజేపీలో విలీనం చేశారు. భార్య అరుణ లక్ష్మితో పాటు మరికొంత మంది కుటుంబ సభ్యులతో సహా బీజేపీ సీనియర్ నేత యడియూరప్పని కలిశారు. ఆయన సమక్షంలోనే బీజేపీలో చేరారు. ఇటీవలే ఢిల్లీలో కేంద్రహోం మంత్రి అమిత్షాని కలిశారు గాలి జనార్దన్ రెడ్డి. అయితే..ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఆయన మద్దతునిచ్చారు. ఇప్పుడు పూర్తిగా బీజేపీలో పార్టీని విలీనం చేశారు. నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిగా చూడాలన్న ఆకాంక్షతోనే బీజేపీలో చేరినట్టు చెప్పారు.

# కిమ్ కూర్చొని మాట్లాడుకుందాం

## చర్చలకు జపాన్ ప్రతిపాదన

- జపాన్ - ఉత్తర కొరియాల మధ్య త్వరలో చర్చలు జరిగే అవకాశం
- ప్రకటించిన నియంత కిమ్ జోంగ్ ఉన్ సోదరి యో జోంగ్



టోక్యో : బద్ధ శత్రువులైన ఉత్తరకొరియా , జపాన్ )ల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ఈవిషయాన్ని ప్యాంగ్యాంగ్ పాలకుడు కిమ్ జోంగ్ ఉన్ ( సోదరి కిమ్ యో జోంగ్ సోమవారం వెల్లడించారు. జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా తన సోదరుడితో సమావేశం కోసం అభ్యర్థించారని ఆమె పేర్కొన్నారు. టోక్యో విధానాల్లో మార్పు లేకుండా ఏ సమావేశమైనా సాధ్యం కాదని తెలిపారు. వీలైనంత త్వరలో డీపీఆర్కే స్టేట్ అఫైర్స్ కమిషన్ ఛైర్మన్(కిమ్)తో భేటీ కావాలని ఇటీవల కిషిదా అడిగారు. దీనిలో ఇరుదేశాల సంబంధాలు కొత్త అధ్యాయం ప్రారంభించడంలో జపాన్ రాజకీయ నిర్ణయమే కీలక పాత్ర పోషించనుంది. ఆ దేశం ఇంకా అపహరణల అంశం పైనే పట్టుబడితే మాత్రం దానికి ఎటువంటి పరిష్కారం లేదు. ఆయన కోరుకున్నారనో.. నిర్ణయించుకున్నారనో భేటీ జరగదు. ఈ ప్రాంతంలో సుస్థిరతను టోక్యో నిజంగా కోరుకుంటేనే సాధ్యమవుతుంది అని యో జోంగ్ పేర్కొన్నారు. గత నెల ఆమె మాట్లాడుతూ జపాన్ నాయకులను తమ దేశ పర్యటనకు ఆహ్వానించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఈ ప్రకటనపై నేడు జపాన్ ప్రధాని కిషిదా కూడా స్పందించారు. తనకు కేసీఎన్ఏ సంస్థ రిపోర్టుల గురించి తెలియదన్నారు. ఆ చర్చలకు సంబంధించిన అంశాలపై బహిరంగంగా మాట్లాడనని తెలిపారు. ఉత్తరకొరియాతో చర్చలు కీలకమని పేర్కొన్నారు. మరోవైపు అపహరణల అంశం వంటి వాటిల్లో ఉన్నత స్థాయి చర్చలు జరిపి పరిష్కారం కనుగొనటం చాలా ముఖ్యమని ఆయన ఇటీవల పార్లమెంట్లో కూడా పేర్కొన్నారు. ఉత్తరకొరియా-జపాన్ మధ్య వైరం 1910 నుంచి తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. టోక్యో దళాలు కొరియా ద్వీపకల్పాన్ని ఆక్రమించుకొని అరాచకం సృష్టించడం దీనికి ప్రధాన కారణం. ఆ తర్వాత ఉత్తరకొరియా 1970, 80ల్లో కొందరు ఏజెంట్లను పంపి 13 మంది జపాన్ వాసులను కిడ్నాప్ చేయించింది. వీరితో తమ గూఢచారులకు జపాన్ భాష, ఆచారాల్లో శిక్షణ ఇప్పించాలని భావించింది. ఈ విషయాన్ని 2002లో ఉ.కొరియా అంగీకరించింది. అదే ఏడాది అప్పటి జపాన్ ప్రధాని కోయిజుమీ ప్యాంగ్యాంగ్ పర్యటనకు వెళ్లారు. ఈసందర్భంగా ఇరుదేశాల సంబంధాలు సాధారణ స్థితికి తీసుకొచ్చే యత్నాలు చేశారు. ఉ.కొరియాకు ఆర్థిక సాయం ఆఫర్ చేశారు. ఆ సమయంలో బందీల్లోని ఐదుగురు జపాన్ వాసులను వదిలిపెట్టారు. ఆ తర్వాత ఇరు దేశాల సంబంధాలు తిరిగి దెబ్బతిన్నాయి.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాపై అక్రమ కేసు

- పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేశారు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు పేర అక్రమ రిజిస్ట్రేషన్
- 50 లక్షలు డిమాండ్ చేసి వసూలు చేశారు
- టాస్క్ ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు, సిటీ సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరరావు
- సీఎం రేవంత్ రెడ్డికి వడ్డేపల్లి శరన్ చౌదరి ఫిర్యాదు
- న్యాయపోరాటం చేస్తానంటున్న వడ్డేపల్లి శరన్ చౌదరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో టాస్క్ ఫోర్స్ డిసిపి, సిసిఎస్ ఎసిపిలు వేధించారని సీఎం రేవంత్ రెడ్డికి వడ్డేపల్లి శరన్ చౌదరి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తనను అక్రమంగా నిర్బంధించి అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు పేర ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించారని, మరో 50 లక్షల నగదును తీసుకున్నారంటూ బంజారాహిల్స్ లో ఉండే వ్యాపారి శరన్ చౌదరి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. 2023, ఆగస్ట్ 21న తాను కార్యాలయానికి వెళుతుండగా సివిల్ దుస్తుల్లో వచ్చి అడ్డుకున్న కొందరు తాము పోలీసులమని చెప్పి సీసీఎస్ కు తీసుకెళ్లారు. సిసిఎస్ ఏసీపి ఉమా మహేశ్వర్ రావు తాను పలువురి నుంచి అక్రమంగా డిపాజిట్ లు సేకరించినట్టు కేసు నమోదుచేసి బెదిరించారు. అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, డీసీపీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు.

బలవంతంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు విజయ్ పేరు మీద ఇల్లును రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలిపారు. రెండు రోజులపాటు అక్రమంగా నిర్బంధించి తన కుటుంబ సభ్యులను 50 లక్షలు ఇవ్వాలని బెదిరించి తన స్నేహితుడు 50 ఇచ్చిన తర్వాత వదిలి పెట్టినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై తాను హైకోర్టులో రిట్ పిటిషన్ వెయ్యగా ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు పోలీసులను తన వద్దకు పంపి బెదిరించి పిటిషన్ ను ఉపసంహరించుకునేలా చేశారని ఫిర్యాదులు సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. దీనిపై పూర్తి విచారణ జరిపించి న్యాయం చెయ్యాలని సీఎంను కోరారు. బాధిత వడ్డేపల్లి శరన్ చౌదరి మాట్లాడుతూ.., దేశం కోసం ధర్మం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడినై తాను భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తున్న తనను బిఆర్ఎస్ ప్రభుత్వం టార్గెట్ చేసి తనకు సంబంధం లేని కేసులో ఇరికించి వేధించారని పేర్కొన్నారు. అవినీతి అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విచారణలు హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. భవిష్యత్తులో తాను సైతం తనను టార్గెట్ చేసి, మోసం చేసిన విధంగా వివరించిన అధికారులపై న్యాయపోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

# రాష్ట్ర వ్యాప్త పర్యటనకు కేసిఆర్ సన్నద్ధం

- అభ్యర్థుల తరపున ఇక విస్తృత ప్రచారం
- ఎంపీ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా మాజీ ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు సిద్ధమవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే సుడిగాలి పర్యటనలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదిలా ఉండగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే మొత్తం 17 స్థానాలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్ అభ్యర్థి ప్రకటనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం పాటించడంతో బహుజన ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నది. ప్రజాబలం వున్న నేతలను ఎంపికచేయడం ద్వారా ప్రత్యర్థి పార్టీలకన్నా విజయావకాశాలు మెరుగ్గా సాధించే పరిస్థితి కల్పించారు. లిస్టు ప్రకటన తోనే ఒక విశ్వాసం నెలకొనడం గమనార్హం. ఇటీవలి అసెంబ్లీ ఫలితాల అనంతర పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనను ప్రజలు తిరిగి గుర్తుకుచేసుకుంటున్న పరిస్థితి ఉన్నది. ఇది సర్వత్రా వ్యాపిస్తున్నది. ఈ నేపథ్యంలో ముందుకు వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు పార్టీ సన్నద్ధమైంది. అధినేత కేసీఆర్ దీవెనలతో ఎన్నికల కార్యక్షేత్రంలోకి ఎక్కడికక్కడ అభ్యర్థులు దూసుకుపోనున్నారు. కాగా ఇప్పటికే ప్రకటించిన కొందరు అభ్యర్థులు వారి వారి పార్లమెంటు నియోజక వర్గాల్లో పర్యటిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రజల్లోంచి అనూహ్యమద్దతు లభిస్తుండడం గమనార్హం. పార్టీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు అన్ని పార్లమెంటు స్థానాల పరిధిలో విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టి ప్రజల ఆదరణను పొందేందుకు సమాయత్తమవుతున్నారు. కాగా ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు అధినేత కేసీఆర్ త్వరలోనే రంగంలోకి దిగనున్నట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్త పర్యటనలతో అటు పార్టీ శ్రేణుల్లో ఇటు ప్రజల్లో వునరుత్తేజాన్ని నింపి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రజా మద్దతు కూడగట్టనున్నారు.

# బీఆర్ఎస్ 17 ఎంపీ అభ్యర్థుల ప్రకటన

- హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్
- ఓసీలకు 6, బీసీలకు 6, ఎస్సీ 3, ఎస్టీలకు 2




తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ పార్లమెంటు స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేరు ప్రకటించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ యాదవ్‌ను ఎంఐఎం అధినేత, అసదుద్దీన్ ఒవైసీపై పోటీకి బరిలో నిలిపారు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. హైదరాబాద్ అభ్యర్థి ప్రకటనతో తెలంగాణ వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే మొత్తం 17 స్థానాలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది.

**మొత్తం 17 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే**

1) ఖమ్మం – నామా నాగేశ్వర్ రావు(ఓసీ) 2) మహబూబాబాద్ (ఎస్టీ )మాలోత్ కవిత, 3) కరీంనగర్ – బోయినిపల్లి వినోద్ కుమార్ (ఓసీ) 4) పెద్దపల్లి (ఎస్సీ ) –కొప్పుల ఈశ్వర్. 5) మహబూబ్ నగర్ –మన్నె శ్రీనివాస్ రెడ్డి (ఓసీ) 6) చేవెళ్ల –కాసాని జ్ఞానేశ్వర్ (బీసీ) 7) వరంగల్ (ఎస్సీ )–డాక్టర్ కడియం కావ్య. 8 ) నిజామాబాద్ –బాజి రెడ్డి గోవర్దన్ (బీసీ), 9 ) జహీరాబాద్ –గాలి అనిల్ కుమార్ (బీసీ), 10 ) ఆదిలాబాద్(ఎస్టీ ) –ఆత్రం సక్కు ( ఆదివాసీ), 11 ) మల్కాజ్ గిరి –రాగిడి లక్ష్మా రెడ్డి (ఓసీ), 12) మెదక్ –పి .వెంకట్రామి రెడ్డి (ఓసీ), 13) నాగర్ కర్నూల్ (ఎస్సీ )– ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ . 14) సికింద్రాబాద్ – తీగుళ్ల పద్మారావు గౌడ్ ( బీసీ), 15) భువనగిరి – క్యామ మల్లేశ్ (బీసీ) 16) నల్గొండ – కంచర్ల కృష్ణారెడ్డి (ఓసీ) 17) హైదరాబాద్ – గడ్డం శ్రీనివాస్ యాదవ్ ( బీసీ).

ఓవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలు డీలా పడ్డారు. దాంతో లోక్ సభ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని మాజీ సీఎం కేసీఆర్ భావించారు. కానీ కొందరు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్, బీజేపీలో చేరిపోయారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు బీజేపీలో చేరి సీట్లు తెచ్చుకున్నారు. ఎన్నికల్లో పోటీకి సిద్ధమే, కానీ బీఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి కొందరు నేతలు వెనుకాడారు. ఈ క్రమంలో కొందరు పార్టీని వీడగా, మరికొందరు సీటు ఆఫర్ చేసినా, ఫలితంపై ఆందోళనతో చేతికి వచ్చిన ఆఫర్ రిజెక్ట్ చేశారు. బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటకు వచ్చి మరీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దశలవారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ వచ్చిన కేసీఆర్: బీఆర్ఎస్ పార్టీకి బలమైన కేడర్ ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూ లేనట్లుగా లీడర్ల కొరత ఏర్పడింది. ప్రజాబలం ఉందని నిరూపించేందుకే కేసీఆర్ వ్యూహాత్మకంగా అభ్యర్థులను దశల వారీగా ఎంపిక చేస్తూ వచ్చారు. ఆయా ప్రాంతాన్ని బట్టి విజయావకాశాలు మెరుగ్గా ఉన్న అభ్యర్థులను లోక్ సభకు పంపించి పార్లమెంట్ లో తమ గళం వినిపించాలని కోరుకున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఫలితాల అనంతర పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనను తీసుకురావాలంటే లోక్ సభ ఎన్నికల్లో సాధ్యమైనన్ని సీట్లు నెగ్గి, ప్రజలకు మరోసారి తమ బలం నిరూపించాలని బీఆర్ఎస్ బాస్ భావించారు. పార్లమెంటు ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు పార్టీ సన్నద్ధమైంది. అధినేత కేసీఆర్ ఆశీస్సులతో ఎన్నికల రంగంలోకి దూకేందుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ప్రకటించిన కొందరు బీఆర్ఎస్ అభ్యర్థులు వారి పార్లమెంటు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. కేసీఆర్ ఒక్కసారి ఆదేశిస్తూ పూర్తి స్థాయిలో ప్రచారం మొదలుపెడతామని పార్టీ ఎంపీ అభ్యర్థులు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 నుంచి 14 స్థానాల్లో విజయం సాధించి అటు పార్టీ శ్రేణుల్లో ఇటు ప్రజల్లో వునరుత్తేజాన్ని తీసుకురావాలని నేతలు ప్రయత్నిస్తున్నారు.

# పేద విద్యార్థులకు పస్తులేనా?

- హాస్టల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- గత పది నెలలుగా చెల్లించని బకాయిలు
- నిర్వాహణ ఎలా సాధ్యమో పాలకులే చెప్పాలి
- ఆర్థిక శాఖామంత్రి భట్టితో బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య చర్చలు
- త్వరలో విడుదల చేస్తామని మంత్రి హామీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లుల 10 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత 10 నెలలుగా చెల్లించడం లేదన్నారు. పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 10 నెలలుగా చెల్లించడం లేదన్నారు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్ల తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా బందు చేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసే పరిస్థితి ఏర్పడింది తెలియచేసారు. దాదావు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 2సంత్సరాలుగా అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలని తెలియచేసారు. హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత 10 నెలలుగా పెండింగ్ లో యున్నాయన్నారు. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవని, సొంత భవనాలను నిర్మించాలని కోరారు.

పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందినవారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. దీనితో ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువు కోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడ సర్టిఫికేట్లు వెళ్ళ లేకపోతున్నారు. హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థులను క్లాసులకు రానివ్వడం లేదు. ఫీజులు రాకపోవడంతో చదువుకోవడం ఇబ్బందిగా తయారైందన్నారు. దీనితో విద్యార్థులు తీవ్రంగా అందోళన చెందుతున్నారు.. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను పీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని మూలంగా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మొత్తం ఫీజులు విద్యార్థులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారు. . రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం విద్యార్థులకు కూడా ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన తర్వా త విద్యార్థులకు వాపస్ ఇస్తామని అంటున్నారు. ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వటం లేదు. దీని మూలంగా విద్యార్థుల చదువు దెబ్బతింటుంది. రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు చెల్లించపోతే కాలేజీలలో లెక్చరర్స్ జీతాలు ఎలా చెల్లించాలి. కాలేజీలు ఏలా నడుపాలని కాలేజీ యాజమాన్యాలు భాద పడుతున్నారు. వెంటనే సమస్యలన్నింటినీ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కృష్ణయ్య కోరారు.

**మల్లు భట్టి విక్రమార్క హామీ**

హాస్టళ్ళ బకాయిలు నాలుగు రోజుల్లో విడుదల చేస్తామని తెలిపారు. ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యజమాన్యాలు వత్తిడి చేస్తున్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదని, కాలేజీ యాజమాన్యాలకు సూచిస్తామని తెలిపారు.

## ప్రజాశాంతి పార్టీ

# తెలంగాణ అధ్యక్షుడిగా బాబూ మోహన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజాశాంతి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ మంత్రి, సినీ నటుడు బాబూ మోహన్ ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ మేరకు ప్రకటించారు. ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ... ప్రజల కోరిక మేరకు తెలంగాణలోని మొత్తం 17 స్థానాల్లో అభ్యర్థులను నిలబెడుతున్నామని చెప్పారు. ప్రజాశాంతి పార్టీ తరవున తొలి అభ్యర్థిగా వరంగల్ స్థానానికి బాబూ మోహన్ ను ఇప్పటికే ప్రకటించామని తెలిపారు. ప్రజాశాంతి పార్టీలో బాబూ మోహన్ చేరిన తర్వాత అనేక మంది పార్టీలో చేరేందుకు వస్తున్నారని చెప్పారు. తెలంగాణలో బీజేపీకి ఓటు బ్యాంకు లేదని... అందుకే కాంగ్రెస్ లో నలుగురు ఏక్ నాథ్ షిండేలను తయారు చేసిందని కేఏ పాల్ ఎద్దేవా చేశారు. వీరిలో రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారని... మరో నేత కూడా షిండే అయ్యే అవకాశం ఉందని చెప్పారు. వందేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ మంచి నీళ్లు కూడా ఇవ్వలేదని... విద్యుత్ కోతలు కూడా మొదలయ్యాయని విమర్శించారు

## కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల

# ఆరో జాబితా విడుదల

### ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి



మరికొద్ది రోజుల్లో జరగబోయే లోక్ సభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థుల ప్రకటనలో బిజీగా మారాయి. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి. ఈ పరిణామాల మధ్య అభ్యర్థుల ప్రకటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్య నేతలు, సీనియర్ నేతలు, కొత్త నేతలు ఇలా అన్ని వర్గాలను బేస్ చేసుకుని క్యాండేట్స్ లిస్ట్ రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ ( ) పార్టీ అభ్యర్థులతో కూడిన ఆరో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో రాజస్థాన్కు నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు.రాజస్థాన్లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్సమంద్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్కు టికెట్ ఇచ్చారు. కాగా నిన్న ( ఆదివారం )నే కాంగ్రెస్ అభ్యర్థుల ఐదో జాబితాను విడుదల చేసింది.

# మాజీ మంత్రి ఎర్రబెల్లిపై సీఎం రేవంత్‌కు ఫిర్యాదు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి శరణ్ చౌదరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దయాకర్ రావు తనను అక్రమంగా నిర్బంధించి తన సమీప బంధువు విజయ్ పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజులపాటు తనను అక్రమంగా నిర్బంధించడమే కాకుండా... రూ. 50 లక్షలు ఇవ్వాలంటూ తన కుటుంబ సభ్యులను బెదిరించారని ఆరోపించారు. దీంతో తన స్నేహితుడు రూ. 50 లక్షలు వీరికి అందజేశారని, అనంతరం తనను వదిలిపెట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేశానని, అయితే ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు తన వద్దకు పోలీసులను పంపి బెదిరించడంతో ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నానని వివరించారు. ఆగస్ట్ 21, 2023న తాను ఆఫీస్‌కు వెళ్తుండగా సివిల్ దుస్తుల్లో కొందరు వ్యక్తులు తనను అడ్డగించి తాము పోలీసులమని చెప్పి సీసీఎస్‌కు తీసుకెళ్లారని వివరించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు, డీసీసీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి కొట్టారని ఫిర్యాదులో ఆయన వివరించారు. పలువురి నుంచి అక్రమంగా నగదు డిపాజిట్లు సేకరించినట్లు తనపై ఏసీపీ ఉమా మహేశ్వరరావు కేసు నమోదు చేస్తానంటూ బెదిరించారని ఈ సందర్భంగా వివరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని వ్యాపారి శరణ్ చౌదరి కోరారు.

# ఒకే రోజు రెండు రష్యా నౌకల ధ్వంసం

- ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ విభాగం ప్రకటన
- ఇప్పటికే యుద్ధంలో 20 నౌకలను నష్టపోయిన రష్యా



మాస్కో: ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నల్లసముద్ర దళంలోని రెండు కీలక నౌకలను కీవ్ దళాలు ఒకే రోజు ధ్వంసం చేశాయి. ఈ విషయాన్ని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ విభాగం ప్రకటించింది. యమాల్, అజోవ్ ల్యాండింగ్ షిప్పు పేల్చివేసినట్లు తెలిపింది. మరోవైపు యూకే రక్షణ మంత్రి గ్రాంట్ షాంప్స్ మాట్లాడుతూ ఉక్రెయిన్ చర్య చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. పుతిన్ నల్ల సముద్రం నుంచి సురక్షితంగా పోరాడే అవకాశం లేదు. 1783 నుంచి రష్యా బ్లాక్ సీ దళం నిర్వహిస్తున్నా ప్రయోజనం లేదు అని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిని ప్రపంచం తట్టుకోలేదని షాంప్స్ పేర్కొన్నారు. రష్యా దాడులను తట్టుకొనేలా కీవ్కు తాము అండగా ఉంటామన్నారు. తాజా దాడితో రష్యాకు ఇక కేవలం మూడు ల్యాండింగ్ షిప్పు మాత్రమే నల్ల సముద్రంలో మిగిలినట్లైంది. యుద్ధం మొదలు సమయంలో మాస్కో వద్ద ఇటువంటివి 13 నౌకలు ఉండేవి. మరోవైపు రష్యా నియమించిన సెవస్టపోల్ గవర్నర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ దాడిలో స్థానిక నివాస భవనాలు, రవాణా వ్యవస్థలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించవద్దని ప్రజలను కోరారు. 17 బస్సులు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఇక కీవ్ ప్రయోగించిన 10 క్షిపణులను కూల్చివేశామని చెప్పారు. యుద్ధం మొదలైన నాటి నుంచి దాదావు 20 రష్యా యుద్ధ నౌకలను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది. దీంతో ఇక్కడ ఉన్న బ్లాక్సీ దళంలోని మూడోవంతు నౌకలను ముంచేసినట్లైంది. వాస్తవానికి ఉక్రెయిన్కు అసలు నౌకాదళం అనేదే లేకుండా ఈ స్థాయిలో రష్యాకు నష్టం కలిగించడం విశేషం. ఉక్రెయిన్ దాడులను తట్టుకోలేక గతేడాది రష్యా చాలా వరకు బ్లాక్ సీ నౌకాదళాన్ని ఇతర ప్రాంతాలకు తరలించింది. సెప్టెంబర్లో సెవస్టపోల్లోని నౌకాదళ ప్రధాన స్థావరాన్ని కూడా ఉక్రెయిన్ ధ్వంసం చేసింది.

# కెసిఆర్‌కు కృతజ్ఞతలు

- సమన్వయంతో ముందుకు సాగుతా
- హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి గా సీనియర్ నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ పోటీ చేయనున్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన పేరును సోమవారం అధికారికంగా ప్రకటించారు. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న గడ్డం శ్రీనివాస్ యాదవ్ బీకాంలో పట్టభద్రులు అయ్యారు. హైందవి విద్యాసంస్థల ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. మంచి విద్యావేత్తగా గుర్తింపుని పొందారు. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ లైబ్రరీ ఛైర్మన్ గా విశేషమైన సేవలను అందించారు.అదే విధంగా గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ ఛైర్మన్ గా కూడా పనిచేస్తున్నారు. గోషామహల్ నియోజకవర్గం సీనియర్ భారత రాష్ట్ర సమితి నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది .గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో భాగంగా కార్యక్రమా లు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. రెండుసార్లు అసెంబ్లీ టికెట్ కోసం రేసులో ఉన్నారు. గత పది సంవత్సరాలుగా గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లెక్కకు మిక్కిలి నిరంతరం కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నారు. గడ్డం గంగాధర్ యాదవ్ కుమారుడు అయిన గడ్డం శ్రీనివాస్ యాదవ్ కు భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. **కేసీఆర్‌కు కృతజ్ఞతలు:** ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ భ వన్ లో మాట్లాడుతూ తనకు ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం బి ఆర్ ఎస్ టికెట్ ను కేటాయించడం పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై అధిష్టాన వర్గానికి ఉన్న నమ్మకానికి టికెట్ కేటాయి ంవు నిదర్శనమని ఆయన చెప్పారు .పార్టీ నేతలను మరియు కార్యకర్తలను మరియు ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
26 మార్చి 2024



# పురందేశ్వరిని కలిసిన మంద కృష్ణ మాదిగ




● విజయవాడలో పురందేశ్వరిని కలిసిన మంద కృష్ణ మాదిగ ● 35 డిమాండ్లతో కూడిన మెమోరాండంను అందించిన మంద కృష్ణ ● ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామన్న పురందేశ్వరి

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరిని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కలిశారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పురందేశ్వరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 35 డిమాండ్లతో కూడిన మెమోరాండంను పురందేశ్వరికి అందించారు. ఈ డిమాండ్లలో ఎస్సీ వర్గీకరణ కూడా ఉంది. ఎస్సీల సంక్షేమానికి బీజేపీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంద కృష్ణకు పురందేశ్వరి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణకు కూడా కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏపీలో ఎన్డీయేకు పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటామని ఈ సందర్భంగా పురందేశ్వరికి మంద కృష్ణ హామీ ఇచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

# హ్యాట్రిక్‌పై ఎన్డీఏ గురి

● వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న కమలనాధులు ● టికెట్ల కేటాయింపులో అనూహ్య నిర్ణయాలు ● విపక్షాల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ సంచలనాలు ● సిట్టింగ్ ఎంపీలకు టిక్కెట్ నిరాకరించిన బిజెపి అధిష్టానం



న్యూఢిల్లీ:: గతంలో కన్నా భిన్నంగా భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి మళ్ళీ రావడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నది. అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటుంది.

లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీఏ హ్యాట్రిక్ విజయానికి బీజేపీ నేతలు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ కారణంగానే అభ్యర్థుల ఎంపికలో బీజేపీ నేతలు విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో హిందుత్వ ముద్ర వేసుకుని మాటలతోనే కాలం గడపేసిన సిట్టింగ్ ఎంపీలకు బీజేపీ టిక్కెట్ ఇవ్వకపోవడం హాట్ టాపిక్ అయ్యింది.

ఇప్పుడు ఎంపీ టికెట్ కోల్పోయిన బీజేపీ హిందుత్వ వాదులు ఎవరు? అని వెలుగు చూడటం హాట్ టాపిక్ అయ్యింది. బీజేపీ తన మరో జాబితాను ప్రకటించింది, ఇందులో చాలా మంది సిట్టింగ్ ఎంపీలకు టిక్కెట్లు దక్కలేదు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగ సవరణకు అనుకూలమని బీజేపీ హైకమాండ్‌పై సంచలన వ్యాఖలు చేసిన కర్ణాటకలోని ఉత్తర కన్నడ బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డేకి బీజేపీ హైకమాండ్ హ్యాండ్ ఇచ్చింది.

బీజేపీ సిట్టింగ్ ఎంపీ అనంత కుమార్ హెగ్డేకి మాత్రమే కాదు, అదే విధంగా హిందుత్వాన్ని సమర్థించిన చాలా మంది ఎంపీలకు, నాయకులకు ఈసారి ఎంపీ టిక్కెట్లు దక్కలేదు. దీని ద్వారా బీజేపీ వ్యూహం ఏమిటి? అని కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకునే లోవు హస్తం నేతలకు బీజేపీ హైకమాండ్ ఊహించని షాక్ ఇచ్చేసింది. మైసూరు బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా, కర్ణాటక బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల్ తో పాటు హిందుత్వాన్ని సమర్థిస్తున్న పలువురు బీజేపీ ఎంపీలు ఇంటికి వెళ్లిపోయారు.

కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీలు అనంత్‌కుమార్ హెగ్డే, ప్రతాప్ సింహా, నళిన్ కుమార్ కటీల్‌లకు ఎంపీ టిక్కెట్లు దక్కలేదు. ఇతర రాష్ట్రాల్లో పరిశీలిస్తే ముఖ్యంగా సాధ్వి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కూడా బీజేపీ టిక్కెట్టు తప్పింది. ఒకవైపు పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు బీజేపీ హైకమాండ్ వీళ్లందరికీ ఎందుకు టిక్కెట్టు తప్పించింది అనే హాట్ టాపిక్ మొదలైయ్యింది. వీళ్ల విషయంలో బీజేపీ హైకమాండ్ అన్ని ఆలోచించిందని అనే విషయం వెలుగు చూసింది.

హిందుత్వం వివాదంలో చిక్కుకున్న వీళ్ల గురించి బీజేపీ మరేదైనా వ్యూహం వేసిందా? కాంగ్రెస్, దాని మిత్రపక్షాలపై బీజేపీ హైకమాండ్ వ్యూహం ఏమిటి? అని ప్రజలు ఆసక్తిగా చర్చిస్తున్నారు. కర్ణాటకలోని శివమొగ్గలో మాజీ డీసీఎం కేఎస్ ఈశ్వరప్ప ఇప్పటికే బీజేపీపై తిరుగుబాటు చేశారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇచ్చే విషయంలో ఎంపీలను ఇప్పుడు బీజేపీ ఎంపిక చేసిందని, కేవలం హిందుత్వ ముద్రతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే నాయకులను బీజేపీ పక్కన పెట్టిందని విషయమై కర్ణాటకలో హాట్ టాపిక్ అయ్యింది.

సొంత ప్రాంతాలను అభివృద్ధి చేయని సిట్టింగ్ ఎంపీలందరికీ బీజేపీ హైకమాండ్ టిక్కెట్టు తప్పించిందని స్పష్టంగా అర్థమవుతుంది. దీంతో ప్రత్యర్థి పార్టీల వ్యూహాన్ని తారుమారు చేస్తూ బీజేపీ నేతలు సరికొత్త వ్యూహాన్ని రచించారు. ఈ కారణంగానే కర్ణాటకలో పలువురు సిట్టింగ్ ఎంపీలకు టిక్కెట్టు దక్కలేదు. అలాగే అనంత్ కుమార్ హెగ్డే, ప్రతాప్ సింహా, నళిన్ కుమార్ కటీల్ టిక్కెట్లు మిస్ అయ్యాయని ఓ సీనియర్ నాయకుడు అంటున్నారు.

కర్ణాటకలోని 24 నియోజకవర్గాలకు బీజేపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. అయితే ఈ 24 నియోజకవర్గాల్లో 12 మంది సిట్టింగ్ ఎంపీలతో సహా దాదాపు 50 శాతం మందికి టిక్కెట్టు దక్కలేదు. దీంతో 2024 లోక్‌సభ ఎన్నికల రంగం మరింత రసవత్తరంగా మారుతోంది. ఎవరు ఓడిపోతారు? ఎవరు గెలుస్తారు? అనే దానికి ఓటర్ల నాడి తెలుసుకోవడానికి జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. మొత్తం మీద కర్ణాటకలో 50 శాతం సిట్టింగ్ ఎంపీలకు బీజేపీ హైకమాండ్ మంగళం పాడేయడం హాట్ టాపిక్ అయ్యింది.

# ముస్లింల భద్రతకు నాదీ బాధ్యత

● నేనున్నంతకాలం ముస్లింలకు అన్యాయం జరగదు ● రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కేంద్ర సాయం అవసరం ● ఎన్నడూ లేని విధంగా జగన్ హయాంలో ముస్లింలపై దాడులు ● ముస్లింలకు పథకాలు రద్దు చేశాడు..ఆర్థిక సాయం నిలిపేశాడు ● ముస్లింల హక్కులకు భంగం కలిగే చర్యలు ఏనాడూ తీసుకోలేదు ● టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ● కుప్పంలోని కే వీ ఆర్ మండపంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న చంద్రబాబు



కుప్పం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రంజాన్ మాసం అంతా సూర్యాస్తమయం వరకూ నీళ్లు, ఆహారం తీసుకోకుండా కఠోరమైన దీక్షను ముస్లిం సోదరులు చేపడతారు. ముస్లింలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీ. 40 ఏళ్లుగా ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఉర్దూను రెండో భాషగా చేసింది టీడీపీనే. సమైక్యరాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా చేశాను. ముస్లింలో చాలా మంది పేదలు ఉన్నారని గుర్తించిన ఎన్టీఆర్ 1985లో దేశంలోనే మొదటిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించారు. హజ్ యాత్రకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టి విమాన సదుపాయాన్ని కల్పించాం. రాష్ట్రం విడిపోయాక కడప, విజయవాడలో హజ్ హౌస్ ల నిర్మాణం చేపట్టి 90 శాతం పూర్తి చేశాం. కానీ వాటిని ఈ ప్రభుత్వం పూర్తి చేయలేదు. సమైక్య రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీని హైదరాబాద్ కు తెచ్చాం...విభజన తర్వాత కర్నూలుకూ తెచ్చాం. ఖురాన్ స్ఫూర్తితో పేద ముస్లింలైన 10 లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చాం. దుకాన్ మకాన్, దుల్హన్ పథకాలను ప్రవేశపెట్టాం. 33 వేల మందికి దుల్హన్ పథకం ద్వారా రూ.165 కోట్లు ఆర్థిక సాయం ఇచ్చిన ఏకైక పార్టీ టీడీపీ. విదేశీ విద్య కింద 527 మందిని విద్యార్థులను విదేశాలకు పంపించాం. కానీ ఈ ప్రభుత్వం ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. ఒక్క మైనారిటీ సోదరుడికైనా ఆర్థిక సాయం అందించిందా..? ఒక్క మసీదైనా కట్టారా.? ఆఖరికి మరమ్మతులకు కూడా డబ్బులు ఇవ్వలేదు. నాడు నేను రూ.3 లక్షల రుణం ఇచ్చి రూ.లక్ష సబ్సీడీ ఇచ్చా. ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం ఇచ్చింది టీడీపీనే. కానీ 6 నెలలుగా ఈ ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వడం లేదు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించడంతో ఆత్మహత్య చేసుకుంది. ఎమ్మిగనూరులో హాజీరాబీ అనే ముస్లిం యువతిని కొందరు వైసీపీ గూండాలు అత్యాచారం చేసి చంపేస్తే పట్టించుకోలేదు. వి.కోటలో చదువుల తల్లి మిస్బా బాగా చదువుతుంది...కానీ వైసీపీ నేత కూతురు సెకెండ్ వస్తోందని మిస్బాకు టీసీ ఇవ్వడంతో ప్రాణాలు వదిలిపెట్టింది. ముస్లిం ఆడబిడ్డ బాగా చదువుకుంటే మనసు ఒప్పలేని దుర్మార్గులు వీళ్ళు. కళ్యాణదుర్గంలో చాపిరి గ్రామంలో యువతిని మోసం చేసి చంపి నందిలో పడేశారు. దాచేపల్లిలో అలీషా మద్యం అమ్ముతున్నాడని నింద వేసి కొట్టి చంపేశారు. కడపలో అక్బర్ బాషాకు చెందిన భూమిని కబ్జా చేయడంతో ఆత్మహత్యకు యత్నించాడు. ముస్లిం యువకులపై పుంగనూరులో కేసులు పెట్టి 12 మందిని జైలుకు పంపారు. మసీదును కబ్జా చేస్తున్నారని పోరాడినందుకు నరసరావుపేటలో ఇబ్రహీంను నరికి చంపారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా.? 45 ఏళ్ల ట్రాక్ రికార్డు ఉన్న పార్టీ టీడీపీ. ఎన్డీయేలో ఉన్నప్పుడు కూడా గతంలో మీ హక్కులకు భంగం కలిగే చర్యలు ఏనాడూ చేయలేదు. మీ పిల్లల అభివృద్ధి కోసం కృషి చేశాం. పార్లమెంట్ లో అన్ని చట్టాలకు వైసీపీ ముందుండి మద్దతు ఇచ్చింది. రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం ఉంది..అందరిపై దాడులు చేస్తున్నారు..అందుకే నేను, పవన్ ఆలోచించి బీజేపీ ముందుకు రావడంతో పొత్తు పెట్టుకున్నాం. ముస్లింలకూ పనులు కావాలన్నా...అభివృద్ధి చెందాలన్నా కేంద్ర ప్రభుత్వ సాయం కావాలి...అందుకే పొత్తు పెట్టుకున్నాం తప్ప మరో కారణం కాదు. 3 పార్టీలు రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తు పెట్టుకున్నాయి. నేను సీఎంగా ఉన్నంత కాలం మీకు అన్యాయం జరగదు. దుర్మార్గ ప్రభుత్వం వస్తే మీకూ భవిష్యత్తు ఉండదు. ముస్లింలు, క్రిస్టియన్లు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుంది. అందరినీ సమానంగా చూసి, అందరికీ సంక్షేమాన్ని అందించే ఏకైక పార్టీ టీడీపీ. ప్రతి ఒక్కరికీ న్యాయం జరగలాన్నదే నా తపన. ముస్లింలకు ఏం కావాలన్నా నేను ముందుంటా. ముస్లిం సోదరులు ఏదీ మనసులో పెట్టుకోకుండా ముందుకు రావాలి. ముస్లింల భద్రతకు నాది బాధ్యత అన్నారు.

# బిజెపి నేతను సైతం వదలని బిఆర్ఎస్ ప్రభుత్వం



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: ఫోన్ టాపింగ్ లతో కాంగ్రెస్ నేతలను టార్గెట్ చేయడంతో పాటు బిజెపి నేతలను సైతం పోలీస్ అధికారులతో వేధించిన సంఘటన ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తోంది. భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తూ పలువురు బిజెపి నేతలను గత ప్రభుత్వ హాయంలో పోలీసు అధికారులను వినియోగించుకొని ఇబ్బందులకు గురిచేసి ఆ అప్రతిష్ట మూటగట్టుకుంది. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బి ఎల్ సంతోష్ నుండి మొదలుకొని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేవల్లి శరన్ చౌదరి వరకు అధికారాన్ని ఉపయోగించుకొని పోలీసులతో బెదిరించిన సంఘటనలు ఒక్కొక్కటి బయటపడుతుంది. బిఎల్ సంతోష్ ను మొయినాబాద్ ఫామ్ హౌస్ కేసులో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని కేసు పెట్టి ఇబ్బందులు పెడితే వడ్డేవల్లి శరన్ చౌదరిని అక్రమ కేసులో ఇరికించి చిత్రహింసలు పెట్టి 50 లక్షల రూపాయలు తీసుకొని ఇబ్బందులు పెడితే ఆయన విదేశాలకు వెళ్లిపోయిన సంఘటన తెరపైకి వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ఏఎస్పీ ప్రణీత్ రావును అరెస్టు చేసి విచారించడంతో తీగ లాగితే డొంక కదిలిన చందంగా అసలు విషయాలు బయటపడుతున్నాయి. వివరాల్లోకి వెళితే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి చరణ్ చౌదరి జాతీయ భావాలు ఉన్న నేపథ్యంతో దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి రాజకీయ అరంగేట్రం చేసిన తెలిసింది. ఆయన బిజెపిలో చేరిన అనతి కాలంలోనే బిజెపి రాష్ట్ర కార్యవర్గ పదవిని అప్పగించింది అధిష్టానం. అయితే కూకట్ పల్లి నియోజకవర్గ కేంద్రంగా ఆయన పనిచేస్తూ భారతీయ జనతా పార్టీ అగ్ర నేతలు నరేంద్ర మోడీ అమిత్ షా, జెపి నడ్డాలాంటి అగ్ర నేతల సమావేశాలకు వేలాది మదిని తరలించి భారత రాష్ట్ర సమితికి కొరకరాని కోయగా మారారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో టాస్క్ ఫోర్స్ డిసిపి, సిసిఎస్ ఎసిపిలు వేధించారని సీఎం రేవంత్ రెడ్డికి వడ్డేవల్లి శరన్ చౌదరి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తనను అక్రమంగా నిర్భంధించి అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు పేర ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించారని, మరో 50 లక్షల నగదును తీసుకున్నారంటూ బంజారాహిల్స్ లో ఉండే వ్యాపారి శరన్ చౌదరి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. 2023, ఆగస్ట్ 21న తాను కార్యాలయానికి వెళుతుండగా సివిల్ దుస్తుల్లో వచ్చి అడ్డుకున్న కొందరు తాము పోలీసులమని చెప్పి సీసీఎస్ కు తీసుకెళ్లారు. సిసిఎస్ ఏసీపి ఉమా మహేశ్వర్ రావు తాను పలువురి నుంచి అక్రమంగా డిపాజిట్ లు సేకరించినట్టు కేసు నమోదుచేసి బెదిరించారు. అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, డీసీపీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. బలవంతంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు విజయ్ పేరు మీద ఇల్లును రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలిపారు. రెండు రోజులపాటు అక్రమంగా నిర్బంధించి తన కుటుంబ సభ్యులను 50 లక్షలు ఇవ్వాలని బెదిరించి తన స్నేహితుడు 50 ఇచ్చిన తర్వాత వదిలి పెట్టినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై తాను హైకోర్టులో రిట్ పిటిషన్ వెయ్యగా ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు పోలీసులను తన వద్దకు పంపి బెదిరించి పిటిషన్ ను ఉపసంహరించుకునేలా చేశారని ఫిర్యాదులు సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. దీనిపై పూర్తి విచారణ జరిపించి న్యాయం చెయ్యాలని సీఎంను కోరారు. బాధిత వడ్డేవల్లి శరన్ చౌదరి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడినై తాను భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తున్న తనను బిఆర్ఎస్ ప్రభుత్వం టార్గెట్ చేసి తనకు సంబంధం లేని కేసులో ఇరికించి వేధిం చారని పేర్కొ న్నారు. అవినీతి అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విచారణలు హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. భవిష్యత్తులో తాను సైతం తనను టార్గెట్ చేసి, మోసం చేసిన విధంగా వివరించిన అధికారులపై న్యాయపోరాటం చేస్తానని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ పై తరచు విమర్శలు చేస్తున్నప్పటికీ తమ బిజెపి నేతపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ బిజెపి ఒకటేనని విమర్శిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రకు శ్రీకారం

● ఎన్నికలకు సన్నద్ధం చేసేలా సీఎం జగన్ దిశా నిర్దేశం ● క్లీన్ స్వీపే లక్ష్యంగా అడుగులు ● 27న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రచార భేరి



గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు, మరోసారి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుని అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 27న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ నుంచి ప్రచార భేరి మోగించనున్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించి ఎన్నికల సంగ్రామానికి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు దాదాపు 21 రోజులపాటు బస్సు యాత్ర కొనసాగనుంది. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి సిద్ధం సభలు నిర్వహించిన నాలుగు జిల్లాలు (విశాఖపట్నం, ఏలూరు, అనంతపురం, బాపట్ల) మినహా మిగతా జిల్లాల్లో బస్సు యాత్ర జరగనుంది. ప్రతి రోజూ ఒక పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బస్సు యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో ఉదయం పూట వివిధ వర్గాలు, రంగాల ప్రజలతో సీఎం జగన్ సమావేశమవుతారు. ప్రభుత్వ పనితీరును మరింతగా మెరుగు పర్చుకోవడానికి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. కొందరు పార్టీ కార్యకర్తలను, అభిమానులను కూడా కలుస్తారు. సాయంత్రం పార్లమెంట్ నియోజకవర్గంలో బహిరంగ సభ ఉంటుంది. ఈనెల 27న ఇడుపులపాయలో కార్యక్రమం ప్రారంభించిన తర్వాత వీరవునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా సీఎం జగన్ ప్రొద్దుటూరుకు చేరుకోనున్నారు. ఎర్రగుంట్ల రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద సీఎం జగన్ విడిది చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీకన్యకా పరమేశ్వరి సర్కిల్, సినీ హబ్, ఆర్టీసీ బస్టాండ్, శివాలయం వీధి, రాజీవ్ సర్కిల్, కొర్రపాడు రోడ్డు మీదుగా బస్సు యాత్ర జరగనుంది. ఐదు గంటలకు పొట్టిపాడు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగించనున్నారు. ఇందు కోసం సభ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నారు.

మార్చి 27 బస్సుయాత్ర షెడ్యూల్ : బుధవారం ఉదయం 10:56 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుండి కడపకు సీఎం జగన్. 12:20కి ఇడుపులపాయ చేరుకోనున్న సీఎం జగన్. మధ్యాహ్నం 1 నుండి 1:20 వరకు వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొననున్న జగన్. 1:30కి బస్సుయాత్ర ప్రారంభం. వేంపల్లి, వి.ఎన్.పల్లి, యర్రగుంట్ల మీదుగా ప్రొద్దుటూరు చేరుకోనున్న బస్సుయాత్ర. సాయంత్రం 4 గంటలకు ప్రొద్దుటూరులో బహిరంగ సభలో పాల్గొననున్న వైఎస్ జగన్‌అ. నంతరం దువ్వూరు, చాగలమర్రి మీదుగా ఆళ్లగడ్డ చేరుకోనున్న వైఎస్ జగన్. ఆ రాత్రి ఆళ్లగడ్డలోనే వైసీపి అధినేతబస చేయనున్నారు.

ఫుల్ జోష్‌లో పార్టీ శ్రేణులు : బస్సు యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు సీఎం జగన్ పూర్తిగా ప్రజలతో మమేకం కానున్నారు. యాత్రలోనే ఎక్కడికక్కడ విడిది చేయనున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామని చెబుతూ ప్రతి ఇంటికీ మేలు చేశామని వివరించనున్నారు. గత 58 నెలల్లో డీబీటీ రూపంలో 2.70 లక్షల కోట్లు, నాన్ డీబీటీ రూపంలో రూ.1.79 లక్షల కోట్లు వెరసి రూ.4.49 లక్షల కోట్ల ప్రయోజనాన్ని 87 శాతం కుటుంబాలకు చేకూర్చారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలువలంటీర్ల వ్యవస్థ, జిల్లాల వునర్ వ్యవస్థీకరణ ద్వారా గుమ్మం వద్దకే ప్రజలకు ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. చేసిన మంచిని ప్రతి ఇంటా వివరించి ఆశీర్వాదం తీసుకోవడానికి చేపట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గత 58 నెలల పాలనలో వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రతి నియోజవకర్గం, ప్రతి గ్రామం, ప్రతి ఇంటా కనిపిస్తున్నప్పుడు 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించడం సుసాధ్యమేనని సీఎం జగన్.. శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ భీమిలి, దెందులూరు, రాప్తాడు, మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభలకు సముద్రంతో పోటీ పడుతూ జనం హాజరయ్యారు. రాప్తాడు, మేదరమెట్ల సభలు రాష్ట్ర చరిత్రలో అతి పెద్ద ప్రజా సభలుగా నిలిచాయి. ఎన్నికలకు ముందే వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సిద్ధం సభల్లో కళ్లకు కట్టినట్లు కన్పించడంతో పార్టీ శ్రేణులు కదనోత్సాహంతో కదం తొక్కుతున్నాయి.

క్లీన్ స్వీపే లక్ష్యంగా అడుగులు : టీడీపీజనసేనబీజేపీ శ్రేణులు నైతిక స్థైర్యం కోల్పోయి కకావికలమైతే వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది. ఈ దశలో సీఎం జగన్ బస్సు యాత్ర వారిలో మరింత ఉత్సాహాన్ని నింపనుంది. క్లీన్ స్వీప్ లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు ముందుకు వేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులను మేం సిద్ధం..మా బూత్ సిద్ధం.. ఎన్నికల సమరానికి మేమంతా సిద్ధం పేరుతో గ్రామ స్థాయి నుంచి మరింత పటిష్టంగా ఎన్నికలకు సన్నద్ధం చేసేలా సీఎం జగన్ దిశా నిర్దేశం చేస్తారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదల కానున్న నేపథ్యంలో, ఆలోగా తొలి దశ ప్రచారంగా బస్సు యాత్ర పూర్తి చేయాలని నిర్ణయించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక మలి విడత ప్రచారాన్ని చేపట్టనున్నారు.

## సుబ్బారావు కుటుంబానిది ప్రభుత్వ హత్యే



ఒంటిమిట్ట, సూర్య బ్యూరో ప్రతినిధి : వైయస్ఆర్ జిల్లా కొత్త మాధవరంలో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబాన్ని సోమవారం టీడీపీ బృందం పరామర్శించింది. ఆర్థిక బాధలతో, వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇది ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. వారసత్వంగా వచ్చిన ఆస్తి పత్రాలను ఎమ్మార్వో కార్యాలయంలో తారుమారు చేశారు. జగన్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని బలహీన వర్గాలపై కుట్ర చేస్తోంది. సామాన్యుల ఆస్తులకు భద్రత లేదు. సుబ్బారావు కుటుంబ ఆత్మహత్యపై అధికారులెవరూ స్పందించలేదు. కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ నిధులు సుబ్బారావు ఖాతాలో పడ్డాయి. ఆ భూమి సుబ్బారావు కుటుంబానిదే అనేందుకు ఇదే నిదర్శనం. తెదేపా కూటమి అధికారంలోకి రాగానే ఆ భూమిని ఆయన పెద్ద కూతురుకు అప్పగిస్తాం. చేనేత వృత్తుల వారికి భరోసా ఇస్తామని నమ్మించి వైకాపా ప్రభుత్వం మోసం చేసింది. కేంద్రం నుంచి రావాల్సిన ప్రోత్సాహకాలు అందకుండా చేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 55 ఏళ్లు నిండిన ప్రతి బీసీ సోదరుడికి ప్రతి నెలా రూ.4 వేల పింఛను అందజేస్తామని రవీంద్ర తెలిపారు. సుబ్బారావు పెద్ద కుమార్తె నిత్యతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ ఆమెకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. టీడీపీ తరవున ఎక్స్‌గ్రేషియా కింద రూ.10 లక్షలు అందజేశారు. ఇప్పటికే నిత్య స్థిరపడటానికి, పెళ్లి చేసే వరకు తాను బాధ్యతలు తీసుకుంటానని టీడీపీ అధినేత చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## బస్సు యాత్రను క్షమాపణ యాత్రగా మార్చాలి



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఐదేళ్లుగా గడప దాటి బయటకు రాని ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఇప్పుడు బస్సు యాత్ర అంటూ ప్రజల్లోకి వెళ్లే కనీస అర్హత లేదని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బస్సు యాత్రకు వెళ్లే ముందు ప్రజల నుండి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుతున్నాం. ప్రజల అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాలన్నారు. పాదయాత్రలో, ఎన్నికల మేనిఫెస్టోలో దాదావు 730కి పైగా హామీలిచ్చారని, ఆ హామీల్లో ఎన్ని నెరవేర్చారో సమాధానం చెప్పాలన్నారు. 730 హామీలిచ్చిన జగన్మోహన్ రెడ్డి అందులో 85శాతం అంటే 631కి పైగా హామీలు అమలు చేయలేదని, మరోసారి హామీల పేరుతో మోసం చేయడానికి సిద్ధమా? మరోసారి మాయ చేసేందుకు సిద్ధమా అని అడుగుతున్నామన్నారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రజల్ని హామీల పేరుతో దగా చేసినందుకు తక్షణమే ఈ బస్సు యాత్రకు క్షమాపణ యాత్రగా పేరు మార్చాలని, ప్రజల్ని క్షమాపణ అడిగిన తర్వాతే బస్సు యాత్ర ప్రారంభించాలన్నారు. అలా కాదు..నవ్విపోదురుగాక నాకేమిటి సిగ్గు అనుకుంటే ఎవరేం చేయలేరని వర్ల రామయ్య ఎద్దేవా చేశారు.

## అన్నయ్యలా అండగా ఉంటా..చదివిస్తా



మంగళగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ ల్యాండ్ మాఫియా అకృత్యాలకు చేనేతవర్గానికి చెందిన సుబ్బారావు కుటుంబం బలైపోయింది. వారి అమ్మాయి నిత్య అనాథగా మిగిలింది. టిడిపి అధినేత చంద్రబాబు ఆ అమ్మాయికి అండగా నిలుస్తామని ఇదివరకే ప్రకటించారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో బృందం సోమవారం రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చేరుకుని నిత్యని పరామర్శించారు. ఈ సందర్భంగా నిత్యని ఫోన్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పరామర్శించారు. వైసీపీ నేతల భూదాహానికి బలైన మీ కుటుంబాన్ని తిరిగి తీసుకురాలేనని, అండగా నిలిచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సొంత అన్నయ్యలా ఎంత వరకైనా తానే చదివిస్తానని హామీ ఇచ్చారు. అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, తెలుగుదేశం పార్టీలో కుటుంబసభ్యురాలిగా మీ బాగోగులన్నీ చూసుకుంటామని నిత్యకు ధైర్యం చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీవారి దివ్య రథోత్సవం వైభవంగా సాగింది. యువనేత నారా లోకేష్ సోమవారం మధ్యాహ్నం శ్రీవారి రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగారు. శ్రీమాన్ మాడభూషి వేదాంతాచార్యులు నేతృత్వాన సాగిన ఈ ఉత్సవంలో నమో లక్ష్మీ నారసింహ నామస్మరణతో మంగళగిరి వీధులు హోరెత్తాయి. భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా సాగిన స్వామివారి రథోత్సవంలో భక్తి పారవశ్యం పొంగిపొర్లింది. వివిధ రకాల పుష్పాలు, మామిడి, అరటి తోరణాలతో దివ్యరథాన్ని శోభాయమానంగా అలంకరించారు. స్వస్తి శ్రీ చాంద్రమానేన శోభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధపౌర్ణమి సందర్భంగా కన్నుల పండువగా సాగిన ఈ రథోత్సవంలో రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేసిన మంగళగిరి పద్మశాలీయ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథచక్ర బృందం కమిటీ సభ్యులను యువనేత లోకేష్ అభినందించారు.

## కలవపూడి శివ వెంటే మేము



ఆకివీడు : ఆకివీడు నగర పంచాయతీకి చెందిన తెలగపాముల వారు స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి శివరామరాజు అంటే నడుస్తామంటూ. సుమారు 100 మంది సోమవారం భీమవరంలోని శివ కార్యాలయం వద్దకు చేరుకుని. కలవపూడి శివకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా శివకు మద్దతు తెలిపి ఆయన గెలువు కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జై శివన్న, రావాల శివ కావాలి శివ, శివ నాయకత్వం వర్ధిల్లాలి అంటూపెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కలవపూడి శివ వారితో కలిసి భోజనం చేసి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## భూమి లేకుంటే పీఎం కిసాన్ ఎందుకొస్తుంది?

ఒంటిమిట్ట, సూర్య బ్యూరో ప్రతినిధి : భూ సమస్య కారణంగా ఆత్మహత్య చేసుకున్నవారిపై అభాండాలు వేయడం హేయమైన చర్య అని తెదేపా నేత, కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ అన్నారు. వైయస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ నెల 23న తెల్లవారుజామున కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. తమ భూమి రికార్డులను రెవెన్యూ అధికారులు వేరే వాళ్ల పేరుపై మార్చారని చేనేత కార్మికుడు సుబ్బారావు రైలు కిందపడి తనువు చాలించారు. ఆయన భార్య పద్మావతి, కుమార్తె వినయ ఇంట్లో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో సుబ్బారావు పెద్ద కుమార్తెను సంజీవ్ పరామర్శించి మాట్లాడారు. ముగ్గురు చనిపోవడానికి కారణమైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. డబ్బుకు ఆశపడి సుబ్బారావుకు చెందిన భూమిని కట్టా శ్రావణి పేరు మీదికి మార్చారు. ఆయన 8 ఏళ్లు ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. అతడి పేరు మీద భూమి లేదని పోలీసులు చెప్పడం విడ్డూరం. భూమి లేకుంటే పీఎం కిసాన్ పెట్టుబడి సహాయం ఎందుకొస్తుంది? వైసీపీ నేతలకు భయపడి అధికారులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని సంజీవ్ కుమార్ అన్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
మంగళవారం
26 మార్చి 2024




# అద్దెకు అమ్మ గర్భం

## దేశంలో పెరుగుతున్న 'సరోగసీ' మారిన నిబంధనలతో మరింత ఆసరా

పిల్లలు లేని వారికి ఆ బాధ ఏంటో తెలుస్తుంది. వేల కోట్ల ఆస్తిపాస్తులున్నా, పిల్లలు లేకపోతే, ఎంత సంపాదన ఉన్నా వృథా అన్న భావనలో చాలా మంది ఉంటారు. అది నిజం కూడా. మాతృత్వంలోని మాధుర్యం మరెందులోనూ ఉండదు. అమ్మా అని పిలిపించుకోవడంలోని ఆనందం మరే పిలుపులోనూ దక్కదు. అందుకే గర్భధారణను కడుపు పండింది అని ఎంతో పూజ్యనీయ భావంతో పిలుస్తారు. ఇక ఎప్పటికీ పిల్లలు పుట్టరని వైద్యులు తేల్చి చెబితే...అలాంటి వారికి సరోగసి రూపంలో తల్లి దండ్రులు అయ్యే సువర్ణావకాశాన్ని వైద్య రంగంలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం కల్పిస్తోంది. దాన్నే వైద్య పరిభాషలో సరోగసీ అంటారు. సరోగసీనే తెలుగులో అద్దె గర్భం అని పిలుస్తారు. సరోగసీ ద్వారా పిల్లలను పొందాలనుకునే విధానాన్ని సరళతరం చేస్తూనే కొన్ని నిబంధనలలో మార్పులు తీసుకువస్తూ కేంద్రం ఓ చట్టాన్ని కూడా తీసుకువచ్చింది.

అద్దె గర్భం లేదా సరోగసి. ఈ విధానం ద్వారా పిల్లలు లేని తల్లులు మరో స్త్రీ ద్వారా (అద్దెగర్భం) ద్వారా పిల్లల్ని కనడం. అయితే, ఈ విధానం జరిగే కాన్పుల సంఖ్య ఇటీవలి కాలంలో ఎక్కువైపోయాయి. ముఖ్యంగా.. కోటీశ్వరులు, సెలబ్రెటి మహిళల్లో పెక్కుమంది ఈ విధానం ద్వారా తల్లులు అయ్యేందుకు ఆసక్తి చూపుతున్నారు.భారతదేశంలో ప్రస్తుతం అద్దె గర్భానికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ అద్దె గర్భాన్ని ఆంగ్లంలో సరోగసీ అంటారు.





### అసలు అద్దె గర్భం ( సరోగసీ ) అంటే ఏమిటి ?

ఎప్పుడైతే ఒక జంట పిల్లలను కావాలని అనుకుంటారో, కానీ ఆ సందర్భంలో వాళ్ళకి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువగా ఉండవచ్చు. అందుకు కారణం తల్లి తండ్రులు ఇద్దరికీ లేదా ఎవరో ఒకరికి పిల్లలను కనే సామర్థ్యం లేకపోవచ్చు. ఈ సరోగసీ అనే పద్ధతిలో తండ్రి యొక్క వీర్యాన్ని వేరొక స్త్రీలోకి చొప్పించడం జరుగుతుంది. ఆ మహిళ తొమ్మిది నెలల పాటు బిడ్డని మోసి కన్న తర్వాత, ఆ బిడ్డని ఆ జంటకు ఇవ్వడం జరుగుతుంది. సంప్రదాయ బద్దంగా జరిగే అద్దె గర్భం ప్రక్రియ అంటే ఇదే. సరోగసీ ని వేరొక రకంగా కూడా చేయడం జరుగుతుంది. అది ఎలా అంటే స్త్రీలలో ఉండే అండాలను, పురుషుల్లో ఉండే వీర్యం ద్వారా ఫలదీకరణం చేసిన తర్వాత, ఆ పిండాన్ని అద్దె గర్భం మహిళ గర్భాశయంలోకి పంపడం జరుగుతుంది. అలా ఆ మహిళ బిడ్డను మోసి మరియు కన్న తర్వాత ఆ జంటకు ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంలో స్త్రీల యొక్క జీవ సంబంధమైన బిడ్డ మాత్రమే పుట్టడం జరుగుతుంది. ఎందుకంటే, ఆమె యొక్క అండాలను వాడారు కాబట్టి.

### ఎందుకు ఆశ్రయిస్తున్నారు

ఈమధ్య కాలంలో చాలామంది సరోగసీ అనే విధానాన్ని ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. అందుకు వివిధ కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా సెలెబ్రిటీలు, వినోదరంగానికి చెందిన వారు ఈ పద్ధతులను ఎక్కువగా అనుసరిస్తున్నారు. సౌందర్యానికి సంబంధించిన కారణాలు లేదా సమయం లేకపోవడం వల్ల ఇలా చేస్తున్నారని నిపుణులు భావిస్తున్నారు. వీటికి తోడు కొన్ని వైద్యపరమైన సమస్యల వల్ల కూడా ఇలా చేస్తున్నారని తెలుస్తోంది. అవి ఏమిటంటే... గర్భాశయంలో ఇన్ఫెక్షన్ సోకడం గర్భాశయం లేకపోవడం లేదా హైస్ట్రెక్టమీ ద్వారా గర్భాశయాన్ని తీసివేసి ఉండవచ్చు. తరచూ గర్భస్రావం అవడం ఐ వి ఎఫ్ పద్ధతి మాటిమాటికి విఫలం అవడం వీటికి తోడు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడం లేదా తల్లికి గుండె సంబంధిత వ్యాధులు ఉండటం. ఇలా వివిధ కారణాల ద్వారా సరోగసీ ని ఆశ్రయిస్తున్నారు.

### బిడ్డను మోసే అమ్మని ఎలా?

బిడ్డను మోసే అమ్మని ఎంచుకోవడం అనేది చాలా ముఖ్యమైన విషయం. ఎందుకంటే, ఆమె చాలా ఆరోగ్యవంతంగా ఉండాలి మరియు దృఢంగా ఉండాలి. వీటికి తోడు మరెన్నో విషయాలను కూడా ఆమె గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. బిడ్డను మోసే తల్లిని ఎంచుకొనే విషయంలో కొన్ని విషయాలను ఖచ్చితంగా దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ అద్దె అమ్మలు ఎవరైతే ఉన్నారో వారి వయస్సు 21 నుండి 40 లోపు ఉండేలా చూసుకోవాలి. ఏ స్త్రీ అయినా తన గర్భాన్ని మూడు సార్లకు మించి అద్దెకు ఇవ్వకూడదు. గర్భాన్ని అద్దెకు ఇచ్చే మహి ళలు ఎవరైతే ఉన్నారో వారికి ఆరోగ్యపరమైన పరీక్షలన్నీ చేయాల్సిన అవసరం ఉంది. వీటిల్లో ముఖ్యంగా గుండె సంబంధిత పరీక్షలు, చక్కెర స్థాయిలు మరియు వంశపారంపర్యంగా ఏవైనా వ్యాధులు మొదలగునవి ఉన్నాయా అనే విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి. మానసికపరంగా ఏవైనా అనారోగ్యసమస్యలు ఉన్నాయా అనే విషయం కూడా తెలుసుకోవాలి. ఎవరైతే గర్భాన్ని అద్దెకు ఇవ్వాలనుకుంటారో వారు అంతకు మునుపే ఒక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చి ఉండాలి.

### బాలీవుడ్ సెలెబ్రిటీలు

ముఖ్యంగా బాలీవుడ్ సెలెబ్రిటీలు ఈ అద్దె గర్భాల విధానాన్ని ఎక్కువగా ఆశ్ర యిసున్నారు. తుషార్ కపూర్ నుండి మొదలుపెడితే షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, కరణ్ జోహార్ వరకు ఇలా చాలా మంది తమ కుటుంబాలను వృద్ధి చేసుకోవడానికి అద్దె గర్భాన్ని ఆశ్రయించారు. బాలీవుడ్‌లో తన నటనా ప్రస్థానాన్ని ప్రారంభించి ఆనతికాలంలో ఎంతో క్రేజ్ ని సంపాదిం చుకున్న తారల్లో సన్నీ లియోన్ కూడా ఒకరు. ఈమె కూడా ఈమధ్యనే అద్దె గర్భం ద్వారా ఇద్దరు కవలలను పుట్టించుకుంది. ఆ విషయాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ ఎంతో అందాన్ని వ్యక్తం చేసింది. అప్పుడే పుట్టిన కవలపిల్లలకు అషేర్ మరియు నోహ్ అనే పేర్లు పెట్టింది. ఈ విషయాలన్నింటిని సామజిక మాధ్యమాల్లో పంచుకొని, తన పిల్లల గురించి చెబుతూ అంతులేని ఉత్సాహాన్ని వ్యక్తపరిచింది.

### చట్టపరమైన హోదా

2006 లో సరోగసీ కి సంబంధించి ఒక రెగులేషన్ బిల్లుని ఆమోదించడం జరిగింది. దీంతో భారతదేశములో ఇది చట్టపరమైనదిగా మనుగడలోకి వచ్చింది. దీని ప్రకారంగా విదేశీయులు, ఒంటరిగా ఉన్న తల్లిదండ్రులు, ఒకే లింగం ఉన్న జంటలు, పెళ్లిచేసుకోని జంటలు వీళ్ళందరూ ఈ సరోగసీ విధానానికి అర్హులు కాదని, ఎటువంటి పరిస్థితుల్లో వీరు సరోగసీ విధానాన్ని అవలంభించకూడదని చట్టంలో పేర్కొనబడింది.నిస్సహాయులైన అద్దెగర్భం తల్లులు, మరొకరి కోసం వారు జన్మనిచ్చే పిల్లలు దోపిడీకి గురికాకుండా చూస్తుంది. మానవ పిండాల, పరిణిత బీజకణాల అమ్మకాలు–కొనుగోళ్లను నిషేధిస్తుంది. నిర్దిష్ట విధివిధానాలు, షరతులకు అనుగుణంగా నిస్సంతులైన దంపతుల కోసం సంతాన ప్రాప్తికి అవసరమైన మేర నైతిక తోడ్పాటునిస్తుంది. దీనివల్ల నిస్సంతులైన భారత వివాహిత దంపతులెవరైనా లబ్ధి పొందే వీలుంటుంది. అలాగే అద్దెగర్భం తల్లి, ఆమె జన్మనిచ్చే పిల్లల హక్కులకు సంపూర్ణ రక్షణ లభిస్తుంది. ఈ బిల్లు జమ్ముకశ్మీర్ రాష్ట్రం మినహా భారత దేశమంతటికీ వర్తిస్తుంది.

**– సత్య గోపాల్, హైదరాబాద్**

## రెగ్యులేషన్ చట్టం ప్రధానాంశాలు

- ఒంటరి వ్యక్తి(స్త్రీ లేదా పురుషుడు), ప్రవాస భారతీయులు, విదేశీయులు, స్వలింగ సంపర్కులు, సహజీవనం చేసే దంపతులు సరోగసి ద్వారా సంతానం పొందడాన్ని నిషేధించారు.
- వ్యాపార దృక్పథంతో గర్భధారణలు ధరించి భారీగా లబ్దిపొందాలని చూసే సరోగసి విధానం నిషేధించింది.
- సరోగసి ద్వారా సంతానం పొందాలనుకునే దంపతులకు వివాహ వయసు 5 సంవత్సరాలు పూర్తి కావాలి.
- అద్దె గర్భం ద్వారా పిల్లలను కనాలని అనుకొనే దంపతులు ఇరువురిలో ఒకరికి ఇక భవిష్యత్తులో పిల్లలు పుట్టరనే ధృవ పత్రాన్ని సమర్పించాలి.
- అద్దెగర్భం ద్వారా బిడ్డను పొందాలనుకొనే తల్లిదండ్రులు వారి సమీప బంధువునే అద్దె గర్భం కోసం ఆశ్రయించాలి.
- ఒకసారి కంటే ఎక్కువ సార్లు ఒక మహిళను సరోగసికి అనుమతించరు.
- అద్దె గర్భంతో పొందిన పిల్లల్ని వదిలేయడం, లాభాపేక్షతో అద్దెగర్భాన్ని ఎంచుకోవడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే రూ.10 లక్షల జరిమానా, 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు.
- అద్దె గర్భం ద్వారా సంతానం కోరుకొనే దంపతుల్లో మహిళ వయసు 23 నుంచి 50, పురుషుని వయసు 26 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.
- సొంత పిల్లలు, దత్తత తీసుకొన్న పిల్లలకు ఉన్న ఆస్థి హక్కులన్నీ సరోగసి ద్వారా పుట్టిన బిడ్డకూ లభిస్తాయి.
- 25 సంవత్సరాల వరకు అద్దె గర్భం, కాన్పుల వివరాలను ఆసుపత్రులు భద్రపరచాలి.
- ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించడానికి ఈ వివరాలను ఉపయోగించుకోవాలి.
- కేంద్ర, ప్రాంత, కేంద్రపాలిత స్థాయుల్లో అద్దెగర్భంపై మండలిని ఏర్పాటు చేయాలి.
- సరోగసి ద్వారా సంతానం కోరుకునే దంపతులకు ఆ బిడ్డ మొదటిదై ఉండాలి. ఆ బిడ్డకు మునువు సహజ శిశువుగాని, దత్తత పిల్లలు కాని ఉండకూడదు.
- సరోగసి వ్యాపారపూరితమైనది కాక నిస్వార్థమైన అమ్మతనం గొప్పతనాన్ని చాటేదై ఉండాలి. సరోగేట్ తల్లికి చెందిన వైద్య ఖర్చులు మాత్రమే భరించాలి.







# హార్దిక్ చేసిన ఆ తప్పిదానికే ముంబై ఓటమి

ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యను మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ దారుణంగా విమర్శించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్వార్థంతో హార్దిక్ తీసుకున్న నిర్ణయాలే ముంబై ఇండియన్స్ ఓటమికి కారణమయ్యాయని అన్నాడు. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం రాత్ర జరిగిన మ్యాచ్‌లో గుజరాత్‌పై ముంబై ఆరు పరుగుల తేడాతో పరాజయం పాలైన సంగతి తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (45; 39 బంతుల్లో), కెప్టెన్ శుభ్మన్ గిల్ (31; 22 బంతుల్లో) రాణించారు.

కానీ ఫేవరేట్గా ఉన్న ముంబై విజయతీరాలకు చేరలేకపోయింది. దీనిపై ఇర్ఫాన్ పఠాన్ విశ్లేషిస్తూ హార్దిక్ నిర్ణయాలను తప్పుపట్టాడు. ఆటకు చాలా కాలం దూరమవ్వడం, రషీద్ ఖాన్ను ఎదుర్కోలేక హార్దిక్ కావాలనే ఆలస్యంగా బ్యాటింగ్కు వెళ్లాడని ఇర్ఫాన్ అన్నాడు. అలాగే బుమ్రాను కాదని హార్దిక్ బౌలింగ్ ప్రారంభించడం ఘోరమైన తప్పిదమని అభిప్రాయపడ్డాడు.


"ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్య చేసిన ఘోరమైన తప్పిదం ఏంటంటే.. పవర్‌ప్లేలో అతడే రెండు ఓవర్లు బౌలింగ్ వేయడం. జస్ప్రీత్ బుమ్రాతో హార్దిక్ కాస్త ఆలస్యంగా బౌలింగ్ చేయించాడు. ఇక ముంబై ఛేజింగ్లో బ్యాటింగ్ ఆర్డర్లో టిమ్ డేవిడ్ను ప్రమోట్ చేశారు.

### ఆర్సీబీ ముందు

# టఫ్ టార్గెట్

- బెంగళూరు ముందు భారీ లక్ష్యం నిర్దేశించిన పంజాబ్ కింగ్స్
- చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ పంజాబ్ కింగ్స్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బెంగళూరు
- 20 ఓవర్లలో 6 వికెట్లకు 176 పరుగులు చేసిన పంజాబ్





ఐపీఎల్‌లో ఇవాళ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా నిలుస్తోంది. సొంతగడ్డపై జరుగుతున్న ఈ పోరులో టాస్ గెలిచిన బెంగళూరు జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 176 పరుగులు చేసింది. కెప్టెన్ శిఖర్ ధావన్ 45, వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ జితేశ్ శర్మ 27, ప్రభ్ సిమ్రన్ సింగ్ 25, శామ్ కరన్ 23 పరుగులు చేశారు. ఆఖర్లో శశాంక్ సింగ్ 8 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులతో 21 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆర్సీబీ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 2, గ్లెన్ మ్యాక్స్ వెల్ 2, యశ్ దయాళ్ 1, అల్జారీ జోసెఫ్ 1 వికెట్ తీశారు.

టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన పంజాబ్ కింగ్స్కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. సిరాజ్ బౌలింగ్లో బెయిర్ స్టో(8) క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. దాంతో క్రీజులోకి వచ్చిన ప్రభ్సిమ్రాన్ సింగ్(25)తో కలిసి శిఖర్ ధావన్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. ఈ ఇద్దరూ ఆచితూచి ఆడటంతో పవర్ ప్లేలో పంజాబ్ వికెట్ నష్టానికి 40 పరుగులు చేసింది. అనంతరం ధాటిగా ఆడిన ఈ జోడీ.. వేగంగా పరుగులు చేసింది. 72 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడిని మాక్స్వెల్ విడదీసాడు.

ప్రభ్సిమ్రాన్ సింగ్(25)ను కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వస్తూనే దూకుడుగా ఆడే ప్రయత్నం చేసిన లివింగ్స్టోన్(17)ను అల్జారీ జోసెఫ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే హాఫ్ సెంచరీకి చేరువైన శిఖర్ ధావన్ను మ్యాక్స్వెల్ క్యాచ్ ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సామ్ కరణ్(23), జితేశ్ శర్మ(27)కూడా త్వరగానే పెవిలియన్ చేరారు. అల్జారీ జోసెఫ్ వేసిన చివరి ఓవర్లో శశాంక్ సింగ్ రెండు భారీ సిక్సర్లతో 20 పరుగులు పిండుకోవడంతో పంజాబ్ పోరాడే లక్ష్యాన్ని అందుకుంది.



# ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను ఆడించాలనుకుంటున్నాం

### అందుకే కర్ణ్ శర్మను పక్కనపెట్టాం: ఫాఫ్ డుప్లెసిస్

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో సొంత మైదానంలో జరుగుతున్న మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. అంతేకాకుండా మా జట్టు చేజింగ్కు సిద్ధంగా ఉంది. ఇప్పటి వరకు ఆర్సీబీ టైటిల్ గెలవలేదని విమర్శిస్తున్నారు. కానీ మా లేడీస్ ఈ ఏడాది ఆ లోటును తీర్చారు. వారిచ్చిన స్ఫూర్తితో ఈ సారి మేం టైటిల్ సాధిస్తాం. ఈ సీజన్లో సత్తా చాటేందుకు మా కుర్రాళ్లంతా ఉత్సాహంగా ఉన్నారు. ఎలాంటి ఫార్మాట్లోనైనా ఒకేసారి అన్ని వికెట్లు కోల్పోలేం. చివరి మ్యాచ్లో మేం చివర్లో కోలుకున్నాం. మేం మెరుగుపరుచుకోవాల్సిన అంశం కూడా ఇదే. ఎలాంటి మార్పులు లేకుండా సేమ్ టీమ్తో బరిలోకి దిగుతున్నాం. ఇంపాక్ట్ ప్లేయర్ల విషయంలో మాత్రం మార్పు చేశాం. ఎక్స్ట్రా బ్యాటర్ను ఆడించాలనుకుంటున్నాం. ఈ క్రమంలోనే కర్ణ్ శర్మను జట్టు నుంచి తప్పించాం.'అని ఫాఫ్ డుప్లెసిస్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్ తెలిపాడు. ముందుగా బ్యాటింగ్ చేసే సవాల్ను స్వీకరిస్తున్నామని తెలిపాడు. తొలి మ్యాచ్లో మేం అన్ని విభాగాల్లో మెరుగైన ప్రదర్శన చేశామని, దాంతోనే విజయాన్ని అందుకున్నామని తెలిపాడు. ఇదే జోరును టోర్నీ అసాంతం కొనసాగించాలనుకుంటున్నామని, విన్నింగ్ కాంబినేషన్తోనే బరిలోకి దిగుతున్నామని చెప్పాడు.

**తుది జట్లు:**

పంజాబ్ కింగ్స్: శిఖర్ ధావన్(కెప్టెన్), జానీ బెయిర్స్టో, ప్రభ్సిమ్రాన్ సింగ్, సామ్ కరణ్, జితేశ్ శర్మ, లియామ్ లివింగ్ స్టోన్, శశాంక్ సింగ్, హర్ప్రీత్ బ్రార్, హర్షల్ పటేల్, కగిసో రబడా, రాహుల్ చాహర్

ఆర్సీబీ: ఫాఫ్ డుప్లెసిస్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, రజత్ పటీదార్, గ్లేన్ మ్యాక్స్వెల్, కామెరూన్ గ్రీన్, దినేశ్ కార్తీక్, అనూజ్ రావత్, అల్జారీ జోసెఫ్, మయాంక్ దగర్, మహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్.

# హార్దిక్‌కు టీమిండియా జెర్సీనే మార్గం



రోహిత్ శర్మ అభిమానులు చూపిస్తున్న భావోద్వేగాన్ని చూసి విదేశీ మాజీ క్రికెటర్లు ఆశ్చర్యపోతున్నారు. అహ్మబాదాద్ స్టేడియం లో రోహిత్కు బ్రహ్మరథం పట్టడం, హార్దిక్ పాండ్యను అవమానించడం చూసి షాక్ అయ్యారు. ఐపీఎల్ ముగిసేవరకు హార్దిక్కు ఇదే పరిస్థితి ఎదురవుతుందేమోనని మాజీ ఆటగాళ్లు బ్రియాన్ లారా, కెవిన్ పీటర్సన్, ఇయాన్ బిషప్ భావిస్తున్నారు. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ను కాదని హార్దిక్ పాండ్య కు కెప్టెన్సీ బాధ్యతలను ముంబై ఇండి యన్స్ యాజమాన్యం అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని రోహిత్ అభిమానులు జీర్ణించుకోలేక పోయారు. నెటింట్లో, బయటా హార్దిక్ను లక్ష్యంగా చేసుకుని దారుణంగా విమర్శిస్తున్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ముంబై యాజమాన్యం వివరించినా హిట్ మ్యాన్ ఫ్యాన్స్ హార్దిక్ను వదిలిపెట్టట్లేదు. తాజాగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్లోనూ హార్దిక్ను విపరీతంగా ట్రోల్ చేశారు. టాస్ కోసం హార్దిక్ పాండ్య వచ్చినప్పుడు 'రోహిత్ రోహిత్' అం టూ నినాదాలు చేశారు. రోహిత్ పేరుతో స్టేడియం మార్మోగింది. దీన్ని చూసి వ్యాఖ్యాతలు వ్యవహరి స్తున్న మాజీ ఆటగాళ్లు షాకయ్యారు. రోహిత్-హార్దిక్ గురించి మాట్లాడుకున్నారు. 'ఓ భారత క్రికెటర్ ఇంతలా హేళనకు గురికావడం నేనెప్పుడూ చూడలేదు. అహ్మదాబాద్లో హార్దిక్ పాండ్యను ప్రేక్షకులు హేళన చేస్తున్నారు. ఇలా జరగడం చాలా అరుదు' అని కెవిన్ పీటర్సన్ అన్నాడు. దానికి ఇయాన్ బిషప్ స్పందిస్తూ.. 'వాళ్ల మనస్సులు హార్దిక్ తిరిగి గెలుచుకోవాలంటే ఏం చేయాలి?' అని అన్నాడు. ఈ విషయంపై వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా బదులిచ్చాడు.

రోహిత్ ఫ్యాన్స్ నుంచి తప్పించుకోవాలంటే హార్దిక్కు టీమిండియా జెర్సీనే మార్గమని అన్నాడు. 'హార్దిక్ భారత్ కోసం ఆడాలి. అప్పుడే ఇక్కడ పరిస్థితి చక్కబడుతుంది' అని లారా అన్నాడు. లారా ఆలోచనతో పీటర్సన్, ఇయాన్ ఏకీభవించారు. కాగా, ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ ఆరు పరుగుల తేడాతో విజయం సాధించింది.

# అతి విశ్వాసమే

# తమ ఓటమిని శాసించింది



ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. చివరి 5 ఓవర్లలో 42 పరుగులు చేయలేక ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన హార్దిక్ పాండ్యా.. చేజేతులా గెలిచే మ్యాచ్ను కోల్పోయామన్నాడు. 'చివరి 5 ఓవర్లలో 42 పరుగులు చేయలేమా? అనే అతి విశ్వాసమే మా పతనాన్ని శాసించింది. సునాయసంగా చేధిస్తామని భావించాం. గతంలో ఈ తరహా లక్ష్యాలను ఎన్నో చేధించిన అనుభవం నేపథ్యంలో లక్ష్యాన్ని తక్కువ అంచనా వేసాం. ఈ మైదానంలో ఆడటం చాలా సంతోషాన్నిస్తోంది. లక్ష మంది అభిమానుల మధ్య మ్యాచ్ ఆడటం ప్రత్యేక అనుభూతినిస్తోంది. ఇక్కడ విభిన్నమైన వాతావరణం ఉంటుంది. అభిమానులందరికి ఈ మ్యాచ్తో అసలు సిసలు మజా లభించింది. రషీద్ ఖాన్ బౌలింగ్లో తిలక్ వర్మ సింగిల్ తీయకపోవడం అతని బ్యాటింగ్ ప్రణాళికలో భాగం కావచ్చు. ఆ సమయంలో అతను మంచి బ్యాటింగ్ ప్రణాళిక ఉన్నట్లుంది. అందుకే సింగిల్కు నిరాకరించాడు. ఈ విషయంలో అతనికి నేను పూర్తి మద్దతు ఇస్తున్నాను. సింగిల్ తీయకపోవడం పెద్ద సమస్య కాదు. ఇంకా మాకు 13 మ్యాచ్లు ఉన్నాయి.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. రషీద్ ఖాన్ వేసిన 17వ ఓవర్లో తిలక్ వర్మ సింగిల్స్ తీయకుండా బాల్స్ డాట్ చేశాడు. దాంతో ఈ ఓవర్లో 3 పరుగులే వచ్చాయి. చివరి ఐదు ఓవర్లలో ముంబై వరుసగా (4 పరుగులు వికెట్, 3 రన్స్, 9 రన్స్ వికెట్, 8 పరుగులు 2 వికెట్లు, 12 పరుగులు 2 వికెట్లు ) 36 పరుగులే చేసి 6 వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 168 పరుగులు చేసింది. అనంతరం ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 162 పరుగులు చేసి ఓటమిపాలైంది. రోహిత్ శర్మ(29 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 43), డెవాల్డ్ బ్రెవాస్(38 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 46) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

# శార్దూల్ ఠాకూర్‌కు

# మరోసారి నిరాశ

### గుజరాత్ టైటాన్స్‌తో ఆడే చెన్నై తుది జట్టు ఇదే

ఐపీఎల్ 2024 సీజన్ను విజయంతో ప్రారంభించిన డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్.. మరో రసవత్తరపోరుకు సిద్ధమైంది. సొంతమైదానం వేదికగా మంగళవారం జరిగే మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్‌తో సీఎస్కే అమీతుమీ తేల్చుకోనుంది. మహేంద్ర సింగ్ ధోనీ తన సారథ్య బాధ్యతలను యువ ప్లేయర్ రుతురాజ్ గైక్వాడ్కు అప్పగించిన విషయం తెలిసిందే. ధోనీ గైడెన్స్లో కెప్టెన్గా ఆర్సీబీతో జరిగిన తొలి మ్యాచ్లో రుతురాజ్ గైక్వాడ్ విజయాన్ని అందుకున్నాడు. తొలి మ్యాచ్లో సమష్టి ప్రదర్శనతో చెలరేగిన చెన్నై సూపర్ కింగ్స్.. 6 వికెట్ల తేడాతో ఆర్సీబీని ఓడించింది. రెండో మ్యాచ్లోనూ అదే జోరును కొనసాగించాలని సీఎస్కే భావిస్తోంది. అయితే విన్నింగ్ కాంబినేషన్ను మార్చేందుకు చెన్నై సూపర్ కింగ్స్ పెద్దగా ఇష్టపడదు. కానీ ఆ జట్టు యువ పేసర్ తుషార్ దేశ్పాండే తొలి మ్యాచ్లో దారుణంగా విఫలమయ్యాడు. 4 ఓవర్లలో 47 పరుగులు ఇచ్చాడు. అయితే అతనికి మరో ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. దాంతో శార్దూల్ ఠాకూర్కు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది. ఒకవేళ అతన్ని తప్పిస్తే జట్టులోకి శార్దూల్తో పాటు మరో యువ పేసర్కు ఛాన్స్ దక్కవచ్చు. ఓపెనర్లుగా రుతురాజ్ గైక్వాడ్, రచిన్ రవీంద్ర కొనసాగనుండగా.. మిడిలార్డర్లో అజింక్యా రహానే, డారిల్ మిచెల్, రవీంద్ర జడేజా ఆడనున్నారు. యువ ప్లేయర్ సమీర్ రిజ్వీతో పాటు మహేంద్ర సింగ్ ధోనీ ఫినిషర్ పాత్ర పోషించనున్నారు. శివమ్ దూబే ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. పేసర్లుగా దీపక్ చాహర్తో పాటు తుషార్ దేశ్పాండే, ముస్తాఫిజుర్ రెహ్మాన్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్గా మహీష్ తీక్షణ ఆడనున్నాడు. గాయం నుంచి కోలుకున్న మతీష పతీరణ జట్టుకు అందుబాటులోకి వచ్చాడు. కానీ అతనికి మరో రెండు మ్యాచ్ల వరకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. మరోవైపు గుజరాత్ టైటాన్స్.. తొలి మ్యాచ్లో పటిష్ట ముంబై ఇండియన్స్ ఓడించి మంచి జోష్ మీద ఉంది. దాంతో ఈ మ్యాచ్ కూడా రసవత్తరంగా సాగుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

గుజరాత్ టైటాన్స్‌తో సీఎస్కే తుది జట్టు(అంచనా) రుతురాజ్ గైక్వాడ్, రచిన్ రవీంద్ర, అజింక్యా రహానే, డారిల్ మిచెల్, రవీంద్ర జడేజా, సమీర్ రిజ్వీ, మహేంద్ర సింగ్ ధోనీ, దీపక్ చాహర్, మహీష్ తీక్షణ, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తుషార్ దేశ్పాండే.





# ఫైనల్ చెపాక్‌లో

### ఐపీఎల్ 2024 పూర్తి షెడ్యూల్

ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2024 షెడ్యూల్ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) వెల్లడించింది. దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 21 మ్యాచ్ల వివరాలనే వెల్లడించిన బీసీసీఐ.. సోమవారం మిగతా 53 మ్యాచ్ల షెడ్యూల్ను ప్రకటించింది.దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నా.. మొత్తం 74 ఐపీఎల్ మ్యాచ్లు భారత్లోనే జరుగుతాయని స్పష్టం చేసింది. మే 26న చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా జరిగే ఫైనల్తో ఈ సీజన్ ముగుస్తుందని తెలిపింది. అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా మే 21, 22న క్వాలిఫయర్ 1, క్వాలిఫయర్ 2 జరగనుండగా.. మే 24న చెన్నై వేదికగా క్వాలిఫయర్-2 మ్యాచ్ జరగనుంది.

మే 19వ తేదీ వరకు లీగ్ మ్యాచ్లు జరగనున్నాయి. ఈ షెడ్యూల్ వివరాలను అధికారిక బ్రాడ్కాస్టర్స్ స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలు స్పెషల్ షోల ద్వారా వెల్లడించాయి. ఎన్నికల తేదీల్లోనూ బీసీసీఐ.. మ్యాచ్లను షెడ్యూల్ చేయడం విశేషం.

ఇక దేశంలో సార్వత్రిక ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో జరగనున్నాయి. తెలుగు రాష్ట్రల్లో మే 13న ఎన్నికలు జరగనుండగా.. ఆ రోజు అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ కేకేఆర్ మధ్య లీగ్ మ్యాచ్ జరగనుంది. పోలింగ్ జరిగే రాష్ట్రాల్లో మ్యాచ్లు లేకుండా బీసీసీఐ షెడ్యూల్ను ప్లాన్ చేసింది.



